RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

సోమవారం 10.06.2024 | సంపుటి : 10 సంచిక : 331 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

తెలంగాణ Simultaneously Published from Hyderabad & Karimnagar ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్







# కొలువుదీరిన మోదీ సర్కారు

## వరుసగా మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణం

రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ముర్ము

### 72 మందితో మంత్రివర్గం ఏర్పాటు

### 30 మంది కేబినెట్, ఐదుగురు స్వతంత్ర, 36 సహాయ మంత్రులుగా ప్రమాణస్వీకారం

**దిల్లీ(జనంసాక్షి):**భారతదేశ ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. 2014లో మోదీ తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. 2019లోనూ విజయం సాధించి తిరుగులేని నేతగా ఎదిగారు. 2024 ఎన్నికల్లోనూ ఎన్డీయేకు 293 స్థానాలు దక్కడంతో మళ్లీ ప్రధానిగా పగ్గాలు చేపట్టే అవకాశం లభించింది. ఈసారి ఐదుగురు తెలుగు ఎంపీలకు కేంద్ర మంత్రివర్గంలో

మిగతా 2లో..





ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరైన దేశ,విదేశీ ప్రముఖులు, రాజకీయ నాయకులు

రాష్ట్రపతి భవన్‌లో మోదీచే ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేయిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము





# రాష్ట్రం నుంచి ఇద్దరికి పదవులు

### కేంద్ర మంత్రులుగా ప్రమాణం చేసిన కిషన్‌రెడ్డి,బండి సంజయ్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**రాష్ట్రం నుంచి కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు కేంద్రమంత్రి పదవులు దక్కాయి. మొదట బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి కేంద్రమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. దిల్లీలో నిర్వహించిన బీజేపీ ప్రభుత్వ ప్రమాణ స్వీకారోత్సవంలో, రెండోసారి కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు మోదీ మంత్రివర్గంలో కేంద్ర పర్యాటక శాఖమంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే. 1960లో రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం తిమ్మాపూర్‌లో రైతు కుటుంబంలో జన్మించిన కిషన్‌రెడ్డి, జయప్రకాశ్ నారాయణ స్ఫూర్తితో జనతా పార్టీ యువ కార్యకర్తగా రాజకీయాల్లోకి

మిగతా 2లో..

## ప్రమాణస్వీకారం చేసిన మరుక్షణమే బాధ్యతలపై దృష్టి సారించాలి

దేశ అభివృద్ధి కోసం చేపట్టిన ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసేలా పనిచేయాలి

తేనీటి విందులో మంత్రులకు మోదీ దిశానిర్దేశం

**దిల్లీ(జనంసాక్షి):**ప్రధాని మోదీ ప్రమాణ స్వీకారానికి అంతా సిద్ధమైంది. ఈ నేపథ్యంలో భాజపా నుంచి కాబోయే మంత్రులకు తేనేటి విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. దేశ అభివృద్ధి కోసం ఈ భేటీలో నేతలకు మోదీ కీలక సూచనలు చేసినట్లు

మిగతా 2లో..

# నీట్ అవకతవకలపై మాట్లాడరేం..!

### ఒకే పరీక్షా కేంద్రంలో ఆరుగురు విద్యార్థులకు ప్రథమ స్థానాలా..?



- ఈ అంశంపై పార్లమెంట్‌లో గళమెత్తుతాం
- విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
- భవిష్యత్తులో విద్యార్థుల సమస్యలపై పోరాడుతాం
- రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్- యూజీ పరీక్ష- 2024లో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. విద్యార్థుల తరుపున ఇదే అంశంపై పార్లమెంట్‌లో గళమెత్తుతామని స్పష్టం చేశారు. నీట్ పరీక్షల్లో లోపాల కారణంగా సుమారు 67మంది ప్రథమ ర్యాంక్ రావడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఆరోపణల నేపథ్యంలో రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా స్పందించారు. మోదీ మూడోసారి ప్రధానిగా ప్ర మాణ స్వీకారం చేయకముందే నీట్ పరీక్షల కారణంగా 24 లక్షమంది విద్యార్థులు, వారి కుటుంబాలను నాశనం చేసింది. ఒకే పరీక్షా కేంద్రంలోని 6 మంది విద్యార్థులు

మిగతా 2లో..

# జమ్మూకాశ్మీర్‌లో ఘోరం

ఉగ్రదాడిలో 9 మంది యాత్రికుల మృతి



- మొదట బస్సుపై కాల్పులు జరిపిన మిలిటెంట్లు
- ఆ వెంటనే లోయలో పడటంతో ఘోర విషాదం
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం

**శ్రీనగర్(జనంసాక్షి):** ఉగ్రవాదుల దుశ్చర్య కారణంగా 9 మంది యాత్రికులు మరణించారు. రియాసీ జిల్లాలో యాత్రికులతో ప్రయాణిస్తున్న బస్సుపై ముష్కరులు కాల్పులు జరపడం వల్ల బస్సు లోతైన లోయలో పడినట్లు అధికారులు తెలిపారు. పలువురు తీవ్రంగా గాయపడినట్లు చెప్పారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. శివఖోరీ ఆలయానికి వెళ్తున్న క్రమంలో బస్సుపై ఉగ్రవాదులు కాల్పులకు తెగబడినట్లు పేర్కొన్నారు. ఘటనాస్థలంలో పారామిలటరీ, సైన్యం సహాయక చర్యల్లో పాల్గొన్నట్లు అధికారులు తెలిపారు.

# 6 నెలల్లో అర్హులందరికీ ఇళ్లు అందిస్తాం

### ప్రస్తుతం అభివృద్ధి చేసిన పనులన్నీ కాంగ్రెస్ హయాంలోనే మొదలుపెట్టినవే..

### అన్ని రంగాలకు 24 గంటల విద్యుత్ ఇవ్వడానికి కట్టుబడి ఉన్నాం:మంత్రి ఉత్తమ్

**సూర్యాపేట(జనంసాక్షి):** తెలంగాణ ఎన్నికల కోడ్ ముగియడంతో అభివృద్ధి పనులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టి సారించారు. సూర్యాపేట జిల్లా హుజుర్‌నగర్‌లోని రామస్వామి గట్టు సమీపంలోని ఇళ్లను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 2160 ఇళ్ల నిర్మాణం చేపట్టామన్నారు. దురదృష్టవశాత్తు పది సంవత్సరాలు టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. కేసీఆర్ ఇళ్లకు నిధులు మంజూరు చేశానని ప్రజలను మోసం చేశారని విమర్శించారు. గత ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు చేయక మాటలతో కాలయాపన చేసిందని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత రూ.74 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. 6 నెలల్లో ఇళ్లు మంజూరు చేసి లబ్ధిదారులకు

మిగతా 10లో..





## జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు విడుదల

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఐఐటీలు సహా ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలను ఐఐటీ మద్రాస్ విడుదల చేసింది. ఫైనల్ కీతోపాటు కేటగిరీల వారీగా కటాఫ్ మార్కులను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఐఐటీ ఢిల్లీ జోన్‌కు చెందిన వేద్ లహోటి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అతడు 360 మార్కులకు గాను 355 మార్కులు స్కోర్ చేశాడు. ఆదిత్య (346), భోగల్‌పల్లి సందేశ్ (338), రిథమ్ కేడియా (337),

మిగతా 2లో..

# ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

### రైతులను మోసం చేయడం మంచిది కాదు

### కాంగ్రెస్ ప్రభుత్వానికి హరీశ్‌రావు హితవు

**సిద్దిపేట(జనంసాక్షి):**వానాకాలం వచ్చినా రైతుల పంట పెట్టుబడి సాయంపై ప్రభుత్వం నోరు మెదపడం లేదని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. పంట సాగు కంటే ముందే ఎకరాకు ఇస్తామన్న రూ. 7500 వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లాలో ఆయిల్‌పామ్ ఆయిల్‌పామ్ తొలి పంటను ఆదివారం నాడు రైతులు తీశారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం

మిగతా 2లో..



### భారీ నిరసనలతో

# దద్దరిల్లిన శ్వేతసౌధం

- భవనాన్ని చుట్టుముట్టిన పాలస్తీనా మద్దతుదార్లు
- ఆపరేషన్ రఫాలో ఇజ్రాయెల్ రెడ్‌లైన్
- మిన్నంటిన నిరసనకారుల ఆందోళనలు

**న్యూయార్క్(జనంసాక్షి):**అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం పరిసరాలు నిరసనలతో దద్దరిల్లాయి. గాజా-ఇజ్రాయెల్ యుద్ధం ముగించాలని, టెల్అవీవ్‌కు అగ్రరాజ్యం మద్దతు ఆపేయాలని ఈ ఆందోళన జరిగింది.దాదాపు 35,000 మంది నిరసనకారులు దీనిలో పాల్గొన్నారు. వీటిని ముందే ఊహించిన అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. నిరసనలకు సంబంధించిన వీడియోలు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. ఈ ఆందోళనల్లో పాల్గొన్న వారు చాలా మంది ఎర్రని వస్త్రాలు ధరించి.. ఫ్రీ పాలస్తీనా, ఇజ్రాయెల్‌కు అమెరికా సైనిక సాయం ఆపేయాలని నినాదాలు చేశారు. కొందరు ఆందోళనకారులు దాదాపు 2 మైళ్ల పొడవైన బ్యానర్‌ను శ్వేతసౌధం వద్ద ప్రదర్శించారు. ఆపరేషన్‌రఫాలో ఇజ్రాయెల్ రెడ్‌లైన్ దాటడంపై నిరసనగా దీనిని ప్రదర్శించారు. యుద్ధం మొదలైన నాటి నుంచి

మిగతా 2లో..



# ఒడిశా సీఎం రేసులో సురేశ్ పుజారి!



**భువనేశ్వర్(జనంసాక్షి):**ఒడిశాలో తొలిసారి ప్రభుత్వ ఏర్పాటుకు భాజపా సిద్ధమవుతోంది. తొలుత జూన్ 10న ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని భావించినప్పటికీ..దానిని 12కు వాయిదా వేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బిజీ షెడ్యూల్ కారణంగా తాజా మార్పు చోటు చేసుకుందని భాజపా నేతలు జతిన్ మొహంతి, విజయ్‌పాల్ సింగ్ వెల్లడించారు. ప్రధానిగా మూడోసారి ప్రమాణ స్వీకారం చేయడం,

మిగతా 2లో..

# నలుగురుని కోసం 274 మంది బలి



**స్ట్రిప్(జనంసాక్షి):**గాజాలో ఉద్ధృత పోరు కొనసాగుతోంది. ఈ క్రమంలోనే సెంట్రల్ గాజాలోని రెండు వేర్వేరు ప్రదేశాల్లో ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహించి.. నలుగురు బందీలను కాపాడినట్లు ఇజ్రాయెల్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ప్రయత్నంలో టెల్అవీవ్ దళాలు జరిపిన దాడుల్లో స్థానికంగా భారీ ప్రాణనష్టం జరిగినట్లు తెలుస్తోంది. దాదాపు 274 మంది పాలస్తీనీయన్లు ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆరోగ్య విభాగం వెల్లడించింది. మరో 700 మంది గాయపడ్డారని పేర్కొంది. బాధితుల హాహాకారాలతో అల్-అఖ్సా ఆసుపత్రి నిండిపోయినట్లు ఓ స్వచ్ఛంద సంస్థ తెలిపింది.బందీలను

మిగతా 2లో..

# రామోజీరావుకు అంతిమ వీడ్కోలు

## ప్రముఖుల ఘన నివాళి

**హైదరాబాద్(జనంసాక్షి):** రామోజీ గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావుకు కుటుంబ సభ్యులు, అభిమానాలు, ఈనాడు గ్రూప్ సంస్థల ఉద్యోగులు అశ్రు నయనాలతో అంతిమ వీడ్కోలు పలికారు. శనివారమంతా ప్రజల సందర్శనార్థం రామోజీఫిల్మ్‌సిటీలోని కార్పొరేట్ కార్యాలయంలో ఉంచిన రామోజీరావు భౌతిక కాయాన్ని ఉదయం ఇంటికి తరలించారు. అక్కడ కుటుంబ సభ్యులు కడపటి నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం తరపున పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఆ తర్వాత రామోజీరావు పార్థివదేహాన్ని పూలతో అలంకరించిన వైకుంఠ రథంపైకి చేర్చారు. పుష్పాంజలి ఘటించిన కుటుంబ సభ్యులు పార్థివదేహం ఇంటి నుంచి కదలి వెళ్తుండగా తీవ్ర ఉద్వేగానికి లోనయ్యారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వ అధికార లాంఛనాలతో అంతిమ యాత్ర ప్రారంభమైంది. అక్షర సూరీడి అఖరిప్రయాణం రామోజీ గ్రూప్ సంస్థల కార్యాలయాల మీదుగా సాగింది. ఈటీవీ భారత్, ఈటీవీ, ఈనాడు కార్యాలయాల వద్ద ఆయన తీర్చిదిద్దిన అక్షర సైన్యం విషణ్ణ వదనాలతో అంతిమ వీడ్కోలు పలికింది. ఉద్యోగ జీవితాన్నిచ్చిన అన్నదాతకు ఆయా విభాగాల ఉద్యోగులు ఇక సెలవంటూ నివాళులు అర్పించారు. ఛైర్మన్ సార్ ఆశయాలు సాధిస్తామంటూ నినాదాలు చేశారు. రామోజీరావు ఇంటి నుంచి ఫిల్మ్‌సిటీ ఆవరణలోని స్మృతివనం వరకూ దాదాపు నాలుగు కిలోమీటర్ల మేర అంతిమయాత్ర సాగింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పని చేసే రామోజీ గ్రూపు ఉద్యోగులు కూడా తరలివచ్చి వాహనం ముందు నడిచారు. కార్యసాధకుడికి కన్నీటివీడ్కోలు పలికారు. అశ్రు నయనాల మధ్య రామోజీరావు పార్థివ దేహం స్మృతివనానికి చేరుకుంది. తెలుగుదేశం అధినేత చంద్రబాబు, రామోజీరావు పాడె మోశారు. ఈటీవీ సీఈఓ బాపినీడు, ఈనాడు ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ నాగేశ్వరరావు, తెలంగాణ ఎడిటం డీఎన్ ప్రసాద్ సహా గ్రూప్ ఉన్నతోద్యోగులు పాడెమోశారు. అనంతరం రామోజీరావు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు కడసారి నివాళి అర్పించారు. తెలుగుజాతి ముద్దు బిడ్డను చివరిసారి చూసేందుకు వచ్చిన ప్రముఖులు అంతిమ వీడ్కోలు పలికారు. ఆ తర్వాత తెలంగాణ ప్రభుత్వ అధికారిక లాంఛనాల ప్రకారం పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. అనంతరం రామోజీరావు భౌతిక కాయాన్ని చితిపైకి చేర్చారు. ఆయన పెద్ద కుమారుడు కిరణ్? అంతిమ సంస్కారాలు నిర్వహించారు. అంతిమయాత్ర వాహనంపై కుమారుడు, ఈనాడు ఎండీ సీహెచ్ కిరణ్, కోడళ్లు శైలజా కిరణ్, విజయేశ్వరి, మనవరాళ్లు సహరి, బృహతి, దివిజ, కీర్తి సోహన, మనవడు సుజయ్, కుటుంబసభ్యులు ఉన్నారు.










# కొలువుదీరిన మోదీ సర్కారు

చోటు దక్కింది. మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి దాదాపు 8వేల మంది దేశ, విదేశీ ప్రముఖులతో పాటు సార్క్ సభ్య దేశాల నేతలు హాజరయ్యారు. సుప్రీంకోర్టు సీజే జస్టిస్ డీవై చంద్రచూడ్, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెదేపా అధినేత చంద్రబాబు, జేడీయూ అధినేత నీతీశ్ కుమార్, జనసేన అధినేత పవన్ కల్యాణ్, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ, సినీనటులు షారుక్ ఖాన్, రజనీకాంత్‌తో పాటు ఆధ్యాత్మికవేత్త చినజీయర్ స్వామి, పలు పీఠాలకు చెందిన అధిపతులు తరలివచ్చారు. మూడోసారి ప్రమాణం.. వాజ్‌పేయీ సరసన మోదీ.. వరుసగా మూడో సార్వత్రిక ఎన్నికల్లోనూ భాజపాను విజయపథంలో నడిపించిన నరేంద్ర మోదీ.. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత అంతటి ఘనత సాధించిన నేతగా చరిత్ర సృష్టించారు. నెహ్రూ తర్వాత ఏ ప్రధానీ వరుసగా మూడుసార్లు తమ సారథ్యంలోని పార్టీలను ఈ స్థాయిలో గెలిపించిన దాఖలాల్లేవు. 1950 సెప్టెంబరు 17న గుజరాత్‌లోని పేద కుటుంబంలో జన్మించిన మోదీ.. రాజకీయాల్లో ఒక్కో మెట్టు ఎక్కుతూ 2001లో తొలిసారి గుజరాత్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. ముచ్చటగా మూడోసారి.. నరేంద్రమోదీ అనే నేనుతనదైన నాయకత్వ పటిమతో వరుసగా 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో జాతీయ స్థాయిలో కమలం పార్టీకి సంపూర్ణ మెజార్టీ సాధించిపెట్టారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో 'మోదీ గ్యారంటీ' పేరుతో గెలుపు బాధ్యతలను తన భుజస్కంధాల మీద వేసుకుని.. భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమిని విజయతీరాలకు చేర్చారు. అటల్ బిహారీ వాజ్‌పేయీ అనంతరం మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన రెండో కాంగ్రెసేతర నేత మోదీనే. అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన మొదటి కాంగ్రెసేతర నాయకుడిగానూ రికార్డు సృష్టించారు.

**ప్రధానిగా 'మోదీ' మూడోసారి..**

సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమి నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా 72 మందితో కొత్త మంత్రివర్గం ఏర్పాటైంది. వీరిలో 30 మంది క్యాబినెట్, ఐదుగురు స్వతంత్ర, 36 సహాయ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము వీరితో ప్రమాణం చేయించారు. రాష్ట్రపతి భవన్ ప్రాంగణంలో అట్టహాసంగా కొనసాగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం.. 8వేల అతిథులతో కిక్కిరిసిపోయింది. 30 మంది కేబినెట్ మంత్రులు.. మొత్తం 72 మందితో కేంద్ర మంత్రివర్గం కొలువుదీరగా.. వీరిలో 30 మంది కేబినెట్ మంత్రులు కాగా, మిగతావారు స్వతంత్ర, సహాయ మంత్రులుగా ప్రమాణం చేశారు. మోదీతో పాటు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్, ఎస్ జైశంకర్‌లు కూడా క్యాబినెట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా ఐదేళ్ల తర్వాత తిరిగి మంత్రివర్గంలోకి వచ్చారు. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, మాజీ సీఎం మనోహర్ లాల్ ఖట్టర్‌లు మోదీ కేబినెట్‌లోకి తొలిసారి అడుగుపెట్టారు. భాజపా సీనియర్ నేతలు పీయూష్ గోయల్, జ్యోతిరాదిత్య సింధియా, ధర్మేంద్ర ప్రధాన్, భూపేంద్ర యాదవ్ వంటి నేతలు మంత్రివర్గంలో తిరిగి చోటు దక్కించుకున్నారు. మొన్నటివరకు రాజ్యసభ సభ్యులుగా ఉన్న వీరు.. తాజా లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందారు. అస్సాం మాజీ సీఎం సర్బానంద సోనోవాల్, అశ్వినీ వైష్ణవ్, వీరేంద్ర కుమార్, ప్రహ్లాద్ జోషి, గిరిరాజ్ సింగ్, జుయల్ ఓరం వంటి భాజపా నేతలకు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. మిత్రపక్షాలకు ఐదు.. భాజపా మిత్రపక్షానికి క్యాబినెట్‌లో చోటు లభించింది. జేడీఎస్ నేత హెచ్‌డీ కుమారస్వామి, హిందుస్థానీ అవామ్ మోర్చా (సెక్యులర్) అధినేత జితిన్ రాం మాంఝీ, జేడీయూ నేత లలన్ సింగ్, తెదేపా నుంచి కె.రామ్మోహన్ నాయుడు, ఎల్‌జేపీ-ఆర్‌వీ నేత చిరాగ్ పాసవన్‌లు మంత్రులుగా ప్రమాణం చేసిన వారిలో ఉన్నారు. ఐదు మిత్రపక్షాలకు ఒక్కో కేబినెట్ మంత్రి చొప్పున ప్రాధాన్యం ఇచ్చినట్లయ్యింది. వీరిలో కుమారస్వామి, మాంఝీలు మాజీ ముఖ్యమంత్రులు.

**మోదీ పూర్తి జట్టు ఇదేక్యాబినెట్:**

నరేంద్రమోదీ, రాజ్‌నాథ్‌సింగ్, అమిత్ షా, నితిన్ గడ్కరీ, జేపీ నడ్డా, శివరాజ్ సింగ్ చౌహాన్, నిర్మలా సీతారామన్, ఎస్. జై శంకర్, మనోహర్ లాల్ ఖట్టర్, పీయూష్ గోయల్, ధర్మేంద్ర ప్రధాన్, సర్బానంద సోనోవాల్, వీరేంద్ర కుమార్, ప్రహ్లాద్ జోషి, జుయల్ ఓరం, గిరిరాజ్ సింగ్, అశ్వనీ వైష్ణవ్, జ్యోతిరాదిత్య సింధియా, భూపేంద్ర యాదవ్, గజేంద్రసింగ్ షెకావత్, అన్నపూర్ణాదేవి, కిరణ్ రిజిజు, హర్దీప్ సింగ్, మన్‌సుఖ్ మాండవీయ, కిషన్ రెడ్డి, ఇంద్రజీత్ సింగ్, జితేంద్ర సింగ్, అర్జున్ రామ్ మేఘ్‌వాల్, ప్రతాప్ రావ్ గణపత్ రావు జాదవ్, రామ్మోహన్ నాయుడు, జేడీఎస్ నేత కుమారస్వామి, జితన్ రాం మాంఝీ, జేడీయూ నేత లలన్ సింగ్, ఎల్జేపీ నేత చిరాగ్ పాసవాన్‌సహాయ మంత్రులు: జయంత్ చౌదరి, జితిన్ ప్రసాద్, శ్రీపాద్ యశో నాయక్, పంకజ్ చౌదరి, క్రిషన్ పాల్, రాందాస్ అఠవలే, రామ్‌నాథ్ ఠాకూర్, నిత్యానంద్ రాయ్, అప్నాదళ్ అధ్యక్షురాలు అనుప్రియా పటేల్, సోమన్న, పెమ్మసాని చంద్రశేఖర్, ఎస్పీ సింగ్ బఘేల్, శోభా కరంద్లాజే, కీర్తి వర్ధన్ సింగ్, బీఎల్ వర్మ, శాంతను ఠాకూర్, సురేశ్ గోపి, ఎల్ మురుగన్, అజయ్ తంప్టా, బండి సంజయ్, కమలేశ్ పాసవాన్, భగీరథ్ చౌదరి, సతీశ్ చంద్ర దూబె, సంజయ్ సేథ్, రవ్‌నీత్ సింగ్, దుర్గాదాస్ ఉయికె, రక్షా నిఖిల్ ఖడ్సే, సుఖాంత్ మజుందార్, సావిత్రి ఠాకూర్, తోకన్ సాహు, రాజ్ భూషణ్ చౌధరి, భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, హర్ష మల్హోత్రా, నిముబెన్ బంభానియా, మురళీధర్ మొహోల్, జార్జ్ కురియన్, పబిత్ర మార్గెరెటాఖర్గే మినహా విపక్ష నేతలు దూరం.. మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విపక్ష నేత మల్లికార్జున ఖర్గే హాజరుకాగా.. పలు విపక్ష పార్టీలు ఇందుకు హాజరుకాలేదు. రాజకీయ, వ్యాపార, సినీ వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు, జేడీయూ అధ్యక్షుడు నీతీశ్ కుమార్, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వంటి ప్రముఖులు హాజరయ్యారు. ప్రముఖుల సందడి.. మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వ్యాపార, సినీ ప్రముఖులు హాజరయ్యారు. ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీ, షారుక్ ఖాన్, రజనీకాంత్, అక్షయ్ కుమార్, రవీనా టండన్, అనుపమ్ ఖేర్, విక్రాంత్ మస్సే వంటి ప్రముఖులు విచ్చేశారు. వీరితోపాటు అంబానీ కుమారులు అనంత్, ఆకాశ్, అల్లుడు ఆనంద్ పిరమల్ రాగా.. గౌతమ్ అదానీ సతీమణి ప్రీతి, సోదరుడు రాజేశ్ అదానీలు హాజరయ్యారు. విదేశీ అతిథులు.. భారత ప్రధానిగా వరుసగా మూడోసారి నరేంద్ర మోదీ ప్రమాణస్వీకారోత్సవానికి పొరుగు దేశాధినేతలు తరలివచ్చారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, మాల్దీవుల అధ్యక్షుడు మొహ్మద్ ముయిజ్జు, శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే, నేపాల్ ప్రధాని ప్రచండ, మారిషస్ ప్రధానమంత్రి ప్రవింద్ కుమార్ జుగ్‌నౌద్, భూటాన్ ప్రధాని షెరింగ్ తోబ్గే, సీషెల్స్ ఉపాధ్యక్షుడు అహ్మద్ ఆఫీఫ్‌లు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. మొత్తంగా దాదాపు 8వేల మందికి పైగా అతిథులు పాల్గొన్నారు.

# ఒడిశా సీఎం రేసులో సురేశ్ పుజారి!

మరుసటి రోజు నూతన ఎంపీలతో మోదీ భేటీ కానుండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. వీటితోపాటు భాజపా శాసనసభా పక్ష సమావేశం కూడా జూన్ 11న జరగనుంది. ఈ క్రమంలోనే ఒడిశా కొత్త సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమం వాయిదా పడింది. ఒడిశా కొత్త ముఖ్యమంత్రి ఎవరనే విషయంపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. సీనియర్ భాజపా నేత, కొత్తగా ఎమ్మెల్యేగా ఎన్నికైన సురేశ్ పుజారీ పేరు తెరపైకి వచ్చింది. తాజాగా ఆయన దిల్లీ బయలుదేరి వెళ్లారు. దీంతో ముఖ్యమంత్రి ఆశావహుల జాబితాలో పుజారి పేరు కూడా ఉందనే ఊహాగానాలు మొదలయ్యాయి. 2019 ఎన్నికల్లో బార్‌గఢ్ లోక్‌సభ స్థానం నుంచి గెలుపొందారు. తాజాగా అసెంబ్లీ ఎన్నికల్లో బ్రజారాజ్‌నగర్ అసెంబ్లీ స్థానం నుంచి విజయం సాధించారు. అయితే, సీఎం ఎవరనే అంశంపై భాజపా అధిష్ఠానం మాత్రం ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. దీనిపై ఉత్కంఠ వీడాలంటే మరో రెండు రోజులు ఆగాల్సిందేనని ఆ రాష్ట్ర భాజపా అధ్యక్షుడు మన్మోహన్ సమాల్ శనివారం పేర్కొన్నారు. దీనిపై భాజపా పార్లమెంటరీ బోర్డు తుది నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఇదిలా ఉంటే, రెండున్నర దశాబ్దాలపాటు రాష్ట్రాన్ని పాలించిన బిజూ జనతాదళ్.. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలయ్యింది. మొత్తం 147 అసెంబ్లీ స్థానాలకు గాను భాజపా 78 చోట్ల గెలిచింది. ముఖ్యమంత్రి అభ్యర్థి పేరును చెప్పకుండానే ఎన్నికల్లో ముమ్మర ప్రచారం చేసిన కాషాయ పార్టీ.. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సీట్లను కైవసం చేసుకుంది.

# రాష్ట్రం నుంచి ఇద్దరికి పదవులు

వచ్చారు. బీజేవైఎమ్‌లో అఖిల భారత కార్యదర్శిగా, జాతీయ అధ్యక్షుడిగా పనిచేశారు. 2004లో హిమాయ త్‌నగర్ నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. తర్వాత అంబర్‌పేట నుంచి పోటీ చేసి, హ్యాట్రిక్ విజ యాలు సొంతం చేసుకున్నారు. బీజేపీ శాసనసభా పక్షనేతగాను పనిచేశారు. 2010 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడిగా అవకాశం దక్కించుకున్నారు. రాష్ట్ర విభజన అనంతరం కాషాయా పార్టీ తెలంగాణ అధ్యక్షుడిగా కొనసాగారు. 2018లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఓడిపోయిన కిషన్‌రెడ్డి, అనంతరం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి ఎంపీగా విజయం సాధించారు. తర్వాత అనూహ్యంగా మోదీ మంత్రివర్గంలో చోటు దక్కించుకున్నారు. 2019 మే నుంచి 2021 జూలై వరకు కేంద్రహోంశాఖ సహాయమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2021 జూలై నుంచి కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2023జూలై నుంచి నాలుగోసారి భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌పై గెలుపొంది, కేబినేట్‌లో రెండోసారి కేంద్రమంత్రిగా స్థానం సంపాదిం చుకున్నారు. ప్రమాణస్వీకారానికి ముందు దిల్లీలో మాట్లాడిన కిషన్?రెడ్డి, సంకల్పపత్రం పేరుతో సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి వచ్చే అయిదేళ్లు అంకితభావంతో పని చేస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా గత పదేళ్లలో దేశవ్యాప్తంగాకోట్ల ఇళ్లు నిర్మించామని, రాబోయే రోజుల్లో పేదలకు మరో 3 కోట్ల ఇళ్లు నిర్మిస్తామని వివరించారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం పనిచేస్తామని కిషన్‌రెడ్డి తెలిపారు.

**కేంద్రమంత్రిగా బండి సంజయ్ ప్రమాణ స్వీకారం**

కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కేంద్రమంత్రిగా బాధ్య తలు చేపట్టారు. దిల్లీ రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన ప్రమాణ స్వీకారోత్సవంలో కేంద్రమంత్రిగా ప్రమాణస్వీ కారం చేశారు. అంతకు ముందు మాట్లాడిన బండి తనకు కేంద్ర కేబినెట్‌లో చోటు దక్కడం పట్ల హర్షం వ్య క్తం చేశారు. ఎన్నికల వరకే రాజకీయాలని, ఎన్నిక ప్రధాని మోదీ సూచనలకు అనుగుణంగా పనిచేయ నున్నట్లు తెలిపారు. విమర్శలకు ప్రతివిమర్శలకు తావు లేకుండా అన్ని పార్టీల నేతలు కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు. తనను ఎంపీగా గెలిపించిన కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గ ప్రజలకు బండి సంజయ్ కృతజ్ఞ తలు తెలిపారు. మునుపటికంటే అధికంగా నిధులు తెస్తానన్న ఆయన, రాష్ట్రాభివృద్ధి కోసం కూడా తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.



# బండి సంజయ్‌కు కేంద్రమంత్రి పదవిపై కరీంనగర్‌లో మిన్నంటిన సంబరాలు

- టపాసుల మోతతో దద్దరిల్లిన గీత భవన్ చౌరస్తా.
- డీజే పాటలు..బ్యాండ్ బాజా..నృత్యాలతో బిజెపి నాయకుల , కార్యకర్తల ఆనందో ఉత్సవాలు.
- బండి ప్రమాణస్వీకారాన్ని పార్లమెంట్ కార్యాలయం వద్ద ఎల్ఈడి స్క్రీన్ పై వీక్షించిన నేతలు.
- కేంద్రమంత్రి బండి సంజయ్ రాజకీయ ప్రస్థానం సామాన్య కార్యకర్తలకు మార్గదర్శనం లాంటిది
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**కరీంనగర్ బ్యూరో, జూన్ 09 (జనం సాక్షి) :** బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ కు కేంద్ర మంత్రివర్గంలో చోటు లభించిన నేపథ్యంలో బిజెపి శ్రేణుల సంబరాలు అంబరాన్నంటాయి. డీజే పాటలు , బ్యాండ్ మేళాలు , నృత్యాలతో కరీంనగర్ పార్లమెంటు ఆవరణ సందడిగా మారింది. బండి సంజయ్ ప్రమాణస్వీకారం మహోత్సవాన్ని కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ లో బిజెపి బిజెపి శ్రేణులు వీక్షించారు. అనంతరం గీత భవన్ చౌరస్తాలో భారీ టపాసుల మోత మోగింది. బిజెపి నాయకుల కార్యకర్తల ఆనందోత్సవాల మధ్య సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ... బండి సంజయ్ కుమార్ రాజకీయ ప్రస్థానం బిజెపిలో సామాన్య కార్యకర్తకు మార్గదర్శనం లాంటిదన్నారు. సామాన్య కార్యకర్తగా బిజెపిలో రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన బండి సంజయ్ నేడు కేంద్ర మంత్రి స్థాయికి చేరుకోవడం సంతోషకరమన్నారు. ఇది బిజెపిలోనే సాధ్యమన్నారు. మోదీ 3.0 క్యాబినెట్లో కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ కు అవకాశం కల్పించిన బిజెపి జాతీయ రాష్ట్రనాయకత్వానికి, ప్రధాని మోదీ, అమిత్ షా , నడ్డా , ఇతర నాయకులందరికీ ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరామయ్య, నాగేశ్వర్ రెడ్డి, ఎర్రం మహేష్ ,జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బత్తుల లక్ష్మీనారాయణ, మాడ వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, వాసాల రమేష్, రాపర్తి ప్రసాద్, కోలగని శ్రీనివాస్, అనూప్, కాసర్ల ఆనంద్, జితేందర్ , బొంతల కళ్యాణ్ చంద్ర, దుర్శెట్టిసంపత్, కటకం లోకేష్, రామానుజం, బల్బీర్ సింగ్, చొప్పరి జయశ్రీ, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్, సత్యనారాయణ రెడ్డి, నాగసముద్రం ప్రవీణ్, మహేష్, ఉప్పరపల్లి శ్రీనివాస్, బండ రమణారెడ్డి, తోట అనిల్ , సంపత్, మహేష్, రాము, శ్రీకాంత్ , చాడ ఆనంద్ పాల్గొన్నారు

## ప్రమాణస్వీకారం చేసిన మరుక్షణమే బాధ్యతలపై దృష్టి సారించాలి

తెలుస్తోంది. కేంద్రమంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన మరుక్షణమే బాధ్యతలపై దృష్టి సారించాలని.. దేశ అభివృద్ధి కోసం చేపట్టిన ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసేలా పనిచేయాలని మోదీ దిశానిర్దేశం చేశారు.

## నీట్ అవకతవకలపై మాట్లాడరేం..!

గరిష్ట మార్కులతో పరీక్షలో ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నారు. చాలా మంది విద్యార్థులకు టెక్నికల్‌గా సాధ్యం కాని విధంగా మార్కులు వచ్చాయి. అదెలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. అయినప్పటికీ నీట్ పేపర్ లీక్ అయ్యిందని కేంద్రం ఒప్పుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీని ఎదుర్కోవడానికి కాంగ్రెస్ బలమైన ప్రణాళికను రూపొందించింది. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా పేపర్ లీకేజీలు కాకుండా ఉండేలా చట్టం చేస్తే.. పేపర్ లీకేజీల నుంచి విద్యార్థులను పేపర్ లీక్ నుండి విముక్తి చేస్తామని హామీ ఇచ్చాము అని ఆయన అన్నారు. లోక్‌సభలో ఈ అంశాన్ని లేవనెత్తుతానని రాహుల్ గాంధీ అన్నారు. ఈ రోజు నేను దేశంలోని విద్యార్థులందరికీ పార్లమెంటులో మీ వాయిస్‌గా మారుతా. మీ భవిష్యత్తుకు సంబంధించిన సమస్యలను గట్టిగా లేవనెత్తుతానని హామీ ఇస్తున్నాను అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

### జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు విడుదల

పుట్టి కుషాల్ కుమార్ (334) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఇక అమ్మాయిల్లో ఐఐటీ బాంబే జోన్‌కు చెందిన ద్విజా ధర్మేశ్‌కుమార్ 355 మార్కులతో టాప్ ర్యాంక్ సొంతం చేసుకున్నది. మే 26న జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షను జాతీయంగా నిర్వహించగా తెలంగాణ నుంచి 24వేలకు పైగా విద్యార్థులు హాజరయ్యారు. 2.5 లక్షల మంది జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించారు.

## భారీ నిరసనలతో దద్దరిల్లిన శ్వేత సౌధం

రఫాలోనే పాలస్తీనా వాసులు తలదాచుకుంటున్న విషయం తెలిసిందే. పొగ వెదజల్లే వస్తువులను శ్వేత సౌధ ప్రాంగణంలోకి నిరసనకారులు విసిరేశారు. ఈ సమయంలో అధ్యక్షుడు జోబైడెన్, ఆయన సతీమణి జిల్ ఇంట్లో లేరు. ఫ్రాన్స్‌లో జరుగుతున్న డీడే స్మారక కార్యక్రమల్లో పాల్గొననున్నారు. మరోవైపు వాషింగ్టన్ డీసీ మెట్రో పోలీసులు, సీక్రెట్ సర్వీస్ విభాగం దీనిపై స్పందిస్తూ.. తాము ఒక్కరిని కూడా అరెస్టు చేయలేదని వెల్లడించారు. నేరుగా శ్వేత సౌధానికి వెళ్లే రహదారి సహా పలు మార్గాలను మూసివేశారు. అమెరికాలో గత నెలలో పాలస్తీనా అనుకూల ఆందోళనలు మొదలయ్యాయి. విద్యాసంస్థల్లో తీవ్ర స్థాయిలో ఇవి జరుగుతున్నాయి. ఈ ఆందోళనల దెబ్బకు వంతెనలు, వైట్‌హౌస్‌కు దారి తీసే రోడ్లను మూసేసి పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు.

### నలుగురిరి కోసం 274 మంది బలి

రక్షించే సమయంలో బలగాలపై భారీఎత్తున దాడులు జరిగాయని ఇజ్రాయెల్ సైన్యం అధికార ప్రతినిధి డేనియల్ హగారీ తెలిపారు. ఈ రెస్క్యూ ఆపరేషన్‌లో ఓ అధికారి మృతి చెందినట్లు చెప్పారు. "నుసిరత్‌లోని రెండు వేర్వేరు అపార్ట్‌మెంట్‌లలో బందీలను ఉంచారు. వాటి మధ్య దాదాపు 200 మీటర్ల దూరం ఉంది. రెండు భవంతుల్లోకి మా బలగాలు ఒకే సమయంలో ప్రవేశించాయి. అయితే.. వారిపై పెద్దఎత్తున దాడులు జరిగాయి. పరిసరాల నుంచి రాకెట్ గ్రనేడ్‌లు ప్రయోగించారు. దీంతో బలగాలను, బందీలను రక్షించేందుకు ప్రతిచర్యలు తీసుకున్నాం" అని వివరించారు. గత ఏడాది అక్టోబరులో హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌పై మెరుపుదాడి చేశారు. ఈక్రమంలోనే దాదాపు 250 మందిని కిడ్నాప్ చేసి గాజాకు తరలించారు. నవంబరులో ఇరుపక్షాల నడుమ కాల్పుల విరమణ సమయంలో కొంతమందిని విడిచిపెట్టారు. ఇంకా 120 మంది హమాస్ చెరలో ఉన్నారని ఇజ్రాయెల్ చెబుతోంది. వారిని గాజాలోని జనసమ్మర్థ ప్రదేశాలు, సొరంగాల్లో ఉంచినట్లు సమాచారం. దీంతో.. వారిని కాపాడటం టెల్‌అవీవ్‌కు సవాల్‌గా మారుతోంది.

## ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

అక్కెనపల్లిలోరైతు నాగేందర్ కోరిక మేరకు మొదటి పంటను మాజీ మంత్రి హరీశ్‌రావు కోశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. క్రాప్ మెయింటెనెన్స్ కింద ప్రభుత్వం రైతుకు ఏడాదికి రూ.4200 ఇవ్వాలన్నారు. ప్రభుత్వ సహకారం లేకపోవడంతో పామాయిల్ పంటపై రైతులు ఆసక్తి చూపించడం లేదని హరీశ్‌రావు అన్నారు. ప్రభుత్వం రైతులకు ఇస్తామన్న రైతు భరోసా నిధులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పచ్చిరొట్ట, జిలుగ, జనుము విత్తనాల సరఫరా చేయని దుస్థితి ఈ రాష్ట్ర ప్రభుత్వానిది అని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చూసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాల పంటలకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇవ్వాల్సిన నిదులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని.. దగా చేయడం మంచిది కాదని హితవు పలికారు.

### ముంబయి విమానాశ్రయంలో కలకలం

**- తప్పిన పెనుప్రమాదం**

**- విమానం టేకాఫ్ కాకముందే.. మరో విమానం ల్యాండింగ్..!**

**ముంబై(జనంసాక్షి):** వందల మంది ప్రయాణికులకు శనివారం ముంబయి విమానాశ్రయంలో పెనుప్రమాదం తప్పింది. ఓ ఇండిగో ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండ్ అవుతుండగా అదే రన్‌వేపై ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అవుతోంది. రెండింటికి మధ్య కొన్ని వందల మీటర్ల దూరమే ఉంది. ఈ ఘటనపై తక్షణమే స్పందించిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సిబ్బందిని విధుల నుంచి తప్పించింది. ఈ వీడియో ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది. రెండు విమానాలు ఒకే రన్‌వేపై ప్రయాణిస్తున్నాయి. ఇండోర్ నుంచి వచ్చిన ఇండిగో విమానం ల్యాండ్ అవుతుండగా.. అదే సమయంలో ఎయిర్ ఇండియా విమానం తిరువనంతపురం వెళ్లేందుకు గాల్లోకి ఎగిరింది. ఈ ఘటనపై ఇండిగో స్పందించింది. తమ పైలట్ ముంబయి ఎయిర్ పోర్టు ఏటీసీ సూచనలను తూచా తప్పకుండా పాటించాడని పేర్కొంది. "జూన్ 8వ తేదీన ఇండిగో 6ఈ6053 విమానానికి ఏటీసీ నుంచి ల్యాండింగ్ క్లియరెన్స్ లభించింది. మాకు ప్రయాణికుల భద్రతే ముఖ్యం. ప్రొసిజర్ ప్రకారం ఘటనపై రిపోర్టు చేశాం" అని ఒక ప్రకటనలోవెల్లడించింది.

# బెల్లంపల్లి సిఓఈకి తిరుగులేదు

- జెఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో 4మందికి జాయీయ స్థాయి ర్యాంకులు
- 1171 ర్యాంకుతో కళాశాల టాపర్ గా నిలిచిన ఆడె నవనీత్
- అభినందించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి





**బెల్లంపల్లి, జూన్ 9, (జనంసాక్షి) :** పరీక్షలు ఏవైతేనేం ఫలితాల్లో ప్రభంజనమే అన్నట్లుగా బెల్లంపల్లి సిఓఈ విద్యార్థులు విజయాలు సాధించి తమకు తిరుగులేదనిపిస్తున్నారు. ఆదివారం ఎన్టీఏ వెల్లడించిన జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ (సిఓఈ) బెల్లంపల్లి జాతీయ స్థాయి ఉత్తమ ర్యాంకులతో అబ్బురపరిచింది. కళాశాల నుండి హాజరైన 9 మంది విద్యార్థుల్లో నలుగురు క్వాలిఫై కావడమేకాకుండా జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి ఔరా అనిపించారు. వీరిలో ఆడె నవనీత్ 1171 ర్యాంక్ తో కళాశాల టాపర్ గా నిలిచాడు. దుర్గం చరణ్ తేజ్ (2778), వెలుతురు అఖిల్ (3679), రాంటెంకి శివ(7476)లు జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు.

**అభినందించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్**

జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి బెల్లంపల్లి ప్రతిష్టను పెంచిన సిఓఈ విద్యార్థులు అభినందనీయులని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. ఫలితాలు వెల్లడయిన సందర్భంగా ఫోన్ లో విద్యార్థులను పలకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ప్రణాళికతో నాణ్యమైన విద్యను గ్రామీణ పేదింటి బిడ్డలకు అందించడానికి నిర్విరామంగా కృషిచేస్తున్న అధ్యాపకులను సమాజం గుర్తిస్తుందన్నారు. ఉత్తమ ఫలితాలతో ముందంజలో ఉంటున్న సిఓఈ ఇతర విద్యాసంస్థలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఆదిలాబాద్ రీజియన్ సంక్షేమ గురుకులాల ఆర్సిఓ కొప్పుల స్వరూపరాణి విద్యార్థులను అభినందించారు. క్వాలిఫై అయిన విద్యార్థులకు జోసా కౌన్సిలింగ్ లో ర్యాంకుల ఆధారంగా పలు ఐఐటి ల్లో సీట్లు కెటాయింపు జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ కె.రాజ్ కుమార్, అధ్యాపకులు నాగిని శ్రీరామవర్మ, పిన్నింటి కిరణ్, చందా లక్ష్మీనారాయణ, మిట్టా రమేష్, కట్ల రవీంధర్, ముద్దసాని శోభ, అవునూరి రవి, అల్లూరి వామన్, తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా సిఓఈ ప్రిన్సిపాల్ ఐనాల సైదులును బెల్లంపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మ కారుకూరి రాంచందర్, పేరెంట్స్ కమిటీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోని పేద పిల్లలకు చదువు విలువ తెలిపి ఒత్తిడి లేకుండా వారిలోని నైపుణ్యాలను వెలికితీస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న బెల్లంపల్లి సిఓఈ రాష్ట్రంలోనే ఉత్తమంగా నిలిచిందన్నారు. నిస్వార్ధంతో పనిచేస్తున్న ప్రిన్సిపాల్ సేవలు ఇతరులకు ఆదర్శమన్నారు. అంకితభావంతో పనిచేస్తున్న అధ్యాపకుల కృషి ఎనలేనిదన్నారు. విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న బెల్లంపల్లి సిఓఈ ఇక్కడి ప్రజలకు దేశ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తెస్తూ తమదైన ముద్ర వేసుకునేలా పిల్లలను తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. గొప్ప ఫలితాలను సాధిస్తున్న బెల్లంపల్లి సిఓఈని స్థానిక ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని సౌకర్యాలను కల్పించి అభివృద్ధిచేస్తామన్నారు. కార్యక్రమంలో సిఓఈ పేరెంట్స్ కమిటీ గౌరవాద్యక్షులు దాగం తిరుపతి, అద్యక్ష కార్యదర్శులు పుదారి నగేష్ గౌడ్, దాగం మహేష్, నాయకులు ఇప్పరవి తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రశాంతం

**హైదరాబాద్, జూన్ 9 (జనంసాక్షి) :** రాష్ట్రవ్యాప్తంగా గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్షకు 4.03 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 31 జిల్లాల్లో 897 పరీక్ష కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమైన పరీక్ష మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రశాంతంగా సాగింది. వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న 563 పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన గ్రూప్ -1 ప్రశాంతంగా సాగింది. ఉదయం 10 గంటల వరకే అనుమతిస్తామని టీజీపీఎస్సీ ప్రకటించటంతో అభ్యర్థులు ముందు గానే పరీక్షా కేంద్రానికి చేరుకున్నారు. ఐతే కొన్ని పరీక్షా కేంద్రాల వద్ద కొందరు అభ్యర్థులు ఆలస్యంగా రావడంతో నిరాశతో వెనుదిరిగారు. ప్రతి కేంద్రానికి ఒక సిట్టింగ్ స్క్వాడ్ బృందంతో పాటు 3 నుంచి 5 కేంద్రాలకు ఓ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాన్ని ఏర్పాటు చేశారు. హైదరాబాద్ సహా వివిధ కేంద్రాల్లో గ్రూప్ -1 ప్రిలిమినరీ ఎగ్జామ్ ప్రశాంతంగా ముగిసింది. అబిడ్స్ స్టాన్లీ కాలేజ్ పరీక్ష కేంద్రానికి అభ్యర్థులు గంట ముందే తరలివచ్చారు. అధికారులు విధించిన నిబంధనలు పాటించాలని పరీక్షా కేంద్రాల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో ఏర్పాటు చేసిన కేంద్రానికి పలువురు అభ్యర్థులు ఆలస్యంగా కేంద్రానికి రాగా అనుమతించ లేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆలస్యంగా వచ్చివారికి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి ఇంటకి పంపంచారు. ఉదయం 10:30 గంటలకు ప్రారంభమైన పరీక్ష మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రశాంతంగా సాగింది.

### జెఈఈ అడ్వాన్స్ పరీక్షలో
## బీసీ గురుకుల విద్యార్థులకు ర్యాంకులు



నికిత (51)
కేటగిరి ర్యాంక్ 267



ఆర్.పల్లవి(51)
కేటగిరి ర్యాంక్ 306



ఎస్.నందిని (51)
కేటగిరి ర్యాంక్ 768

**హైదరాబాద్, జూన్ 9 (జనంసాక్షి) :** ఐఐటిలో ప్రవేశం కోసం నిర్వహించిన జెఈఈ అడ్వాన్స్ డ్ పరీక్షలో బిసి గురుకుల విద్యార్థులు ర్యాంకులు సాధించారు. ముగ్గురు అమ్మాయిలు బి. నిఖిత(267), ఆర్ పల్లవి (306), ఎస్ . నందిని (768), ముగ్గురు అబ్బాయిలు కె. అఖిల్ (1667), ఎ. జగదీశ్(2360), ఎం. శివకుమార్ (4790) ర్యాంకులు సాధించారు. 49మంది అడ్వాన్స్ డ్ పరీక్ష రాయగా వారిలో 21మంది అబ్బాయిలు, 28మంది అమ్మాయిలు ఉన్నారు. వీరిలో మొత్తం ఆరుగురు విద్యార్థులు ర్యాంక్ లు సాధించి ఉన్నత విద్య అభ్యసించడానికి అర్హత సాధించారు. మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులను , అధ్యాపక సిబ్బంది ని బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, ఐఎఎస్, మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల విద్యాలయాల సెక్రటరీ బి. సైదులు, ఐఎఫ్ఎస్ అభినందించారు

## నీట్ పరీక్ష ఫలితాలపై విచారణ చేపట్టాలి

- డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్

**హైదరాబాద్, జూన్ 9 (జనంసాక్షి) :** శనివారం విడుదలైన నీట్ పరీక్ష 2024 ఫలితాలు, నీట్ పరీక్ష నిర్వహణ పై విద్యార్థులు తల్లిదండ్రుల నుండి అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నందున, నీట్ పరీక్ష నిర్వహణ తీరుపై సమగ్ర విచారణ నిర్వహించి, విద్యార్థులందరికీ న్యాయం చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్ డిమాండ్ చేశారు. 2024 నీట్ పరీక్షల నిర్వహణ బాధ్యత చేపట్టిన ఎన్‌టిఏ వ్యవహరించిన తీరుపై దేశవ్యాప్తంగా అనేక అనుమానాలు, అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని, ఎన్టిఏ పారదర్శకత పరీక్ష నిర్వహణపై ప్రత్యేక దర్యాప్తు సంస్థలతో సమగ్ర న్యాయ విచారణ జరిపించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగువిధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష ఫలితాలలో ఒకే పరీక్ష కేంద్రం గల ఒకే సీరియల్ నంబర్లతో కూడి ఉన్న విద్యార్థులకు ర్యాంకులు రావడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. లక్షలాది మంది విద్యార్థులు దీనిపై తీవ్రమైన అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని, దేశవ్యాప్తంగా సుమారు 24 లక్షల మంది విద్యార్థుల జీవితంతో ముడిపడి ఉన్న అంశం కనుక నీటట్ పరీక్షల నిర్వహణ, ఎన్ టి ఏ వ్యవహరించిన తీరుపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎన్‌టిఏ గతంలో నిర్వహించిన వివిధ రకాల పరీక్షల ఫలితాల నిర్వహణపై కూడా విచారణ జరగడం అవసరమని, నీట్ పరీక్షల ఫలితాలపై అనేక గందరగోళాలు, అనుమానాలు అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నందున పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని, దీనికి కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

### బ్యాడ్మింటన్ పోటీల్లో
## విజేతల ప్రకటన



**మంచిర్యాల, జూన్ 9 (జనంసాక్షి) :** ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాలలోని గ్రీన్ సిటీలో గల మాస్టర్స్ బ్యాడ్మింటన్ అకాడమీలో శనివారం నిర్వహించిన జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ పోటీలలో విన్నర్స్, రన్నర్స్ వివరాలను అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పుల్లూరి సుధాకర్ ప్రకటించారు, విన్నర్స్ రన్నర్స్‌గా నిలిచిన వాళ్ళు అండర్ 11, 13, 15, 17, 19 బాల బాలికలు, మెన్ అండ్ వుమన్, మాస్టర్స్ రాష్ట్ర స్థాయి పోటీలలో వివిధ జిల్లాలలోజూన్, జూలై, ఆగస్టు నెలలలో మన జిల్లా నుండి పాల్గొంటారని తెలిపారు. విన్నర్స్ రన్నర్స్‌కి మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీజీఎం పంతుల ఎస్టిపిపి, పాత మంచిర్యాల కాంగ్రెస్ నాయకుడు బొలిశెట్టి కిషన్ పాల్గొనగా బ్యాడ్మింటన్ అసోసియేషన్ బాధ్యులు సత్యపాల్ రెడ్డి, రమేష్ రెడ్డి, మధు, కృష్ణ, రాజలింగు, హర్ష, నరేందర్, రూబీ అకాడమీ బాధ్యుడు నరసింహ స్వామి, సీనియర్ క్రీడాకారులు, క్రీడాకారుల తల్లిదండ్రులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## చేతుల్లో ఆరోగ్యం పుస్తకం ప్రతి ఇంట్లో ఉండాలి

- నిమ్స్ మాజీ డైరెక్టర్ డా రాజా రెడ్డి





**హైదరాబాద్ / బాగ్ లింగంపల్లి, జూన్ 9 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబెర్ డా ప్రతిబా లక్ష్మి రచించిన 'చేత(తు)ల్లో ఆరోగ్యం' పుస్తకం ఎంతో విలువైన సమాచారంతో సమాజంలో ప్రతి ఒక్కరికి ఉపయోగపడేలా ఉందని నిజాం ఇన్స్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్స్ (నిమ్స్)మాజీ డైరెక్టర్ డాక్టర్ రాజారెడ్డి అన్నారు. నగరంలోని బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై పుస్తకావిష్కరణ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మానవ జీవిత కాలం పెరుగుతున్న క్రమంలో ఎదురవుతున్న అనేక దీర్ఘకాలిక జబ్బుల గురించిన అవగాహన ప్రజలు తెలుసు కోవాల్సిన అవసరం ఉందని, సామాన్యులకు అర్థమయ్యే సరళమైన తెలుగు భాషలో ఇలాంటి పుస్తకాలు లేవన్నారు. ఈ పుస్తకం ప్రతి ఒక్కరు తమ ఇంట్లో ఉంచువాలని కోరారు. మరో అతిధి తెలాంగాణ మెడికల్ ఎడ్యుకేషన్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రమణి మాట్లాడుతూ ఈ పుస్తకం ఇంట్లో ఈ పుస్తకం ఉంటే డాక్టర్ ఉన్నట్టేనని ప్రతి ఒక్కరూ చదవవలసిన పుస్తకం చదవాలని పేర్కొన్నారు. తెలంగాణ ఆయుష్ మాజీ అదనపు సంచాలకులు డాక్టర్ విజయ లక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యం గురించి ఉండే అనేక సందేహాలకు, వైద్యులు అందించవలసిన సలహాలు ఇందులో ఉన్నాయని అన్నారు. పుస్తక రచయిత డాక్టర్ ప్రతిబా లక్ష్మి మాట్లాడుతూ.. ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకోవడం, మరియు మన ఆరోగ్యం బాధ్యత మనమే తీసుకోవడం వలన మన చేతల్లోనే (మన చేతుల్లోనే) మన ఆరోగ్యం ఉంటుంది అని తెలియ చేసే ప్రయత్నమే ఈ పుస్తకం అని, సాధారణ ఆరోగ్య సలహాలు మొదలుకొని, తరుచూ చూసే జ్వరం, తలనొప్పి వంటి వాటితో పాటు, గుండె పోటు, అగ్ని ప్రమాదాలు, వంటి అత్యవసర పరిస్థితులే కాకుండా బీపీ, షుగర్, థైరాయిడ్, గుండె జబ్బులు, కిడ్నీ జబ్బులు వంటి దీర్ఘ కాలిక అనారోగ్యాల గురించి, సామాన్యులకు అర్థం అయ్యే సరళమైన భాషలో రాయడమే కాకుండా చికిత్స అందించడంలో వైద్యులు ఎదురుకొనే సమస్యలు కూడా ఈ పుస్తకంలో పొందు పరచబడ్డాయని వివరించారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ గాంధీ, ఉస్మానియా హాస్పిటల్ కు చెందిన డాక్టర్లు, మరియు దాదాపు వంద మంది అరోగ్యాభిలాషులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఖరీఫ్ పనులు




**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి, జూన్ 9 (జనం సాక్షి) :** ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ పనులు ఊపందుకున్నాయి. నైరుతి రుతుపవనాలు అనుకున్న సమయం కన్నా కాస్త ముందుగానే జిల్లాకు తాకటంతో అన్నదాతల్లో ఆనందం వెల్లి విరుస్తోంది. గత ఏడాదితో పోలిస్తే ఏడాది వర్షపాతం అనుకున్న స్థాయి కన్నా ఎక్కువగానే ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. దీంతో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రైతులు కోటి ఆశలతో పంట సాగుకు సిద్ధమవుతున్నారు. తొలకరి పలకరించడంతో ఇప్పటికే అన్నదాతలు వ్యవసాయ క్షేత్రాల్లో వివిధ రకాల పనులను చక్కబెడుతున్నారు. దుక్కి దున్నడం, పుల్ల ఏరడం వంటి పనులను ముమ్మరంగా చేపడుతున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పంట సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే పల్లెల్లో వ్యవసాయ పనుల సందడి మొదలైంది. రైతులు తమకు అందుబాటులో ఉన్న దుకాణాల నుండి విత్తనాలను కొనుగోలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో కల్తీ విత్తనాల కట్టడికి అన్ని రకాల చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే టాస్క్ ఫోర్స్ అధికారులు అన్ని విత్తన దుకాణాలలో తనిఖీలను నిర్వహించారు.

**ఖమ్మం జిల్లాలో 7 లక్షల ఎకరాల సాగు**

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఏడాది ఖరీఫ్ సీజన్లో ఏడు లక్షల ఎకరాల పైచిలుకు భూముల్లో పంట సాగు చేసేందుకు అన్నదాతలు వ్యవసాయ పనులు ప్రారంభించారు. వీటిలో ముఖ్యంగా పత్తి, మిరప, అపరాల సాగు తోపాటు వరి సాగ్ను గణనీయంగా ఉండనుంది. గ తేడాది రైతులు అనుకున్న స్థాయిలో పంటలో లాభాలు అర్జించనప్పటికీ, ఏడాది వర్షాలు పూర్తిస్థాయిలో ఉంటాయని వ్యవసాయ అధికారులు, వాతావరణ శాఖ నిపుణులు చెప్పే మాటలను ఆసరాగా చేసుకొని పంట సాగుకు ముందుకొచ్చారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎరువులు, విత్తనాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల తెలిపారు. రైతులు విత్తనాలు, ఎరువులు కోసం దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు.

## కాలిబాటలో మందుపాతరలు

- పోలీసులే టార్గెట్‌గా అమర్చిన మావోయిస్టులు
- నిర్వీర్యం చేసిన ములుగు జిల్లా పోలీసులు
- బాంబ్ స్క్వాడ్‌తో ముమ్మర తనిఖీలు









**ములుగు బ్యూరో, జూన్9 (జనం సాక్షి):** ములుగు జిల్లాలోని తెలంగాణ - ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర సరిహద్దులలో వెంకటాపురం మండల పరిధిలోని అటవీ ప్రాంతంలో గత కొద్ది రోజుల నుండి ముందస్తు చర్యలలో భాగంగా ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఆదివారం ములుగు జిల్లా పోలీస్, బీడీ టీం బృందాలు ప్రభుత్వ నిషేధిత సిపిఐ మావోయిస్టులు అమర్చినటువంటి మందుపాతరలను గుర్తించారు. వెంకటాపురం పోలీస్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల వీరభద్రవారం గ్రామ అటవీ సమీపంలో సాదారణ ప్రజలు తిరిగే కాలి బాటల వెంబడి మావోయిస్టులు అమర్చినటువంటి నాలుగు ఐఈడిస్ (మందు పాతరలను) గుర్తించారు. అందులో మూడు ఐఈడిస్ (మందు పాతరలు) పేలినస్థితిలో గుర్తించారు. ఇవి పేలడం ద్వారా ముల్లపంది, కొండెంగ, పెంపుడు కుక్క చనిపోయాయి. వాటి కళేబరాలను గుర్తించారు. ఇంకో పేలని ఐఈడిస్ ని కూడా గుర్తించి దానిని సురక్షితంగా పోలీసులు నిర్వీర్యం చేశారు. ఈ ప్రాంత ప్రజల సంరక్షణ కోసం ములుగు జిల్లా పోలీసులు నిరంతరం ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు. మావోయిస్టులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం మందు పాతరలను అమర్చడం ద్వారా అమాయక ప్రజలు అనేక వన్యప్రాణులు, పెంపుడు జంతువులు ఈ మందు పాతరలకు బలయ్యాయి. ఎవరికి కూడా ఎటువంటి ప్రాణాపాయం జరగకుండా మావోయిస్టులు ఆదివాసి నివాసాలు, అటవీ ప్రాంతంలో అమర్చినటువంటి మందు పాతరలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తున్నాము. మావోయిస్టులకు ప్రజలు ఎవరూ కూడా సహకరించవద్దని వారికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు అందజేయాలని కోరారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
10 జూన్ 2024

## సోడీ భీమా, మడకామ్ జోగా, మడకామ్ జోశన్‌లను విడుదల చేయాలి

**పౌరహక్కుల సంఘం-తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎస్.నారాయణరావు డిమాండ్**



మూల్వాసీ బచావో మంచ్ కార్యకర్తలు, జబ్బగట్టా, సుక్మా జిల్లాకు చెందిన సోడీ భీమా, గోమ్‌రీడా, బీజాపూర్ జిల్లాకు చెందిన మడకామ్ జోగా, గుడ్‌రాజ్‌గూడా, సుక్మా జిల్లాకు చెందిన మడకామ్ జోశన్లను వెంటనే విడుదల చేయాలని పౌరహక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎన్.నారాయణరావులు డిమాండ్ చేశారు. 2024 జూన్ 8 నాడు వారిని పోలంపల్లి నుంచి ఎత్తుకెళ్లారని తెలిపారు. సిలంగేర్ కాల్పుల ఘటన జరిగిన మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని జరుపుకోవడానికి కలెక్టర్, ఎస్పీలను అనుమతి అడగటానికి అప్లికేషన్ యివ్వడానికి వెళ్లారని, కలెక్టర్‌ను కలవలేకపోవడంతో కొంటా ఎస్‌ఎంని కలిశారని తెలిపారు. అతను అనుమతి ఇవ్వకుండా ఎస్పి దగ్గర అనుమతి తీసుకోమని చెప్పారని, ఆ తరువాత వాళ్ళు ఇంటికి తిరిగి వచ్చేటప్పుడు పోలంపల్లి పోలీసు స్టేషన్ దగ్గర అరెస్టు చేసి సుక్మాకు తీసుకువెళ్లారని తెలిపారు. ఇప్పటివరకు వారి అరెస్టును నిర్ధారించలేదన్నారు.

సోడి భీమా సుక్మా జిల్లా జబ్బగట్ట నివాసి. ఆదివాసీ హక్కులకోసం మూలవాసి బచావో మంచ్ సంఘ నాయకత్వంలో పోరాడుతున్న వ్యక్తి.. ఛత్తీస్ ఘఢ్లో మావోయిస్టుల పేరుతో ఆదివాసులను హత్య చేస్తున్న విషయాన్ని ప్రపంచం దృష్టికి తీసుకెళ్లేందుకు తన వంతుగా ప్రయత్నిస్తున్నాడు. గత నెల 19వ తేదీన హైదరాబాదుకు కూడా వచ్చి తమ ప్రాంతంలో జరుగుతున్న హక్కుల ఉల్లంఘనలను తెలుగు మీడియా దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేశాడు. అన్ని పత్రికా సంపాదకులను కలిసి వారి భాధాలను తెలియచేసాడు. దానిని పత్రికలు ప్రచురించేసరికి ఛత్తీస్గఢ్ ప్రభత్వం అక్రమంగా అరెస్టు చేసిందని ఆందోళన చెందుతున్నాం.

చత్తీస్గఢ్ ప్రభుత్వం సీఆర్‌పీఎఫ్ బలగాలు, డీఆర్జీ బలగాలు గ్రామాలపై దాడులు చేస్తూ, వారి జీవితాలను ఆందోళణకరంగా మారుస్తూ వారు జీవించే హక్కు, జీవనోపాదిహక్కును కాలరాస్తున్న ప్రభుత్వ విధానాలను ప్రజాస్వామిక వాదులుగా మనందరం ఖండిస్తూ అరెస్టు చేసిన మూలవాసి బచావో మంచుకు చెందిన సోడీ భీమా, మడకామ్ జోగా, మడకామ్ జోశన్లను వెంటనే విడుదల చేయాల్సిందిగా డిమాండ్ చేశారు.

# 18వ సభలో విపక్ష నేతగా రాహుల్!

*భారతదేశంలో 18వ లోక సభలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విపక్ష నేతగా ప్రవేశించనున్నారు. మార్పు కోరుకున్న ఓటర్ల వల్ల రాహుల్ కు అత్యున్నతమైన విపక్ష నేత స్థానం దక్కింది! రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర, భారత్ జోడో న్యాయ్ యాత్ర ప్రభావం, విపక్షాలు అన్నీ ఇండియా కూటమిగా ఏర్పడడం, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఒక అద్భుతమైన విషయంగా పేర్కొనవచ్చు!రాజ్యాంగం పరిరక్షణ, ప్రజాస్వామ్యం విలువల కోసం ఇండియా కూటమి పోరాడి విజయం సంధించిందని పేర్కొనక తప్పదు! అదే కారణం వల్ల బీజేపీ ఒంటరిగా ప్రభుత్వం ఏర్పాటు చేసే పరిస్థితి రాలేదు! మోడీ మాటల్లో మార్పు కనిపించింది! ఆయన అహం కాస్త తగ్గినట్లు కనిపిస్తు న్నది! రాహుల్ అనే పప్పు కాదు, ఆయన ఒక కుదుపు అని మోడీ కి అర్థమయ్యే లోపు అంతా జరిగిపోయింది!*





**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

ఇప్పుడు తానా షాహీ గిరిని ఇంతకాలం నమ్మి తన చిత్తం వచ్చినట్లు నిర్ణయాలు తీసుకుని అమలు చేసిన ప్రధాని నరేంద్ర మోడీ ముందు రాహుల్ మొదటి దఫా విపక్షనేత పార్లమెంట్ లో కనిపించబోతున్నాడు! ఆయన పది ఏండ్ల పాలనలో అధికారికంగా అసలు విపక్షమే లేకుండా ఏక పక్షంగా కొనసాగే పరిస్థితి ఇప్పుడు లేదు! పీఎం గా నరేంద్ర మోడీ మూడో సారి ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్డీఏ కూటమిలోని చంద్రబాబు, నితీష్ కుమార్‌ల సపోర్ట్‌తో ప్రభుత్వం ఏర్పాటు, ప్రమాణం పూర్తి అయ్యింది. పార్లమెంట్‌లో పది ఏండ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రతిపక్ష నేత హోదాలో రాహుల్ గాంధీ ప్రవేశించనున్నారు. మోడీకి విషయం మింగుడు పడంది, అయినప్పటికీ, రాహుల్ విపక్షనేతగా రావడం లౌకిక, ప్రజాస్వామ్య భారతదేశానికి ఒక మంచి పరిణామంగా పేర్కొనక తప్పదు. 99 సీట్ల కాంగ్రెస్ ఇప్పటికే 101కి చేరింది. రాహుల్ వయసు ఉన్నన్ని సీట్లు కూడ కాంగ్రెస్‌కు, ఇండియా కూటమికి రావు, అని ఎద్దేవా చేసిన మోడీకి కూటమి 235 సీట్లు సాధించడం ఒక సవాల్ గానే పరిణమించిన విషయం గా పేర్కొనవచ్చు! కాంగ్రెస్ పార్టీ కీలక సీడబ్ల్యూసీ సమావేశం తీర్మానం అనంతరం, పార్లమెంటరీ పార్టీ తీర్మానంతో రాహుల్ పార్టీ నుంచి, ప్రభుత్వం నుంచి విపక్ష నేత హోదా పొందినట్లే! ప్రతిపక్ష నేత హోదా ఈ సారి అయినా ఇస్తారా? పీఎంకు ఎదురుగా సమానంగా కూర్చునే, కేబినెట్ హోదా గల పదవి ఎక్కువ అంటే 101 సీట్లు ఉన్న కాంగ్రెస్ పార్టీ కి దక్కెనా? రాహుల్ గాంధీకి ఆ అవకాశం వస్తుందా? 2014 నుంచి పీఎం మోడీ 44 సీట్లు వచ్చాయి అని,2019 లో కూడ 55 సీట్లు రాలేదని కాంగ్రెస్ కు స్పీకర్ ప్రతిపక్ష హోదా ఇవ్వలేదు. ఈ సారి సాకులు చెప్పి తప్పించుకునే పరిస్థితి లేదు! పార్లమెంట్ లోని 543 సీట్లలో 10 శాతం లేవని మొత్తానికే ప్రతిపక్ష హోదాను ఈ పది ఏండ్లు ఇవ్వలేదు. నిజానికి అత్యధిక విపక్షంలో సీట్లు వచ్చిన పార్టీ కి పది శాతం సీట్లతో సంబంధం లేకుండా ప్రతిపక్ష హోదా ఇవ్వాలి!

### పది ఏండ్లుగా లేని ప్రతిపక్ష హోదా

కానీ పీఎం నరేంద్రమోడీ ఏదో ఒక సాకుతో ఈ హోదాను ఇవ్వకుండా, తన వ్యక్తిగత తానా షాహీ గిరిని అన్ని రాజ్యాంగ బద్ధం అయిన నియామకాలను, ఏకపక్షంగా కొనసాగించారు. మెజారిటీ ఉందని నిర్ణయాలు తీసుకున్నారు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో పరోక్షంగా షెహాజాద అంటూ రాహుల్ గాంధీ పేరు ఎత్తకుండా ఆయన వయస్సు ఉన్నన్ని సీట్లు కూడ కాంగ్రెస్ కే కాదు, మొత్తం ఇండియా కూటమికే రావని, ఎద్దేవా, చేస్తూ మాట్లాడారు. బీజేపీ కి 400 కు పైగా సీట్లు వస్తున్నాయి, అన్నారు. కాంగ్రెస్ కు 101ఇండియా కూటమి మొత్తానికి 235 స్థానాలు వచ్చాయి. బీజేపీ కి 240 వచ్చాయి. సింగిల్‌గా ప్రభుత్వం ఏర్పాటు చేయలేని పరిస్థితి బీజేపీకి వచ్చింది. కాంగ్రెస్‌కు విపక్ష నేత హోదా వచ్చేసింది. ప్రజల డిమాండ్లకు గొంతును ఇచ్చే పనిని కాంగ్రెస్‌కు ఓటర్లు ఇచ్చారు. మరి ఈసారి అయినా టీడీపీ, జేడీయూ మద్దతు తో మోడీ ఏర్పాటు చేసిన ప్రభుత్వంలోనైనా విపక్ష హోదా ఇస్తారా? వేచి చూడాల్సిందే! 1961 లోనే అప్పటి ప్రధాని నెహ్రూ ప్రతిపక్షం ఉండాలని కోరుకున్నారు.మాజీ కేంద్రమంత్రి సుష్మా స్వరాజ్ కూడ బీజేపీ విపక్ష హోదా లో, నేత ప్రాధాన్యతను వివరించే వారు, ప్రజాస్వామ్యంలో ఆ అవసరం ను చెప్పేవారు.

### రాజీవ్ ది త్యాగాల చరిత్ర!

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఒకసారి 193 సీట్లు వచ్చినప్పటికి, మెజారిటీ లేదు కాబట్టి, ప్రభుత్వం ఏర్పాటుకు, సిద్ధం కాలేదు! కానీ మోడీ 240 సీట్లకు ఇంకా 32 సీట్లు తక్కువ ఉన్నా, ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధం అయిపోయారు.రాజీవ్ గాంధీ కి, మోడీకి పోలికే లేదు! ఈ దేశంలో ఆయనది త్యాగ చరిత్ర!అదే మరి పదవీ కాంక్ష ఉన్న వారికి, ప్రజా సేవ చేసే వారికి, ఈ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వారికి తేడా!విదేశీ పత్రికలు టైమ్స్ లాంటివి మోడీని డివైడర్ ఇన్ చీఫ్ అని, కర్ణాటకలో ఒక రేపిస్ట్, ప్రజ్వల్ రేవన్న లాంటి వాడికి ఓట్లు అడుగుతున్న వాడిగా, ఇతను బ్యాలన్స్ కాదు, ఇలాంటి వాళ్ళు దేశానికే కాదు, ప్రపంచానికే ప్రమాదం అని పేర్కొన్న వారు ఉన్నారు.


### ఆయన ప్రతీ ఉపన్యాసం ఒక క్రైమ్!

పీఎం మోడీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ ఉపన్యాసం ఒక క్రైమ్ అని, ప్రతీ దానికి, చట్ట ప్రకారం శిక్ష పడే పరిస్థితి ఉందని ప్రముఖ న్యాయ కోవిదుడు, ఆశోక్ ఆరోరా అంటారు.ఏమైనా హిందూ, ముస్లిం రాజకీయాలు, విద్వేశ ఉపన్యాసాలు ఇవ్వడం, తాళిబొట్లు గుంజుక పోతారని, బర్రెలను తీసుకెళ్లుతారని, నోటికి ఏది వస్తే, అది మాట్లాడే మోడీ ఈ దేశ ప్రధానికి అర్హుడు కాదని అంటారు, అశోక్ ఆరోరా, ఈ మేరకు ఆయన రాష్ట్రపతి కి లేఖ రాసినట్లు, ఒక వీడియో విడుదల చేశారు. అది ఇప్పుడు సోషల్ మీడియా లో వైరల్ అవుతున్నది.మోడీ పీఎం అవుతారు. చంద్రబాబు, నితీష్ కుమార్ల దయతో అవుతారు. అయితే తప్పని సరిగా ఈ సారి ఆయన ఏది తలుచుకుంటే, అది చేయలేరు. కొంత కట్టడి ఉంటుంది, అని ఆశిద్దాం! కొంత మొన్నటి ఓటర్ ల తీర్పు లౌకిక భారత్ లోని ప్రజాస్వామ్య వాదులకు ఉపశమనం కలిగిస్తున్నది. రాజ్యాంగం లో మార్పు అంతా ఈజీ కాదు! అందుకే ప్రతిపక్ష హోదా ఇవ్వాలి! రావాలి! బ్రిటన్ లాంటి దేశంలో విపక్ష నేత హోదా ను షాడో పీఎం హోదా అంటారు.. ఆ దిశన జనం అద్భుతమైన తీర్పు ఇచ్చారు. విపక్ష నిర్మాణం చేశారు. ఫలితంగా దేశం నిర్మాణం కూడ జరుగుతుంది, అని ఆశిద్దాం!

### రాహుల్‌పైన నమ్మకం!

కాంగ్రెస్ నేత రాహుల్ కు ప్రతిపక్ష హోదా ఈ దేశంలో కొంతలో కొంత అయినా ప్రజాస్వామ్యం బతికి ఉండడానికి ఉపయోగపడుతుందని, రాహుల్ సహా ఇండియా కూటమి లోని ఎంపీ లు ప్రజల గొంతు అయి పార్లమెంట్ లో తమ సత్తా చాటుతారు అని ఆశిద్దాం! పాలిటిక్స్ ఈజ్ పీపుల్, పీపుల్ ఆర్ మై లైఫ్!అనే వారు ఇండియా కూటమిలో ఎక్కువ మందే కనిపిస్తున్నారు. ప్రజల ఆశలను, ఆకాంక్షలను వారు వమ్ము చేయబోరని ఆశిద్దాం!ఆకలి, అసమానతలు, నిరుద్యోగం లేని కుల, మతాలకు, అతీతమైన భారతదేశం నిర్మాణం కోసం వీరంతా కృషి చేస్తారని, చేయాలని, ఆశిద్దాం!ప్రజల నమ్మకంను వమ్ము చేయబోరని ఆశిద్దాం!

# దుగ్గిరాల గోపాలకృష్ణయ్య గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు



భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రారంభమైన చీరాల పేరాల ఉద్యమం కీలకపాత్ర వహించింది. ఈ ఉద్యమానికి నాయకత్వం వహించి దేశ స్వతంత్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన దుగ్గిరాల గోపాలకృష్ణ. ఆయన గొప్ప నాయకుడు కవి రచయిత సాహసోపేతమైన స్వాతంత్ర ఉద్యమాన్ని నడిపించిన ప్రముఖుడు.దుగ్గిరాల గోపాలకృష్ణయ్య 1889 జూన్ 2న కృష్ణా జిల్లా పెనుగంచిప్రోలులో జన్మించారు. మూడు రోజుల వయసులో తల్లిని,మూడేళ్ల వయస్సులోనే తండ్రిని,కోల్పోయిన గోపాలకృష్ణయ్య పినతండ్రి, నాయనమ్మ సంరక్షణలో పెరిగారు.బాపట్లలో మెట్రిక్యులేషన్ పూర్తిచేసి, స్కాట్లాండ్ లోని ఎడింబరో విశ్వవిద్యాలయంలో ఎం.ఏ. చదివారు. విద్యాభ్యాసం పూర్తి చేసుకుని భారతదేశానికి తిరిగి వచ్చిన గోపాలకృష్ణయ్య, స్వాతంత్ర సమరంలో చురుకుగా పాల్గొన్నారు. 1919లో బ్రిటిష్ ప్రభుత్వం చీరాల, పేరాల, మున్సిపాలిటీలను విలీనం చేసినప్పుడు, ఆందోళనకు నాయకత్వం వహించారు. ఆ తర్వాత ఆంధ్రదేశం అంతా తిరిగి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రచారం చేశారు. దీంతో ఒక సంవత్సరం పాటు జయంతి శిక్ష అనుభవించారు. స్వాతంత్ర సమరయోధుడు గానే కాకుండా గోపాలకృష్ణయ్య ఒక రచయితగా కూడా పేరు తెచ్చుకున్నారు."సాధన"అనే పత్రికను స్థాపించి, స్వాతంత్ర సమరయోధుల ఆలోచనలను ప్రజలకు చేరవేశారు. తెలుగు నాట జానపద కళారూపాల పునరుద్ధరణకు గ్రంధాలయాల వ్యాప్తికి కృషి చేశారు. సంస్కృతం, తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషలలో నిష్ణాతుడైన బహుభాషా కోవిదుడు. సంస్కృతంలోని అభినయ దర్పణం గ్రంధాన్ని ఆంగ్లంలోకి అనువదించాడు.స్కాట్లాండ్ నుండి తిరిగి వచ్చిన తర్వాత, గోపాలకృష్ణయ్య ఉపాధ్యాయుడిగా పనిచేశారు. కానీ, తనలోని స్వాతంత్ర్య భావాల వల్ల ఉద్యోగాన్ని వదిలి స్వాతంత్ర్య ఉద్యమంలోకి ప్రవేశించారు.1919లో బ్రిటిష్ ప్రభుత్వం చీరాల, పేరాల మునిసిపాలిటీలను విలీనం చేసినప్పుడు, ఆందోళనకు నాయకత్వం వహించారు.ఆంధ్రదేశం అంతా తిరిగి ప్రజలను చైతన్యపరచడానికి కృషి చేశారు.బరంపురంలో ఉపన్యాసం చేసినందుకు ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష అనుభవించారు. 'ఆంధ్రజనతా' అనే పాట ద్వారా ప్రజలలో జాతీయ చైతన్యాన్ని రగిలించారు.'కన్యాసుగంధ', 'కుసుమకోమల', 'బాలకృష్ణ విలాస' వంటి అనేక గొప్ప రచనలు చేశారు.సంస్కృతం, తెలుగు, హిందీ, ఆంగ్ల భాషలలో నిష్ణాతులు. 1922లో జరిగిన గుంటూరు జిల్లా కాంగ్రెస్ సమావేశంలో అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. చిన్నతనం నుంచే దేశభక్తి గల గోపాలకృష్ణ స్వాతంత్ర సమరంలో చురుగ్గా పాల్గొని బహిష్కరణ ఉద్యమం, సైమన్ కమిషన్ వ్యతిరేక ఉద్యమం, సహాయ నిరాకరణ ఉద్యమం, వంటి అనేక ఉద్యమాలలో పాల్గొన్నారు. స్వాతంత్ర సమరయోధులను ప్రోత్సహించడానికి, వారిలో దేశభక్తిని రగిలించడానికి పాటలు రాశాడు, 1927లో"'భారతదేశం నా తల్లి"అనే పాటను పాడినందుకు బ్రిటిష్ ప్రభుత్వం చేత అరెస్టు చేయబడి మద్రాస్ జైలుకు తరలించబడ్డాడు. జైలులో ఉన్న సమయంలో ను స్వాతంత్ర యోధులతో సంభాషించి, వారిలో దేశభక్తిని రగిలించేవాడు. తన40 సంవత్సరాల వయసులో1928 జూన్ 10న గోపాలకృష్ణయ్య మరణించారు.గోపాలకృష్ణయ్య యొక్క దేశభక్తి, సాహిత్య సేవలకు గుర్తుగా, ఆయనకు "ఆంధ్ర రత్న" అనే బిరుదు ఇవ్వబడింది.ఆయన జ్ఞాపకార్థం, చీరాలలో "ఆంధ్ర రత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య స్మారక కళాక్షేత్రం" స్థాపించబడింది.దుగ్గిరాల గోపాలకృష్ణయ్య ఒక గొప్ప స్ఫూర్తి. ఆయన జీవితం మనకు దేశభక్తి, ధైర్యం, సృజనాత్మకత యొక్క గొప్ప పాఠాలను నేర్పిస్తుంది స్వాతంత్ర సమరయోధుడిగా, కవిగా, గాయకుడిగా కళావేత్తగా, ఆయన తెలుగు సంస్కృతి, సాహిత్యానికి, భారతదేశానికి చేసిన సేవలు చరిత్ర మరిచిపోలేని సత్యాలు.

**(జూన్ 10 దుగ్గిరాల గోపాలకృష్ణయ్య వర్ధంతి సందర్భంగా)**



**పూసపాటి వేదాద్రి**
కవి, సాహితీ విశ్లేషకులు
9912197694

# అహం వీడితే ఆనందం

కోపం తాపం వద్దు
పగలు పట్టింపుల
పద్దులు వద్దు
కుట్రలు కుయుక్తుల
కుళ్ళు వద్దు
సంతృప్తి మన
సంపద కావాలి
సంతోషమే మన
భూషణం కావాలి
సద్గుణం సహనమే
మన సౌభాగ్యం
కావాలి
అహం వీడితే
ఆనందం
అలుకలు
మానితె అహల్లాధం
ఆందోళనలు వద్దు
ఆనందమే ముద్దు
పరోపకారమే మన
జీవనశైలైతే
పగలు సెగలు
అంతరించి
ప్రగతి
పురోగతి
పరుగెడుతుంది
ఆత్మీయతే
పరమానందం
అక్కున చేర్చుకునే
మనసే మన ఆస్తి
కావాలిజి
ఆస్తుల అంతస్తుల
అధికార హోదాల
దర్పణం వద్దు
డబ్బు జబ్బు
మబ్బులు వద్దు
ఆర్తత
ఆప్యాయత
ఆత్మీయతే ముద్దు
కలిమిడి తనమే
నీ జీవనవిధానం
కావాలి
పరోపకారం
ప్రగతిశీలతే ముద్దు
మన బాట కావాలి
అహం ఆవేశం
వీడితే ఆలోచన
వివేకం విజ్ఞానం
నీ సొంతమౌతుంది
మమత
మానవీయత
పరిమళిస్తే
మనశ్శాంతి
నీ వశమౌతుంది
ఒంటరి జీవితం
వద్దు సమిష్టి తత్త్వం
సామాజిక జీవనమే
నీ హద్దు కావాలి
త్యాగాలతో పోటీపడు
మంచిని పెంచి
మంచిని పంచే
మనసున్న
మనిషిగా
నిలిచిపో
త్యాగాల
పునాదుల
మీద చరిత్ర
నిర్మాతగా
నిలిచిపో
ప్రభావ శీల
వ్యక్తిత్వంతో
సమాజ మార్పుకై
ఆదర్శంగా నిలిచిపో
జనహితమే నీ
అభిమతమైతె
జనహృదయాలలో
గూడు కట్టుకొన్న
దేవుడైతావు
సహకారం
సంఘీభావం
సహనం నీతోడు
నీడ కావాలి
మనసున్న మనిషిగా
ఎదుగు
బాధ్యతలు
భాధలు
భరోసాతోనే
బంధాలు
బంధుత్వాలు
నిలుస్తాయి
కష్టాలు కలిమి
లేములు కావడి
కుండలు
కష్టాలకు కుంగక
సమస్యలకు బెదరక
పొగడ్తలకు పొంగక
ఆత్మవిశ్వాసమే
ఆయుధంగా
జీవిత లక్ష్య
సాధనలోజి
విజయుడిగా నిలవాలి
ఆత్మగౌరవంతో
ఆదర్శంగా బతకాలి
మనోధైర్యంతో మానవ
వికాసంలో మార్గదర్శిగా
నిలవాలి
చీకటిని తొలగించే
చిరు ధీపమై వెలగాలి



**నేదునూరి కనకయ్య**
తెలంగాణ ఎకనామిక్ ఫోరం అధ్యక్షులు
సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక
కరీంనగర్
9440245771

# ఆరని అక్షర దీపం 'రామోజీ'

ఒక సామాన్య రైతుబిడ్డ...
ప్రతిష్టాత్మకమైన
రామోజీ గ్రూపు
సంస్థల అధినేత...
ప్రముఖ పారిశ్రామికవేత్త...
బహుముఖ ప్రజ్ఞాశాలి...రామోజీ
1936, నవంబర్ 16 వ తేదీన...
కృష్ణాజిల్లా పెదపారుపూడిలో
చెరుకూరి వెంకట సుబ్బారావు
సుబ్బమ్మ పుణ్యదంపతులకు జననం
ప్రజలను చైతన్య
వంతులను చేసేందుకు...
విజ్ఞానవంతులుగా మార్చేందుకు...
తెలుగు బాషా పురోభివృద్ధికి...
తెలుగు జాతి వికాసానికి...
వెలిగించిన అక్షర దీపం...
1974, ఆగస్ట్ 10 వతేదీన...
విశాఖ తీరాన ప్రజాపత్రిక రామోజీ
మానసిక పుత్రిక "ఈనాడు"
పత్రికస్థాపన
తెలుగు చలనచిత్ర
సీమకు మకుటాయమానంగా
యావత్ చిత్ర జగత్
విస్తుపోయేలా...2 వేల
ఎకరాల్లో ప్రతిష్టాత్మకమైన
"రామోజీ ఫిల్మ్ సిటీని"...
నిర్మించి...
తెలుగు జాతికి ఖండాంతర
ఖ్యాతిని ఆర్జించి పెట్టిన...
బాహుబలి బహుముఖ ప్రజ్ఞాశాలి...
పద్మవిభూషణ్...రారాజు రామోజీ
ఎలక్ట్రానిక్ రంగంలో ప్రవేశించి
తెలుగు ఈటీవిని స్థాపించి...
విభిన్న భాషల్లో విస్తరించి...
గాన గంధర్వుడు బాలుగారి
సారధ్యంలో పాడుతా తీయగా
స్వరాభిషేకంలాంటి కార్యక్రమాలతో
వందలాది టీవీ సీరియల్స్ తో
లక్షలాది కుటుంబాలకు...
వినోదాన్ని విజ్ఞానాన్ని పంచి...
కోట్లాదిమంది హృదయాలను
కొల్లగొట్టిన బుల్లితెర
చక్రవర్తి...రామోజీ

ఎన్నో సంస్థలు స్థాపించి
వేలాది మందికి
ఉద్యోగ ఉపాధి అవకాశాలను
కల్పించి లక్షలాది కుటుంబాల
ఆకలి బాధను తీర్చిన...అన్నదాత
ఎందరికో ఆత్మబంధువు...
తెలుగుజాతి...ఆరాధ్య దైవం
2024, జూన్ 8 వతేదీన...
అస్తమించిన అక్షరయోధుడు ...
ఆరని అక్షరదీపం...రామోజీరావుకు
అశ్రునయనాలతో... అక్షర
నీరాజనం...

**పోలయ్య కూకట్లపల్లి**
**అత్తాపూర్ హైదరాబాద్**
**9110784502**

# పెచ్చుమీరుతున్న తీవ్రవాదం

టెర్రర్ అంటే భయం అని అర్థం. ఉగ్రవాదం మానసికంగా చూస్తే ఇదో రుగ్మత. సామాజికంగా చూస్తే ఇదో పైశాచికత్వం, మతపరంగా చూస్తే ఇది నిషిద్ధం. ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాద కార్యకలాపాల మూలంగా ఎంతో మంది అమాయకులైన ప్రజలు బలవుతున్నారు. ప్రముఖ అంతర్జాతీయ థింక్ ట్యాంక్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పీస్ ప్రచురించిన గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్(జిటిఐ) 2024 నివేదిక ఇటీవల విడుదలైంది. జిటిఐ ప్రపంచ తీవ్రవాద పోకడలపై అత్యంత సమగ్రమైన వనరులను అందిస్తుంది. ఇది మొత్తం ఉగ్రవాద సంఘటనల సంఖ్య, ఉగ్రవాదుల వల్ల సంభవించిన మొత్తం మరణాల సంఖ్య, ఉగ్రవాదుల వల్ల సంభవించిన మొత్తం గాయాలు, ఉగ్రవాదుల ద్వారా బందీలుగా ఉన్న మొత్తం సంఖ్య అనే నాలుగు సూచికల ఆధారంగా 163 దేశాలకు ర్యాంక్ ఇచ్చింది. మొదటి ఐదు స్థానాలలో బుర్కినా ఫాసో, ఇజ్రాయెల్, మాలి, పాకిస్తాన్, సిరియా దేశాలు ఉన్నాయి. చివర్లో ఉన్నది జింబాబ్వే దేశం. మన దేశం 14 వ స్థానంలో ఉంది. ఈ నివేదిక తీవ్రవాదం ప్రపంచానికి ఓ ముప్పుగా మారిందని పేర్కొంది. జిటిఐ నివేదికలో 2023 సం. సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.

**తీవ్రవాదం తీవ్రత:** రాజకీయ అస్థిరత ప్రాంతాల్లో తీవ్రవాదం వృద్ధి చెందింది. మత ప్రేరేపిత ఉగ్రవాదం గణనీయంగా తగ్గింది. తీవ్రవాద మరణాలు 2015లో 57 దేశాలలో, 2022లో 44 దేశాలలో జరగగా 2023లో మాత్రం 41దేశాలకు తగ్గింది. బుర్కినాఫాసో దేశం తీవ్రవాదంలో మొదటి స్థానాన్ని ఆక్రమించింది. ఇక్కడ దాడులు 17 శాతం తగ్గినప్పటికీ మరణాలు 68 శాతం పెరిగాయి. 2014 నుంచి ఈ దేశంతో సహా పొరుగున ఉన్న మాలి, నైజర్లలో కూడా ఉగ్రవాదం ఏటా క్షీణిస్తోంది. 2023లో జరిగిన మొత్తం ఉగ్రవాద మరణాల్లో కేవలం పది దేశాలు మాత్రమే 87 శాతంగా ఉన్నాయి. గత దశాబ్దంలో ఇక్కడ తీవ్రవాద కార్యకలాపాల కేంద్రీకరణ తీవ్రమయ్యాయి. ప్రపంచంలో తీవ్రవాద సంఘటనలు 22 శాతం తగ్గి 3350 గా నమోదయ్యాయి. 22 శాతం పెరుగుదలతో 8352 మంది మరణించారు. 2017 తరువాత ఇదే గరిష్ఠం. హమాస్ దాడులను మినహాయించినా మరణాలు ఐదు శాతం పెరిగాయి. కనీసం ఒక మరణమైనా నమోదు చేసిన దేశాల సంఖ్య 2015లో 57 ఉండగా 2023లో 41దేశాలకు పడిపోయింది. పాశ్చాత్య ప్రజాస్వామ్య దేశాల్లో తీవ్రవాద సంఘటనలు 2022తో పోలిస్తే 55 శాతం తగ్గుదల కనిపించింది. 23 దాడుల్లో 21 మరణాలు సంభవించాయి. ఇది 15 సంవత్సరాల కనిష్ట స్థాయిని సూచిస్తుంది. అమెరికా ఏడు దాడులలో 76 శాతం మరణాలను నమోదు చేసింది.

### సహెల్ ప్రాంతంలో ఎక్కువ..!

తీవ్రవాద కేంద్రం మధ్యప్రాచ్యం నుండి సహెల్ ప్రాంతంలోకి మారింది. ఇక్కడ మొత్తం తీవ్రవాద మరణాలలో సగం కంటే ఎక్కువ. అక్టోబర్ 7న హమాస్ దాడులు తరువాత ఉత్తరఆఫ్రికా, యూరప్, ఉత్తర అమెరికాతో పాటు మధ్యప్రాచ్యంలో తీవ్రవాద సంఘటనలు తగ్గాయి. సంఘర్షణ దేశాల్లో 2023లో 90 శాతం పైగా దాడులు, 98 శాతం మరణాలుకి సంఘర్షణ ప్రధాన కారణం. 2022లో తీవ్రవాద ప్రభావిత పది దేశాలు సాయుధ పోరాటంలో పాల్గొన్నవే. తీవ్రవాద తీవ్రత ఈ దేశాల్లో సంఘర్షణ లేని వాటికంటే ఎక్కువగా ఉంది. సంఘర్షణ లేని దేశాలలో ఒక్కో దాడికి 0.48 మరణాలు సంభవిస్తే, ఉన్న దేశాలలో 2.7 మరణాలు సంభవించాయి. సంఘర్షణకు ముందు పాలస్తీనా ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఇజ్రాయెల్‌లో భద్రతా పరిస్థితి క్షీణించింది. 2023 మొదటి పది నెలల్లో ఇజ్రాయెల్ పాలస్తీనాలో 2500 కంటే ఎక్కువ మత హింస కేసులు నమోదయ్యాయి. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌లో హమాస్ నేతృత్వంలోని అత్యంత ఘోరమైన ఉగ్రవాద సంఘటనలో 1,200 మంది చనిపోయారు. 2024 ఫిబ్రవరి మధ్య నాటికి ఇజ్రాయెల్ సైనిక ఆపరేషన్ కారణంగా ముప్పై వేలకు పైగా పాలస్తీనియన్లు మరణించారు.




గత దశాబ్దంలో తీవ్రవాద మరణాలు 99 శాతానికి తగ్గడంతో ఇరాక్ మెరుగు పడింది. 2007లో గరిష్ట స్థాయి నుండి 2023లో 69కి చేరుకుంది. గత యేడాది మరణాలు 65 శాతానికి తగ్గడంతో తీవ్రవాద ప్రభావిత పది దేశాలలో ఇరాక్ లేదు. 2023కి ముందు జిటిఐ ప్రారంభమైనప్పటి నుండి ప్రతి సంవత్సరం ఇరాక్ మొదటి పది స్థానాల్లో ఉండేది. జిటిఐ ర్యాంకింగ్స్‌లో మనదేశం 2022సం. కంటే ఒక స్థానం మెరుగుపడి 14వ స్థానంలో నిలిచింది. దక్షిణాసియాలోని ఏడు దేశాలలో పాకిస్తాన్(4) ఆఫ్ఘనిస్తాన్(6) తర్వాత భారతదేశం (14 ) మూడవ అత్యధిక ర్యాంక్‌ను పొందింది. ఉగ్రవాదంలో అధిక ప్రభావిత ప్రాంతంగా దక్షిణాసియా కొనసాగుతోంది. మనదేశంలో ఉగ్రవాద మరణాల సంఖ్య తగ్గింది. దేశంలో 2022-23లో 18 మరణాలు, 2021-22లో 45 మరణాలు, 2020-21లో 49 మరణాలు తగ్గాయి. ఉగ్రవాదం మధ్యస్థంలో ఉండడం వల్లనే తక్కువ స్కోర్ నమోదైంది. దక్షిణాసియాలో భారతదేశం మాత్రమే అభివృద్ధిని నమోదు చేసిన దేశం కాదు. శ్రీలంక, నేపాల్‌లో ఎటువంటి ఉగ్రదాడులు మరణాలు లేవు. అయినప్పటికీ 2023లో దక్షిణాసియా అత్యధిక సగటు జిటిఐ స్కోర్‌ను కలిగి ఉన్న ప్రాంతంగా ఉంది. ఇది 2007 నుండి కొనసాగుతోంది. ప్రస్తుత రాజకీయ ఉద్రిక్తతలు పరిష్కరించబడాలి. లేకుంటే తీవ్రవాదం మరింత పెరిగే అవకాశం ఉంది. గాజా సంఘర్షణ వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి అంతర్జాతీయ సమాజం దృష్టి పెట్టాలి.

**- జనక మోహన రావు దుంగ, 8247045230**



# అధికారులు అమ్ముడుపోయారా..?

## అక్రమ నిర్మాణదారులతో బేరం కుదిరిందా..!

## లంచాలు ఇచ్చుకో..ఎన్ని అంతస్తులైనా కట్టుకో

- అక్రమ నిర్మాణాలపై చర్యల తీసుకోలేకపోతున్న న్యాక్ టీం
- కెపిహెచ్బిలో ఎంఐజి, ఎల్ఐజి, హెచ్ఐజి, ఈ డబ్ల్యూఎస్ అన్ని అక్రమ నిర్మాణాలే
- ప్రభుత్వాలు మారిన అక్రమ నిర్మాణాల పై చర్యలు శూన్యం

**కూకట్ పల్లి, జూన్ 09(జనంసాక్షి):**

హైటెక్ సిటీకి ఆనుకొని ఉన్న కేపిహెచ్బి కాలనీలోఅక్రమ నిర్మాణాలకు అంతే లేదు. కూకట్పల్లి జోనల్ పరిధిలోని మూసాపేట్ 23 సర్కిల్లో అడుగడుగునా అక్రమ నిర్మాణాలే స్టిల్ ప్లస్ టు అనుమతులు పొంది ఏకంగా ఆరు అంతస్తులు 110 గజాల స్థలంలో రోడ్ నెంబర్ ఐదులో ప్లాట్ నంబర్ 717, 718, ఇలా చెప్పుకుంటూ పోతే వందల అక్రమ నిర్మాణాలు ఉన్నాయి. ఏటువంటి పార్కింగ్ లేకుండా నిర్మాణాలు చేస్తూ అక్కడ ఉండే స్థానిక ప్రజలకు రాకపోగాలకు ఇబ్బంది కలుగుతున్న ఏమి ఎరగనట్టు నటిస్తున్నారు. ఆరు నుంచి ఏడు అంతస్తుల నిర్మిస్తున్న గుడ్డివాడి చేతిలో రాయిలా చూస్తూ ఉండిపోతున్నారు తప్ప చర్యలు తీసుకొనే అధికారం ఉన్న సర్కిల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది అమ్యామలకు అలవాటు పడి అమ్ముడుపోతున్నారు. అధికారులు అమ్ముడుపోవడంతోనే అక్రమ నిర్మాణ దారులు వారికీ ఇష్టం వచ్చిన్నట్టు ఆకాశానంటే నిర్మాణాలను చేపడుతున్నారు. బాలాజీ నగర్ డివిజన్లో ఉండే అక్రమ నిర్మాణాలను చూస్తే లంచాల వీధిలో మూసాపేట్ సర్కిల్ సిటీ ప్లానర్ స్థాయి నుండి కిందిస్థాయి సిబ్బంది వరకు అక్రమ నిర్మాణాల దగ్గర లక్షల్లో దండుకొని ఏమి ఎరగనట్టు మాకు తెలియదు అన్నట్టు వ్యవహరిస్తూ పబ్బం గడుపుకుంటున్నారు. ఈ అక్రమ నిర్మాణాలపై ఎన్ని ఫిర్యాదు చేసినా కంటికి నల్ల కళ్ళ అద్దాలు తొడిగినట్టు వ్యవహరిస్తారు అని స్థానికులు మండిపడుతున్నారు. అక్రమ నిర్మాణాల దగ్గర భారీగానే దండుకుని ప్రభుత్వ అందయానికి భారిగనే గండికోడుతున్నారు. అనడానికి నిదర్శనం ఇక్కడ ఉన్న అక్రమ నిర్మాణాలే సాక్ష్యం అని స్థానికులు మండిపడుతున్నారు. జోనల్ కమిషనర్కు ఆన్లైన్ ఫిర్యాదులు చేసిన, ఇన్ వార్డ్ ఫిర్యాదులు చేసిన, నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. జోనల్ అధికారి చేతిలో డబ్బులు పడేస్తే ఎలాంటి అక్రమ నిర్మాణమైన సక్రమ నిర్మాణం గా చూపించగలిగే సత్తా కలిగిన వారే మూసాపేట్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అన్నట్టు ఆరోపిస్తున్నారు. ఆ సర్కిల్లో ఒకటి కాదు రెండు కాదు వందల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న నిమ్మకు నీరు ఎత్తనట్టుగా వ్యవహరిస్తున్నారు అధికారులు. వీళ్ళ పనితీరు చూస్తుంటే అసలు వీరు విధులలో ఉన్నారా లేక విధులను నిర్వర్తిస్తున్నట్టు నటిస్తున్నారా కూడా అర్థం కావడం లేదు అని స్థానికులు నవ్వుకుంటున్నారు. దానికి ఉదాహరణ వసంత నగర్ లోని ప్లాట్ నెంబర్ 213 స్టిల్ టు ప్లస్ రెండు అంతస్తులకు అనుమతులు తీసుకుని ఏకంగా ఏడంతస్తులు నిర్మించి అమాయకపు ప్రజలకు విక్రయించి ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టి అక్రమ సొమ్ము జమ చేసుకుంటున్నారు. ఆ చుట్టుపక్కల వారు ,కాలనీవాసులు ఎన్ని ఫిర్యాదులు చేసినా అధికారులు ఎలాంటి చలణం కలగాక పోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అధికారుల లంచగొండి దారులా అంటూ స్థానికులు విమర్శిస్తున్నారు. ఇలాంటి అక్రమ నిర్మాణాల వల్ల భవిష్యత్తులో డ్రైనేజీ తాగునీటి ట్రాఫిక్ సమస్యలు ఏర్పడే అవకాశాలు ఉన్నందున పలు రకాల ఫిర్యాదులు అందిన అట్టి అక్రమ నిర్మాణం పై ఎందుకింత ప్రేమ అనురాగాలు చూపిస్తున్నారు అర్థం కావడంలేదని వాపోతున్నారు.



# నా ఆరోగ్యం నిలకడగా ఉంది

- మీ అందరి అబిమానంతో త్వరగా కోలుకోని మీముందుకు వస్తా.
- మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

**తాండూరు జూన్ 9 (జనం సాక్షి)**



నా ఆరోగ్యం నిలకడగా ఉంది ఎవరు కూడా చింతించకండి అని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఓ ప్రకటనలు తెలిపారు. అనారోగ్యంతో హైదరాబాద్లోని ఓ ఆసుపత్రిలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి చికిత్స పొందుతున్నారని తెలుసుకున్న అభిమానులు ,నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు గురి అయ్యారు. నాయకులు కార్యకర్తలు నేరుగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి ఫోన్ ద్వారా యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ తన ఆరోగ్యం పదిలంగా ఉందని ఎవరు కూడా అధైర్య పడవద్దని, నేను క్షేమంగానే ఉన్నానని ఓ వీడియోను విడుదల చేశారు. నాయకులు కార్యకర్తలు అభిమానుల అభిమానం ఆప్యాయతతో త్వరగా కోలుకొని మీ ముందుకు వస్తానని తెలిపారు. మెరుగైన చికిత్స తీసుకొని తాండూరుకు వస్తామని తెలిపారు. తను ఇంతగా అభిమానిస్తూన్న నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

# దేశ ప్రగతి మోదీతోనే సాద్యం

- నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారాని ఆహ్వానం
- రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి,కౌన్సిలర్ సాహూ శ్రీలత

**తాండూరు జూన్ 9(జనం సాక్షి)**



దేశ ప్రగతి ప్రధాని నరేంద్ర మోదీతోనే సాద్యమని రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి,కౌన్సిలర్ సాహూ శ్రీలత అన్నారు.ఆదివారం ఓప్రకటనలో తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం ఢిల్లీలో ప్రమాణ స్వీకారం సందర్భంగా వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ పరిధిలోని 24వ వార్డు, రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి భారతీయ జనతా పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ సాహూ శ్రీలతకు ఆహ్వాన పత్రికను అందజేస్తూ ఆహ్వానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సాహుశ్రీలత ఢిల్లీలోని ప్రధాని నరేంద్ర మోడీ ప్రమాణస్వీకారోత్సవానికి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముచ్చటగా మూడోసారి దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావడం గర్వకారణమన్నారు. దేశ ప్రగతి నరేంద్ర మోడీ తోనే సాధ్యమని తెలిపారు. ప్రమాణస్వీకారం చేసిన బిజెపి దిగ్గజ నేతలకు ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు.



## కేంద్ర మంత్రి బండికీ అభినందనలు

### బీజేపీ అధ్యక్షులు సామరంగారెడ్డి

**ఎల్బీ నగర్ జూన్ 9(జనం సాక్షి)**

కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న గంగ పురం కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్లను ఢిల్లీలోని వారి నివాసంలో బియన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు సామరంగారెడ్డి, కళ్లెం రవీందర్ రెడ్డి, జీవన్ రెడ్డి కలసి వారినీ శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. రాష్టాన్ని జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకోని పోవాలని ఆకాంక్షించారు.

# మణికొండ మున్సిపాలిటీలో పచ్చని చెట్లకు శాపం

**రాజేంద్రనగర్, జూన్ 9 (జనం సాక్షి)**

నీడ నిచ్చి ప్రాణవాయువు నిచ్చే చెట్లు నరికివేతకు గురవుతున్నాయి. పర్యావరణ పరిరక్షణలో మొక్కలు నాటాలి, చెట్లను పరిరక్షించాలి అని పర్యావరణ దినోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నా, మణికొండ మున్సిపాలిటీలో మాత్రం అందుకు భిన్నంగా పచ్చని చెట్లు భవన నిర్మాణాలకు, ట్రాన్సార్మర్ కు అడ్డు వస్తున్నాయని ఏకంగా నరికివేతకు గురవుతున్నాయి. మున్సిపాలిటీలో నరికివేత పై అధికారులు పట్టింపు లేకుండా వ్యవహరిస్తు మీన వేషాలు లెక్కించడంపై మున్సిపాలిటీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీలో తమ సొంత ఇంటి నిర్మాణం పనుల కోసం ఏకంగా చెట్లు అడ్డు వస్తున్నాయని 10 సంవత్సరాల పైబడిన చెట్లను సైతం నరికి వేస్తున్న అధికారులు మాత్రం మౌనం వహిస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన హరితహారం, పర్యావరణ దినోత్సవాల్లో సైతం మొక్కలు నాటినా, ఆ తర్వాత చెట్ల పరిరక్షించడంలో అధికారుల విఫలమవుతున్నారని తిరుమల హిల్స్ కాలనీ సంక్షేమ



సంఘం అధ్యక్షుడు పి. అవినాష్ పేర్కొన్నారు. తమ ఇంటి వద్దనే గ్రామపంచాయతీలో నాటిన మొక్క పెరిగి పెద్దది అయి 10 సంవత్సరాల నుండి నీడను ప్రాణవాయునిస్తున్న పచ్చని చెట్టును నరికి వేయడంపై ఆయన మున్సిపాలిటీలో అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. అయితే పర్సనల్ ట్రాన్సారంకు కొమ్మలు తగులుతున్నాయని ఎవరి అనుమతి లేకుండా ఏకంగా చెట్టుని నరికి వేయడంపై సదరు వ్యక్తిపై మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని మున్సిపల్, ఎలక్ట్రిసిటీ అధికారులకు ఫిర్యాదు చేసి 20 రోజులు గడుస్తున్న అధికారులు చర్యలు తీసుకోలేకపోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు వెంటనే చర్యలు తీసుకొని చెట్టును నరికి వేసిన సంబంధిత వ్యక్తిపై భారీ జరిమానా విధించాలని ఆయన కోరారు. దీనిపై ఇప్పటికే అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశామని దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోతేపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానని ఆయన తెలిపారు.

**చెట్టు నరికివేతపై తప్పనిసరి చర్యలు ఉంటాయి**

**ప్రతిమ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్**

మున్సిపాలిటీలో చెట్టు నరికివేత చట్టపరంగా నేరం దీనిపై తమకు ఫిర్యాదు అందిందనిపై ఉన్నతాధికారుల ఆదేశాలతో తప్పనిసరిగా చట్టపరమైన చర్యలు ఉంటాయి.



# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**కుత్బుల్లాపూర్ జూన్ 9 (జనం సాక్షి)**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. ఆదివారం నియోజకవర్గ పరిధిలోని శ్రీవేణి ఎంక్లేవ్, మితుల నగర్, ప్రశాంతి హిల్స్, భగత్ సింగ్ నగర్, ఏపీ హెచ్ బి కాలనీ, తెలుగు తల్లి నగర్, శ్రీరామ్ నగర్ తదితర కాలనీల సంక్షేమ సంఘం నాయకులు ఎమ్మెల్యే కార్యాలయంలో వివేకానందను కలసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై, అభివృద్ధి కార్యక్రమాలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరచడం జరిగిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను ముందుంటానన్నారు. ముఖ్యంగా మౌలిక వసతులు కల్పించడానికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. సమస్యలు పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీలా సంక్షేమ సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

- నిబంధనల అమలుపై నిశిత పరిశీలన
- 75.01 శాతం మంది హాజరు

**ఇబ్రహీంపట్నం, జూన్ 9 (జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ద్వారా ఆదివారం జరిగిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షా కేంద్రాలను కలెక్టర్ శశాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు. అబ్దుల్లాపూర్ మెట్ లోని సంజయ్ గాంధీ మెమోరియల్ పాలిటెక్నిక్ కళాశాలతో పాటు, బాలాపూర్లోని తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో కొనసాగుతున్న గ్రూప్-1 పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్ష నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించారు. అభ్యర్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి అడిగి తెలుసుకున్నారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్నపత్రాలను తెరిచారా? లేదా? అన్నది నిర్ధారణ చేసుకున్నారు. బయో-మెట్రిక్ హాజరు సేకరణ కోసం ప్రత్యేకంగా నియమించబడిన ఇన్విజిలేటర్లతో, బయో-మెట్రిక్ సేకరణలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ప్రాథమిక చికిత్స వసతులతో కూడిన ఏ.ఎన్.ఎం బృందాలు అందుబాటులో ఉన్నారా లేదా అని గమనించారు. అభ్యర్థుల హాల్ టికెట్లను ఆధార్ వంటి గుర్తింపు కార్డులతో సరి చూసుకున్న మీదటే, మెయిన్ ఎంట్రెన్స్ వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి అనుమతించడం జరిగిందని పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు కలెక్టర్ దృష్టికి




తెచ్చారు. ఎగ్జామ్ హాల్లోకి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలకు అనుమతి లేనందున అభ్యర్థులను మెటల్ డిటెక్టర్లలతో క్షుణ్ణంగా తనిఖీ చేశామన్నారు. కలెక్టర్ ఆయా పరీక్షా కేంద్రాల్లోని గదులను సందర్శిస్తూ, అభ్యర్థులకు అందుబాటులో ఉంచిన సదుపాయాలను గమనించి ముఖ్య పర్యవేక్షకులకు పలు సూచనలు చేశారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన నిబంధనలను తు.చ తప్పకుండా అమలు చేస్తూ, ప్రశాంత వాతావరణంలో సాఫీగా పరీక్ష జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు. పరీక్ష సమయం ముగిసేంత వరకు ఎవరు కూడా బయటకు వెళ్లకుండా చూడాలన్నారు. కాగా, జిల్లాలో 75.01 శాతం మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు. మొత్తం 55692 మంది అభ్యర్థులకు గాను 41774 మంది పరీక్ష రాయగా, 13918 మంది గైర్హాజరయ్యారని వివరించారు. అంతకుముందు జిల్లాలోని 6 పోలీసు స్టేషనలలో ఏర్పాటు చేసిన 7 స్ట్రాంగ్ రూమ్ ల నుండి కట్టుదిట్టమైన పోలీసు భద్రత నడుమ ఆయా రూట్ల వారీగా ప్రశ్న పత్రాలు, ఇతర సామాగ్రిని పరీక్షా కేంద్రాలకు తరలించారు. ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష కొనసాగగా, పరీక్ష ముగిసిన అనంతరం అభ్యర్థుల ఓ.ఎం.ఆర్ షీట్లు, ఇతర మెటీరియల్ ను నిబంధనలకు అనుగుణంగా సీల్ వేసి, పోలీస్ ఎస్కార్ట్ నడుమ తిరిగి స్ట్రాంగ్ రూమ్ లకు తరలించారు. ఈ ప్రక్రియను అదనపు కలెక్టర్లు ప్రతిమా సింగ్, భూపాల్ రెడ్డి లు క్షేత్రస్థాయిలో ఉండి పర్యవేక్షించారు. మొయినాబాద్, ఇబ్రహీంపట్నం లోని పరీక్షా కేంద్రాలను సైతం తనిఖీ చేశారు. జిల్లా యంత్రాంగం ముందస్తుగానే విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసిన నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, సజావుగా ప్రిలిమ్స్ పరీక్షలు ముగిసాయి. కలెక్టర్ సూచనల మేరకు అభ్యర్థులకు ఉపయుక్తంగా ఉండేలా హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయడంతో పాటు పరీక్షా కేంద్రాల వద్ద సమగ్ర వివరాలను, అభ్యర్థులు పాటించాల్సిన నిబంధనలను క్షుణ్ణంగా తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.




# జలమండలి కార్యాలయాన్ని ముట్టడిస్తాం

## కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్

**ఎల్బీనగర్, జూన్ 9 (జనం సాక్షి)**

కొత్తపేట డివిజన్లో వున్నటువంటి డ్రైనేజీ సమస్యలపై చర్యలు తీసుకోకుంటే జలమండలి కార్యాలయాన్ని ముట్టడిస్తం అని కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ హెచ్చరించారు. మారుతి నగర్ కాలనీలో పర్యటించిన స్థానిక కార్పొరేటర్ శ్రీ నాయికోటి పవన్ కుమార్, కాలనీలో వున్నటువంటి డ్రైనేజీ సమస్యలను పరిశీలన. కొత్తపేట డివిజన్ మారుతి నగర్ కాలనీలో పర్యటించి డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు. స్థానిక కార్పొరేటర్ పవన్ కుమార్ జైన్ మందీర్ లైన్, మారుతి నగర్ లో డ్రైనేజ్ లైన్ అస్తవ్యస్తంగా వున్నాయని వర్షాకాల సమయంలో సమస్యలు మరింత పెరిగి డ్రైనేజీ నీళ్లు పొంగి పొర్లుతున్నాయాని ప్రజలు బయటకు నడవలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారులు ఎవరు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని కాలనీ వాసులు కార్పొరేటర్ పవన్ కుమార్కి తెలియజేశారు, అనంతరం కార్పొరేటర్ పవన్ కుమార్ జలమండలి అధికారులతో మాట్లాడుతూ వర్షాకాలం సందర్బంగా డివిజన్లో ప్రతి కాలనీలో డ్రైనేజ్ సమస్యలు నెలకొన్నాయని రోజు రోజుకి సమస్యలు ఎక్కువ అవుతున్నాయని అధికారులకు ఎన్ని సార్లు సమస్యను వివరించిన పరిష్కరించడం లేదు డ్రైనేజ్ సమస్యలు తీరడం లేదనీ అన్నారు, పాడైనటువంటి డ్రైనేజీ లైన్ లు వెంటనే మరమత్తులు చేయాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జలమండలి అధికారులకు తెలియజేశారు, లేని పక్షంలో డివిజన్ ప్రజలతో కలిసి జలమండలి కార్యాలయాన్ని ముట్టడిస్తామని డ్రైనేజ్ సమస్యలు వెంటనే స్పందించి పరిష్కరించాలని కోరారు. వారితో పాటు కాలనీ అధ్యక్షుడు మల్లేష్, శ్రీనివాస్, సురేష్, మల్లికార్జున్, అల్వాల్ రెడ్డి, నాయకులు తోట మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో వరద నివారణకు ప్రత్యేక చర్యలు

**హైదరాబాద్, జూన్ 09 (జనం సాక్షి):**

వర్షాకాలం నగరంలో వరద వల్ల లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా... వరద వలన ప్రజలకు ప్రమాదాలు జరగకుండా, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వరద నివారణకు ఎప్పటి కప్పుడు చర్యలు తీసుకొనుటకు మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్లను జిహెచ్ఎంసి ఏర్పాటు చేసింది. అలాగే వాటర్ స్టాగ్నేషన్ పాయింట్ల వద్ద ఎప్పటి కప్పుడు వరద నీటిని తొలగించి నివారణ చర్యలు చేపడుతుంది. వర్ష కాలంలో జిహెచ్ఎంసి ముందస్తుగా వర్షాకాల ప్రణాళికను సిద్ధం చేసి అమలు చేస్తోంది. వర్షాకాలంలో ఈ బృందాలను అప్రమత్తం చేసి వరద నివారణకు చర్యలు తీసుకుం టారు. ఈ విషయంలో జిహెచ్ఎంసి ప్రధాన భూమిక పోషిస్తుంది. దానికి తోడు ఈ వర్ష కాలంలో ఇతర శాఖలు ముందుకు రావడం జరిగింది. వాటర్ స్టాగ్నేషన్ పాయింట్ లను ముందుగానే గుర్తించి అక్కడ వరద నివారణకు ఇతర శాఖలకు ముందుకు రావడం సంతోషకరమైన విషయం. రాష్ట్ర ముఖ్యమంత్రి నగరంలో వర్షాకాలంలో తీసుకునే జాగ్రత్తలో భాగంగా అన్ని శాఖలతో సమావేశం ఏర్పాటు చేసి మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖకు అనుబంధంగా ఉన్న శాఖలతో పాటు వర్ష కాలంలో ముందస్తు చర్యలు చేపట్టి ప్రజల ఇబ్బందులు సమస్యలను




అధిగమించేందుకు ఆయా శాఖలతో సమీక్షించండం మూలంగా అన్ని శాఖలు సమన్వయంతో నగర ప్రజలు వర్షాకాలంలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాయి అందులో ఆయా శాఖలైనా అగ్నిమాపక శాఖ, వాటర్ వర్క్స్, పోలీస్ శాఖ, విద్యుత్ శాఖలు ముందుకు రావడం జరిగింది.

**నగర వ్యాప్తంగా 534 మాన్సూన్ అత్యవసర బృందాలను ఏర్పాటు**

జిహెచ్ఎంసి ,ఇతర శాఖల ద్వారా మొత్తం మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాల ను 534 ఏర్పాటు చేసారు.అందులో మొబైల్ 157, స్టాటిక్ 242 బృందాలు, సిఆర్ఎంపి రోడ్లపై 29, డిఆర్ఎఫ్ 30 బృందాలు, పోలీస్ శాఖ 13 బృందాలు, విద్యుత్ శాఖ 41, వాటర్ వర్క్స్ 22 బృందాలు ఏర్పాటు చేసి శాఖాపరంగా ఏర్పడిన సమస్యలను అధిగమించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా నివారణ చర్యలు తీసుకుంటారు.

**ప్రస్తుతం32 వాటర్ స్టాగ్నేషన్ పాయింట్లు**

నగర వ్యాప్యంగా 125 వాటర్ స్టాగ్నేషన్ పాయింట్లు ఉండగా వాటిలో రాను రాను దశలవారీగా తగ్గిస్తూ శాశ్వత పరిష్కారం చేశారు. ప్రస్తుతం 32 వాటర్ లాగింగ్ పాయింట్ లను కూడా వచ్చే వర్షాకాలం నాటికి పూర్తిగా తొలగించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. నాలాలో ప్రజలు చెత్త, వ్యర్థాలు వేయకుండా సహకరించాలని జిహెచ్ఎంసి కోరింది. అంతేకాకుండా వర్షాల సందర్భంగా వాటర్ స్టాగ్నేషన్ పాయింట్ల వద్ద డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. వాటర్ నిలిచే పాయింట్ల వద్ద వాటర్ తొందరగా వెళ్లేందుకు ఎక్కువ నీరు నిల్వ చేసి సంపుల ను పెద్దగా చేపట్టేందుక చర్యలు తీసుకున్నారు. వాటర్ స్టాగ్నేషన్ పాయింట్పై జిహెచ్ఎంసి ప్రత్యేక దృష్టి సారించింది అందుకు తగ్గట్టుగా ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదనలు తయారు చేసి పంపించిన వెంటనే అట్టి నిధులను మంజూరు చేస్తున్నారు.

# ప్రశాంతగా ముగిసిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష

- జిల్లా వ్యాప్తంగా 16 పరీక్ష కేంద్రాలు
- 9672 మంది అభ్యర్థులు హాజరు
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్




**సంగారెడ్డిప్రతినిధి, జూన్ 9 (జనం సాక్షి)**
గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కట్టుదిట్టమైన భద్రత నడుమ ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద బందోవస్తు ఏర్పాట్లను అదనపు ఎస్పీ ఏ సంజీవరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిజిపియస్సి) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ఆదివారం సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేయించడంతో పాటు, పోలీసు సిబ్బందిచే బయోమెట్రిక్ విధానం ద్వారా అటెండెన్స్ తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 16 పరీక్షా కేంద్రాలలో 9672 మంది అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 7,530 మంది అభ్యర్థులు హాజరుకాగా 2142 మంది పరీక్షకు గైర్హాజరయ్యారని తెలిపారు.

### మాతృత్వం చాటిన మహిళా పోలీస్

జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ఆదివారం జరిగిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కేంద్రం వద్ద మహిళా పోలీసు మాతృత్వం చాటుకుంది. సంగారెడ్డిలోని కరుణ హై స్కూల్, పరీక్షా కేంద్రానికి గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష రాయుదానికి తన కూతురును వదిలేసి వెళ్ళింది. కొద్దిసేపు తర్వాత పాప రోదిస్తున్న ది గమనించిన మహిళా పోలీస్ చిన్నారిని



ఎత్తుకొని లాలించగా చిన్నారి ముసి ముసి నవ్వులు నవ్వింది.

# ఆదమరిస్తే అంతే..!

## ఆర్అండ్బీ రోడ్డుపై ప్రమాదకర గొయ్యి





**న్యాల్ కల్, జూన్ 9 (జనం సాక్షి)**
అది ఆసియా ఖండంలోనే ప్రసిద్ధి గాంచిన అరుదైన రోడ్డది. ఎత్తు, పల్లాలు, మూల, మలుపులు లేకుండా ఏకతాటిగా 39 కి.మీ మేర రోడ్డు అది. 150 అడుగులు వెడల్పు కలిగిన రోడ్డు నేడు పెను ప్రమాద కరంగా మారింది. జహీరాబాద్, ఆందోల్, నారాయణఖేడ్ నియోజకవర్గాలను కలుపుతూ న్యాల్ కల్ మండలం, మెటల్ కుంట రైల్వే స్టేషన్ నుండి మొదలు కొని అల్లాదుర్గం ఆర్ అండ్ బి విశ్రాంతి భవనం ప్రధాన కూడలి వరకు అప్పట్లో నిజాం కాలంలో రోడ్డు నిర్మాణం చేపట్టారు. అనునిత్యం రేయింబవళ్లు కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ ప్రాంతాలకు చెందిన ప్రయాణికులు, పలు రకాల వాహనాలు వేల సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే పలుచోట్ల వందల సంఖ్యలో రోడ్డు చిత్రమై బీటలు వారి అత్యంత ప్రమాదకరంగా మారాయి. అనునిత్యం ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని వాహన చోదకులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణాలు సాగిస్తుంటారు. ఏ మాత్రం ఆదమరిచిన అదో గతి ఏర్పడే ప్రమాదం నెలకొంది. న్యాల్ కల్ మండలం, మిర్జాపూర్ (ఎన్) - తాటిపల్లి గ్రామ శివారులోని రోడ్డు ప్రక్కన గల కల్వర్టుకు బీటలు వారింది. దాదాపు పది అడుగుల వెడల్పు, ఆరడుగుల గొయ్యి ఏర్పడి పెను ప్రమాదంగా మారింది. ప్రమాదకర ప్రదేశం నుండి రాకపోకలు సాగించే వాహన చోదకులు భయాందోళనకు గురవుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ప్రయాణికులు, వాహన చోదకులు విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై ఆర్ అండ్ బీ జహీరాబాద్ డివిజనల్ ఇంజనీర్ నర్సింలు దృష్టికి "జనం సాక్షి" తీసుకపోగా.. సానుకూలంగా స్పందించిన డిఈ వెంటనే పరిశీలించి మరమ్మత్తులు చేపడతామన్నారు. ఎక్కడైనా రోడ్డుపై ప్రమాదకర గొయ్యిలు ఏర్పడితే తమ దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

## సన్ సిటీ వెంచర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మఖ్తల్ జూన్ 09 (జనం సాక్షి)**
మఖ్తల్ పట్టణ శివారులో నారాయణపేట రోడ్ లో ఉన్న కాటన్ మిల్ సమీపంలో నూతనంగా ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి, కాంగ్రెస్ నేత గవినోళ్ల బాలక్రిష్ణారెడ్డి ఏర్పాటు చేసిన సన్ సిటీ వెంచర్ను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి బ్రోచర్ లాంఛ్ చేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..డీటీసీపీ లే అవుట్తో డ్రైనేజీ, సీసీ రోడ్లు ఇతర పూర్తి సదుపాయాలతో వెంచర్ ఏర్పాటు చేశారని, పట్టణాలకు ధీటుగా మఖ్తల్ అభివృద్ధి చెందాలని ఆవిష్కరించారు. కార్యక్రమంలో నేతలు లక్ష్మారెడ్డి, గవినోళ్ళ గోపాల్ రెడ్డి, సూర్యనారాయణ గుప్తా, నీలప్ప, శరత్, శ్రీనివాస్, పూజ శివ, రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి ప్రజావాణి

**గద్వాల నడిగడ్డ, జూన్ 9 (జనం సాక్షి)**
ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం తిరిగి ఈనెల 10 వ తేదీ సోమవారం నుండి నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పార్లమెంటు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గత కొన్ని వారాలుగా ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేయడం జరిగినందున, తిరిగి యధా విధంగా సోమవారం నుండి ఉదయం 10:30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు అందరు సకాలంలో పాల్గొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన ఉచిత విద్య

### పిఆర్టియు జిల్లా కార్యదర్శి జనార్ధన్ రెడ్డి



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
మెరుగైన ఉచిత విద్య ప్రభుత్వ పాఠశాలలోనే అభిస్తుందని పిఆర్టియు జిల్లా కార్యదర్శి లక్ష్మీపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.జనార్ధన్ రెడ్డి అన్నారు. నారాయణపేట మండలం లక్ష్మీపురం గ్రామంలో ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ ఒడి కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థులు, గ్రామ ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొని గ్రామంలోని వీధి వీధిలో ప్రతి ఇంటిని సందర్శిస్తూ బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తదనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల ఆవరణలో బడిబాటలో పాల్గొన్న వారందరికీ సహపంక్తి అల్పాహార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.అనంతరం జరిగిన సమావేశ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యాదగిరి జనార్ధన్ రెడ్డి బడిబాట కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యను బోధించడంతో పాటు విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఫీజు లేకుండా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యనందిస్తారని అన్నారు. పాఠ్యపుస్తకాలు, రెండు జతల యూనిఫాంలు, మధ్యాహ్న భోజన వసతులను ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుందన్నారు. పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గతంలో తెలుగు మీడియం మాత్రమే ఉండేదని ప్రస్తుతం ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఇంగ్లీష్ మీడియం బోధన ఉందని వారు తెలిపారు. సర్కారు బడిలో అన్ని వసతులు కల్పిస్తున్నామని, పిల్లలను బడికి పం పాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి అని కరపత్రాలను పంచారు.ఈ కార్యక్రమంలో ఈఈ పిసి చైర్మన్ వెంకటమ్మ, విఓఏ సాయిలు, అంగన్వాడీ సిబ్బంది వనమాల, తిరుపతమ్మ, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ భాగ్యమ్మ, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నర్సిములు, గ్రామ పెద్దలు రమేష్, బాలప్ప, వెంకట్ రెడ్డి, శ్రీనివాసులు, సిద్దు, మహిళా సంఘం సభ్యులు రేఖ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# తొలకరి జల్లులతో రైతుల్లో కోటి ఆశలు..!





## న్యాల్ కల్లో జోరందుకున్న ఖరీఫ్ సాగు

**న్యాల్ కల్, జూన్ 9 (జనం సాక్షి) :**
ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే తొలకరి జల్లులు పుడమి తల్లికి స్వాగతం పలికాయి. ఈ పాటికే ఖరీఫ్ సీజన్కు సిద్ధమైన అన్నదాతలకు కురుస్తున్న తొలకరి జల్లులతో ఖరీఫ్ సాగు పనులు జోరందుకున్నాయి. దీంతో రైతులు, కౌలు రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. గత ఏడాది ఖరీఫ్ సీజన్లో అరకొర వర్షాలు, తగ్గిన దిగుబడి, దొరకని మద్దతు ధరతో రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ ఏడాదైనా సాగు కలిసొస్తుందా అంటూ కోటి ఆశలతో వ్యవసాయ పనుల్లో నిమగ్నం అయ్యారు.


### పత్తి సాగుపైనే అమితాసక్తి

గత దశాబ్దానికి పైగా మండలంలో రైతులు, కౌలు రైతులు పత్తి సాగు పంటపైనే అమితాశక్తిని కనబరుస్తు సాగు చేస్తున్నారు. మండలంలో 49 వేల ఎకరాల వ్యవసాయ పంట భూములు ఉండగా అందులో వేల ఎకరాలకు పైగా పత్తి పంట సాగు చేసేందుకు రైతులు ఈ పాటికి సిద్ధమయ్యారు. పెసర, సోయా, మినుము పంటలకు మద్దతు ధర కొరవడడంతో రైతులు పత్తి పైనే అధికంగా దృష్టి సారించారు. కంది పంటకు కొంతమేర మద్దతు ధర మెరుగ్గా ఉండడంతో కంది పంటను సాగు చేసేందుకు రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు.

### 32 వేల ఎకరాల పైగా పత్తి సాగు

### ఏఓ లావణ్య

మండలంలో 49 వేల ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా, ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో దాదాపు 47 వేలకు పైగా సాగు చేసే అవకాశం ఉంది. 31వేల ఎకరాల్లో పత్తి, సోయా 3400, మినుము 650, పెసర 1100, కంది 4200 వేల ఎకరాల్లో పంట సాగు చేసే అవకాశం ఉంది. రైతులకు సరిపడే ఎరువులను పంపిణీ చేసేందుకు న్యాల్ కల్ ల్లో ప్రభుత్వ సంస్థల ఆధ్వర్యంలో డీసీఎంఎస్, పీఏసిఎస్ కేంద్రాలతో పాటు ప్రైవేటుగా అనుమతులు పొందిన న్యాల్ కల్, చాల్కి, గంగ్వార్ గ్రామాల్లో ఎరువుల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేశాము. ప్రభుత్వం నిర్దేశించిన ధరల కంటే అధికంగా రైతులకు ఎరువులు, విత్తనాలు విక్రయిస్తే లైసెన్సు రద్దు చేసి కేసులు నమోదు చేస్తామని మండల వ్యవసాయ అధికారిణి లావణ్య హెచ్చరించారు.



## బండి సంజయ్కి మంత్రివర్గంలో చోటుపై హర్షం

**సదాశివపేట జూన్ 9 (జనం సాక్షి)**
కరీంనగర్ పార్లమెంటు స్థానం నుంచి గణ విజయం సాధించిన బండి సంజయ్ కుమార్ కు కేంద్ర మంత్రివర్గంలో చోటు లభించినందుకు బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు నెమలికొండ వేణుమాధవ్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఢిల్లీలో బండి సంజయ్ని కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వేణు మాధవ్ మాట్లాడుతూ ఈ మధ్య జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సత్తా చాటి 8 స్థానాలను కైవసం చేసుకోవడం ఆశ నియమన్నారు. బండి సంజయ్ కుమార్ పార్టీ పటిష్టత కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. కేంద్రంలో మంత్రి పదవి దక్కడం హర్ష నియమన్నారు.




## వైద్య విద్యలో రాణించి ప్రజలకు సేవ చేయాలి

### టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు గుండ్రాతి మధు గౌడ్

**వనపర్తి టౌన్, జూన్09,( జనం సాక్షి):**
వైద్య విద్యలో రాణించి పేద ప్రజలకు ఉన్నత వైద్య సేవలు అందించాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు గుండ్రాతి మధు గౌడ్, సీనియర్ జర్నలిస్టు నేషనల్ కౌన్సిల్ మాజీ సభ్యులు మల్యాల బాలస్వామి ఉద్బోధించారు. నీట్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంబీబీఎస్ సీటు సాధించిన జర్నలిస్ట్ మాధవరావు, సుధా జ్యోతి దంపతుల కూతురు డి.ప్రణతి సింధేను సిందేను టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా జర్నలిస్ట్ యూనియన్ నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సమాజ సేవలో జర్నలిస్టు పాత్ర పోషిస్తున్న మాధవరావు కూతురు ప్రణతి సిందే ఇటీవల విడుదలైన నీట్ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంబిబిఎస్ సీటు సాధించడం ఆనందంగా ఉందన్నారు. జర్నలిజంలో ఉన్న ప్రతి ఒక్కరు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని సూచించారు. ప్రణతి సిందే భవిష్యత్తులో వైద్యరంగంలో ఉన్నతంగా స్థిరపడి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, తల్లిదండ్రులకు, జిల్లా ప్రజలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు యాకూబ్, లక్ష్మణ్, మహమ్మద్ ఖలీల్, గంధం దినేష్, కుమార్, మల్లికార్జున్, శ్రీనాథ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.


## మాదిగల కవాతును విజయవంతం చేయాలి

- డికే అరుణమ్మకు అభినందనలు
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కర్రెప్ప



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
ఎమ్మార్పీఎస్ వియవస్తాపక దినం జూలై 7న వేలాది మందితో వరంగల్లో భారీ మార్చ్ నిర్వహిస్తున్నట్లు నారాయణపేట జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కరెప్ప అలియాస్ కళ్యాణ్ తెలిపారు. ఆదివారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళ భవనంలో ఎమ్మార్పీఎస్, ఎంఈఎస్, ఎంఎస్పి ఉపకులాల అనుబంధ సంఘాల జిల్లా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కర్రెప్ప అలియాస్ కళ్యాణ్ మాదిగ మాట్లాడుతూ జూలై 7 న ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్లో జరిగే మాదిగల కవాతును విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారుఈ కవాతు మాదిగల ఆత్మగౌరవనికి ప్రతీకగా ప్రతి ఒక మాదిగ చూడాలని, లక్షలాది మంది మాదిగలు ఈ కవాతుకు హాజరై విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. అలాగే ఎంపీ డికే. అరుణమ్మ గెలుపులో ఎమ్మార్పీఎస్ పాత్ర, మాదిగల పాత్ర ఉన్నందుకు గర్వపడుతున్నామని అన్నారు. ఎంపి డి కే అరుణ కు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సీ ఉపకులాలా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గడ్డం కృష్ణయ్య, ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులు అచ్చంపేట వెంకటయ్య మాదిగ, ఎస్సీ ఉపకూలాల నారాయణపేట జిల్లా అధ్యక్షులు చల్ల వెంకటేష్, ఎమ్మార్పీఎస్ దమరిగిద్ద మండల అధ్యక్షులు ఈదెప్ప మాదిగ, బెడ బూడగజంగం నారాయణపేట మండల అధ్యక్షులు సిరిగిరి వెంకటేష్, సల్ల శ్రీనువిద్యర్థి నాయకులు పళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.


## గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహిస్తున్న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోనీ రెయిన్ బో స్కూల్, ఎస్విఎస్ మెడికల్ కాలేజి, ఎంవిఎస్ కాలేజిలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ ఆదివారం సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. జిల్లాలో గ్రూప్ 1 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.

### నిమిషం ఆలస్యం.. 15 మందికి చుక్కెదురు

మహబూబ్ నగర్ రూరల్ మండలం స్విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలోనీ గ్రూప్-1 పరీక్ష రాసేందుకు ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన 15 మంది అభ్యర్థులకు పరీక్ష కేంద్రంలోకి అధికారులు అనుమతించలేదు . వారు చాలా సేపు పరీక్ష కేంద్రం గేటు ముందు నిలబడి అధికారులను వేడుకున్నా కూడా అధికారులు కనికరించలేదు. చేసేదేమి లేక వారు నిరాశగా వెనుదిరిగారు.




## ఎస్టీ కార్పొరేషన్ రుణాలు ఇవ్వండి

### గుడుంబా తయారీ మానుకన్న గిరిజనులకు ఉపాధి చూపాలి

### తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్య నాయక్

వనపర్తి టౌన్, జూన్ 09,(జనం సాక్షి):
గిరిజనుల పెండింగ్ ఉన్న రుణాలకు వెంటనే విడుదల చేయాలని, గిరిజనులకు గుడుంబా చేయడాన్ని మానుకన్న గిరిజనులకు ఉపాధి చూపాలని ,గిరిజన సంక్షేమ పథకాలు అమలు చేయాలని, గిరిజన జనాభా ఉన్న దగ్గర ఉన్న దగ్గర ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం వనపర్తి జిల్లా పరిధిలోని తెల్ల రాళ్లపల్లి తండాలో తెలంగాణ గిరిజన సంఘం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య నాయక్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 2020 నుంచి 2023 వరకు 371 మందికి గిరిజన కార్పొరేషన్ ద్వారా మంజూరై రుణాలు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. యూనిట్ చేశారు. వివిధ శాఖల బ్యాంక్ ద్వారా అనుమతితో సబ్సిడీ కోసం బ్యాంకు అధికారులు జిల్లా కేంద్రానికి పంపడం జరిగిందని అన్నారు. మంజూరు అయిన గిరిజన రుణాలను ప్రభుత్వం పెండింగ్లో పెట్టడం సరైన విధానాలను కాదని విమర్శించారు. ఎస్సీ, బీసీ కార్పోరేషన్లు రుణాలు పంపిణీ చేశారని, కాని కేవలం ఎస్టీ కార్పొరేషన్ రుణాల నిధులు విడుదల చేయలేదని విమర్శించారు. గత ప్రభుత్వం జిల్లాలో 3600 మంది గుడుంబా తయారీ మానుకున్న వారిని గుర్తించి కేవలం 200 మంది మాత్రమే రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు .ఈ సమావేశంలో పలువురు గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు

# కిసాన్‌కి బేటీ కుల్విందర్ కౌర్



## ఒక సిక్కు మహిళకు ఎందుకు, ఎలా అంత ధైర్యం వచ్చింది !

చండీఘర్ విమానాశ్రయంలో 2024 జూన్ ఆరవ తేదీన ఒక అనూహ్య ఉదంతం జరిగింది.హిమచల్ ప్రదేశ్‌లోని మండి నియోజకవర్గం నుంచి బిజెపి తరఫున గెలుపొందిన సినీనటి కంగన రనౌత్ ఢిల్లీ వెళ్లేందుకు విమానం ఎక్కాల్సి ఉంది. ఆ సమయంలో అక్కడ విధి నిర్వహణలో ఉన్న ఒక సిఐఎస్ఎఫ్ (కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం) మహిళా కానిస్టేబుల్ కుల్విందర్ కౌర్ ఆమెను చెంపదెబ్బ కొట్టారు. రోజుకు వంద, రెండు వందల రూపాయలు తీసుకొని మహిళలు ఢిల్లీ రైతు ఉద్యమంలో పాల్గొన్నారని గతంలో కంగన నిందించారని, ఆ మహిళల్లో తన తల్లి కూడా ఉన్నందున ఆమెను అవమానించినందుకు గాను తాను కొట్టానని కుల్విందర్ కౌర్ చెప్పినట్లు వార్తలు వచ్చాయి. ఆమె మీద కేసు నమోదు చేయటమే గాక విధి నిర్వహణ నుంచి తాత్కాలికంగా పక్కన పెట్టారు. అరెస్టు చేశారు. చట్టాల ప్రకారం ఆమెకు ఎంత శిక్ష వేస్తారు, ఏం చేస్తారు అనేది చూద్దాం. పంజాబ్ సుల్తాన్‌పూర్ లోధీ ప్రాంతంలో ఉన్న ఆమె తలిదండ్రుల ఇంటికి పెద్ద సంఖ్యలో రైతులు, ఇతరులు వచ్చి మద్దతు తెలుపుతున్నారు.కుటుంబ సభ్యులందరికీ సిక్కు మత గౌరవ చిహ్నాలలో ఒకటైన కాషాయ రంగు సిరోప్స్(శాలువ వంటి వస్త్రం) కప్పి గౌరవిస్తున్నారు.కుల్విందర్ కౌర్ సోదరుడు షేర్ సింగ్ కిసాన్ మజ్దూర్ సంఘర్ష కమిటీ స్థానిక నేత. కుటుంబం మొత్తం రైతుల ఉద్యమంలో పాల్గొన్నది. కుల్విందర్ భర్త కూడా సిఐఎస్ఎఫ్ లోనే పని చేస్తున్నారు.ఆమెకు మద్దతుగా రైతు సంఘాలు ప్రకటనలు చేశాయి.

కంగన వ్యాఖ్యానించినట్లుగా నేను పనికిమాలినదాన్నా అంటూ కుల్విందర్ కౌర్ తల్లి వీర్ కౌర్ ప్రశ్నించారు. కంగన తొలిసారిగా తప్పు మాట్లాడి ఉండవచ్చు, కానీ అంతకు ముందు ఆమె ప్రవర్తన బాగానే ఉంది. ఏం జరిగిందో తెలియాల్సి ఉంది. నేను రైతు ఉద్యమంలో భాగస్వామిగా ఉన్నాను. కొంత మంది మా సన్నిహిత బంధువులు మిలిటరీలో పనిచేశారు, ఇప్పటికీ కొనసాగుతున్నారు. నా భర్త ఇద్దరు అన్నలు కూడా మిలిటరీలో ఉన్నారు, 1965యుద్ధంలో పాల్గొన్నారని ఆమె మీడియాతో చెప్పారు. కుటుంబమంతా రైతు ఉద్యమంలో పాల్గొన్నప్పటికీ దాని గురించి తన సోదరితో ఎప్పుడూ పెద్దగా చర్చించలేదని షేర్ సింగ్ చెప్పారు. ఘటన తరువాత ఆమెతో మాట్లాడటం కుదరలేదని, భర్తతో మాట్లాడి ఇద్దరు పిల్లలను తమ ఇంటికి తీసుకువచ్చామని, మీడియా, సామాజిక మాధ్యమం ద్వారానే విషయాలు తెలుసుకుంటున్నామని, అందువలన ఉదంతానికి సంబంధించి వీడియో మొత్తాన్ని అందరికీ అందుబాటులో ఉంచాలని షేర్ సింగ్ కోరారు. నేరం చేసిన వారి మానసిక ధోరణులేమిటో కుల్విందర్ కౌర్‌ను సమర్థిస్తున్నవారు చూడాలి. అత్యాచారం, హత్య చేసిన వారికి లేదా దొంగలకు కూడా బలమైన భావోద్వేగ, భౌతిక, మానసిక లేదా ఆర్థికపరమైన కారణాలు ఎల్లవేళలా ఉంటాయి.అయినప్పటికీ వారికి శిక్ష విధించి జైలుకు పంపుతారు. బలమైన భావోద్వేగాలతో నేరాలకు పాల్పడిన నేరగాండ్లతో మీరు చేతులు కలుపుతున్నారంటే దేశంలో ఉన్న చట్టాలన్నింటినీ ఉల్లంఘించటమే. అనుమతి లేకుండా కొంతమంది శరీర భాగాలను తాకి వారి అంతరంగిక పరిధిలోకి చొరబడటాన్ని అంగీకరిస్తున్నారంటే, గుర్తుపెట్టుకోండి మీరు అత్యాచారం, హత్యలను కూడా సమర్థించినట్లే. వాటిలో మాత్రం పెద్ద ఏముంది కేవలం దూర్చటం,పొడవటమేగా అని ఇతరులు చెప్పుకోలేని, చూడకూడని చోట్లకు వెళ్లటమే. మీరు మీ మానసిక, నేరపూరిత ధోరణుల్లోకి లోతుగా చూడండి, దయచేసి యోగా, ధ్యానం చేయండని మనవి చేస్తున్నా లేకపోతే జీవితం మీకు దుర్భరమౌతుంది, మరీ అంత పగ,ద్వేషం, అసూయలను పెంచుకోకండి, వాటి నుంచి దూరం కండి " అంటూ ఎక్సల మీద ఎక్సలు(ట్వీట్లు) చేశారు.అంతేకాదు ఆమె పోస్టు చేసిన ఒక వీడియోలో పంజాబ్‌లో ఉగ్రవాదం, తీవ్రవాదం పెరుగుతున్నదని అంటూ మనం దాన్ని ఎలా ఎదుర్కోవాలని ప్రశ్నించారు.

తనను చెంపదెబ్బ, అదీ ఒక మహిళ కొట్టినందుకు, ఆ చర్యను కొందరు తప్పేముంది అన్నందుకు ఇంతలా దిగ(భాష) జారి నోరుపారవేసుకోవటం పద్మ అవార్డు గ్రహీత కంగనకే చెల్లింది. అత్యాచారం అంటే లైంగిక దాడి తప్ప దూర్చటమేగా అని ఏ నాగరికజీవీ ఇంతవరకు ఎక్కడా అన్నట్లు వినలేదు, అలా అంటారేమో అని కంగన చెప్పారు.బహుశా తన పరివారంలో అలాంటి దిగజారుడు భాష వాడతారేమో ! కంగనను మహిళా కానిస్టేబుల్ చెంపదెబ్బ కొట్టింది తప్ప అంతకు మించి జరిగిన ఇతర పరాభవమేమీ లేదు.(దీని అర్థం చెంపదెబ్బను సమర్థిస్తున్నానని కాదు, అనేక ఉదంతాల్లో మహిళలే మహిళల మీద దాడి చేసి కొట్టటంతో పాటు వివస్త్రలను చేసిన ఉదంతాలు తెలిసిందే.) చెంపదెబ్బను సమర్థించినందుకే ఇంతగా మండిపడుతున్న సాధ్వీమణి గుజరాత్‌లో బిలికిస్ బానూ సామూహిక అత్యాచారం కేసులో శిక్షపడి బిజెపి పెద్దల ఆశీర్వచనాలతో జైలు శిక్ష నుంచి మినహాయింపు పొందిన నేరగాండ్లకు అదే బిజెపి ప్రజాప్రతినిధులు మిఠాయిలు పంచి మంచి ప్రవర్తన కలిగిన బ్రాహ్మలని కితాబులిచ్చినపుడు కంగనకు ఎలాంటి తప్పూ కనిపించలేదు. మణిపూర్‌లో గిరిజన మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించినపుడూ కంగనకు ఎలాంటి అవమానమూ కనిపించలేదు, నోటికి తాళం వేసుకున్నారు.చివరకు ఎంత దిగజారుడు అంటే బిలికిస్ బానూ ఉదంతం మీద సినిమా తీసి సొమ్ము చేసుకోవాలని చూస్తే ఏ ఓటిటి సంస్థా, టీవీ కూడా అంగీకరించలేదు.తను చెంపదెబ్బ కొట్టిన మహిళలో ఉగ్రవాదం, తీవ్రవాదం కనిపించింది గానీ, పార్లమెంటు మీద పొగబాంబులతో దాడి చేసిన వారి ప్రవేశానికి పాసులిచ్చిన బిజెపి మైసూరు ఎంపీలో మాత్రం దేశభక్తి కనిపించింది గనుక మౌనంగా ఉన్నారు.

కంగన రనౌత్ 2020 డిసెంబరు మొదటి వారంలో రైతులను నిందిస్తూ ట్వీట్ చేశారు. అప్పుడే పెద్ద రచ్చ జరిగింది. మూడున్నర సంవత్సరాల తరువాత దానికి ప్రతిగా కంగన చెంపదెబ్బ తిన్నారు. పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా 2019లో ఢిల్లీలో జరిగిన షాహీన్ బాగ్ నిరసనల్లో ప్రముఖంగా పాల్గొన్న 82 సంవత్సరాల బిలికిస్ అనే మహిళ రైతు ఉద్యమంలో కూడా పాల్గొంటున్నదను కొని వంద రెండు వందలకు దొరికే ఆమె తిరిగి వచ్చిందంటూ కంగన్ నోరు పారవేసుకున్నారు. తరువాత తన తప్పు తెలుసుకొని ఆ ట్వీట్‌ను తొలగించారు. అయితే అప్పటికే దాని మీద పెద్ద రచ్చ జరిగింది. ఉడతా పంజాబ్ సినిమా నటుడు-గాయకుడు అయిన దిల్జిత్ దోసాంజ్ కంగన మీద తీవ్రంగా విరుచుకు పడ్డాడు. బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాడు.దిల్జిత్‌ను ఒక జంతువు అని ఆమె నిందించారు. సిక్కు మహిళ మహిందర్ కౌర్‌ను ఉద్దేశించి కంగన నోరుపారవేసుకున్నారని ఒక వీడియో రుజువు చూపాడు. అలాంటి నేతలందరూ గత మూడు సంవత్సరాలుగా అనేక బహిరంగ ప్రదేశాల్లో తిరుగుతూనే ఉన్నారు. ఆకస్మికంగా ఎవరైనా వెళ్లి చెంపదెబ్బ కొట్టటమో, మరో రూపంలో నిరసన తెలపటానికి అనేక అవకాశాలు ఉంటాయి. కానీ ఆ పని చేయలేదు. ఈ ఎన్నికల్లో బిజెపికి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు తగినన్ని సీట్లు రాకపోవటం, నరేంద్రమోడీ గ్యారంటీలను జనం నమ్మకపోవటం, చివరికి అయోధ్యలోనే బిజెపి ఓడటం, మోడీ గెలుపు మెజారిటీ గణనీయంగా తగ్గటం, ప్రభుత్వ ఏర్పాటుకు ఇతర పార్టీల మీద ఆధారపడాల్సి వచ్చిన బలహీనత వెల్లడైంది. అంతకు ముందు బిజెపిని చూసి భయపడిన వారంతా ఇప్పుడు దాన్ని కూడా జనం ఓడించగలరని రుజువు కావటంతో అనేక మందిలో ఉత్సాహం కట్టలు తెంచుకున్నది. దానికి ప్రతిస్పందనే కంగనా రనౌత్‌కు చెంపదెబ్బ. ప్రజా ఉద్యమాలను కించపరుస్తూ అధికారగర్వంతో విర్రవీగిన వారందరికీ ఈ ఉదంతం ఒక హెచ్చరిక కావాలి. అయితే ప్రజా ఉద్యమాలను అణచేందుకు చూసిన వారికి, తూలనాడిన వారికి చేయాల్సింది చెంపదెబ్బల శాస్తి కాదు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడకుండా తమ చేతులతో ఎన్నికల యంత్రాల మీట నొక్కి అలాంటి పార్టీలు, శక్తులకు రాజకీయంగా పీకనొక్కాలి.

# అత్తిమబ్బె 'కవివర కామధేను'

అత్తిమబ్బె కన్నడ సంస్కృతికి పరంపరకు, ఉదాత్తమైన వైభవాన్ని కలిగించిన శ్రేష్ఠ మహిళ. ఆమె ఆంధ్రదేశంలో పుట్టిన ఆడపడుచు కావడం ఒక విశేషం.అత్తిమబ్బె వేంగీ మండలం, పుంగనరులో జన్మించింది. అత్తిమబ్బె పదవ శతాబ్దం, పశ్చిమ చాళుక్యుల పరిపాలనా కాలంలో జీవించింది. ఆమె 'లక్కుండి'ని తన కార్యక్షేత్రంగా కావించుకుని కర్నాటక సాహిత్య, ధార్మిక, రాజకీయ రంగాలకు ఘనమైన సేవను కావించింది. చాళుక్యరాజు 'తైలపుడు' అతని కువరుడు ఇరివ బెడంగ సత్యాశ్రయుడు ఆమెను 'రాజచక్రి' గౌరవమిచ్చి పూజించారు.

అత్తిమబ్బె 'దాన చింతామణి' 'కవివర కామధేను'వని కీర్తిని పొందింది. అత్తిమబ్బెను గర్చి 'రన్న' కవి 'అజితపురాణం'లోని ఆది, అంత్యా శ్వాసాలలో సమగ్రంగా తెలిపాడు. 'అజితపురాణం' అత్తిమబ్బె జీవితవిశేషాలను తెలిపి కన్నడ ఇతిహాసానికి ఒక అపూర్వ మహిళా చరిత్రను కానుక చేసిందని విద్వాంసులు రన్నకవికి కృతజ్ఞతలను చెల్లిస్తారు. అజిత పురాణంతోపాటు, రన్నకవే రాసాడనుకుంటున్న 'లక్కుండి' శాసనం, బ్రహ్మశివుని 'సమయపరీక్ష' గ్రంథంలోని మూడు పద్యాలు కూడా అత్తిమబ్బెను గూర్చిన సాక్ష్యచిత్రాన్ని మన కళ్ళముందు నిలపడానికి దోహదం చేస్తాయి.

అత్తిమబ్బె పూర్వజులు కమ్మెనాడు బ్రాహ్మణులు. వారు వేంగీ పరిసరాలనుండి కార్యార్థంగా కర్నాటకానికి వలస వచ్చారు. అత్తిమబ్బె పుట్టినిల్లు మెట్టినిల్లు రెండూ కూడా వీరులకు త్యాగధనులకు పెట్టింది పేరు. వారు చాళుక్యరాజులను ప్రాణాలొడ్డి సేవించారు. కవిపండితులకు ఆశ్రయమిచ్చి సాహిత్యపోషకులుగా ఉత్తమ అభిరుచిని చూపారు. అత్తిమబ్బె తండ్రి, పినతండ్రులు ఆదరించిన 'పొన్న' కవి వారి ప్రోత్సాహంతో 'శాంతినాథపురాణం' రచించాడు. అత్తిమబ్బె పుట్టి పెరిగిన ఆ వాతావరణం ఆమెకు సహజమైన సారస్వతాభిలాషను, ఉదారబుద్ధిని వికాసశీలతను కలిగించాయి. అత్తిమబ్బె తాత మహాదాని, జైనాగమ పరిణతుడు నాగమయ్య, తండ్రి మల్లపయ్య, పినతండ్రి పొన్నమయ్యలు దండనాయ కులుగా సైన్యాధిపత్యం వహించారు. పొన్నమయ్య మహాధైర్యశాలిగా రాజును రక్షిస్త యుద్ధంలో ప్రాణాలను కోల్పోయడు. చాళుక్య చక్రవర్తికి ముఖ్య సచివోత్తముడైన దల్లపుడు ఆమె మామగారు. 'సుభట చడామణి' 'అతులిత బలశాలి' అని ప్రసిద్ధికెక్కిన 'నాగదేవుడు' ఆమె భర్త. నాగదేవుడు అధికకాలం జీవించలేదు. అతడు రణరంగంలో శత్రువులను చెండాడుత 'వీరస్వర్గం' అలంకరించాడు.

అత్తిమబ్బె చెల్లెలు గుండమబ్బె. ఆమె అత్తిమబ్బెకు సపత్ని. భర్త నాగదేవుడు పోరాటంలో వీరమరణం పొందినప్పుడు గుండమబ్బె అక్కకు బదులుగా తాను పతితో 'సహగమనం' చేసింది. తమ వంశాంకుర మైన అణ్ణిగ దేవుని సంరక్షణా భారాన్ని అక్కకు ఒప్పగించింది. జైనసంప్రదాయంలో 'సతీ' పద్ధతికి ఆస్పదం లేదు. కాని గుండమబ్బె, ఆ ఆచరణను కావించడానికి ఆనాటి సమాజంలోని అనివార్య పరిస్థితులు కారణం అయి ఉండవచ్చు. లేదా గుండమబ్బె, వీరపత్నిగా అది తన కర్తవ్యమని తలచి ఉండవచ్చు. ఏమైనా ఆనాటి సార్వత్రిక ఆమోటదాన్ని అంగీకరిస్త నిష్ఠావంతుడైన జైనకవి 'రన్న' కూడా గుండమబ్బె కార్యాన్ని 'మహాసతీసముచితాచార'మని 'శుభచరితద మరణం' అని పేర్కొన్నాడు. గుండమబ్బె 'సహగమనం' అత్తిమబ్బె మీద గాఢ ప్రభావాన్ని చపింది. ఆమె ఆ సంకట సమయంలో ఎంతో సంయమనం చూపింది. చెల్లెలు 'దహనార్చి'లో పడి తనువును వీడితే, తాను కఠినమైన వ్రతాచరణ చేసి దేహాన్ని మనసును జ్వలింపచేసుకుంది.

అత్తిమబ్బె వైధవ్యాన్ని శాపంగా భావించని ధీరమహిళ. ఆమె తనకు సంభవించిన పతీ వియోగాన్ని, సమజగతమైన ప్రయోజనాలకు ఉపయోగించదలచింది. సన్యాసినిగా విరక్తి చెందక లౌకికమైన జీవితాన్ని అవలంబించి దానిని అర్థపూర్ణం కావించుకుంది. పతితోపాటు సహగమనం చేసి 'సతి'గా పేరుపొందే స్వార్థం కంటె ఆంతరంగిక, బహిరంగ జీవితాలను సార్థకం చేసుకోవాలన్న నిశ్చయనికి వచ్చింది. కుటుంబ యోగక్షేమన్ని వహించడం ప్రధాన బాధ్యతగా భావించింది. సహజమైన ఆపేక్షతో జైన ధర్మాన్ని, సాహిత్య ప్రచారాన్ని కావించాలని నిశ్చయించింది. కుమరుడు 'అణ్ణిగ దేవుడి'ని 'పడువణ' తైల 'కర్పరవర్ష' బిరుదాంకితునిగా తీర్చిదిద్దింది. వీరమాతగా ప్రథమ కర్తవ్యాన్ని సఫలం కావించుకుంది.

అత్తిమబ్బె 'ఆంధ్రదేశంలో పుట్టిన కన్నడ వ్మాయ ప్రసార భారతి'. అత్తిమబ్బె కన్నడ సాహిత్య ప్రచారం కావించిన ప్రథమ మహిళ. ఆమె మొట్టమొదటి కావ్య సంపాదకురాలు. కావ్య ప్రకాశకురాలు. తన పూర్వీకుల కాలంలో 'పొన్న' కవి రాసిన 'శాంతినాథపురాణం' లుప్తమౌతున్నప్పుడు, ఆమె ఆ కావ్యానికి వేయి వ్రాతప్రతులను తయరు కావించింది. విస్మృతమౌతున్న కావ్యాన్ని పునరుద్ధరించాలనే మహదాశయంతో పాటు, తాళపత్రాల మీద వేయి ప్రతులను రాయించడం ఎంతో కష్టమూ శ్రమ ఖర్చులతో కూడుకున్న పని. ఆమె ఇదివరకెవ్వరు కనీసం తలపెట్టని పనికి పూనుకుని పూర్తి కావించింది. ఆ ప్రతులను ఉచితంగా పంచి ఇచ్చింది. ఆ విధంగా వ్మాయ ప్రసారణమే కాదు, వేయిమంది లేఖకులకు పనిని కల్పించి వారికి ఉపాధి నిచ్చింది.

అత్తిమబ్బె కన్నడ కవిత్రయం, రత్నత్రయం అని ప్రసిద్ధిని పొందిన ముగ్గురు కవులలో ఒకడు. కవి చక్రవర్తి అయిన 'రన్న' కవికి ఆశ్రయమిచ్చి, మహిళా మకుటాయవనమైన ఘనత వహించింది. ఆ కవికి పోషకురాలు మాత్రమే కాక ఆతని చేత 'అజితపురాణం' కావ్యాన్ని రాయించింది. రన్నకవి తానింతకు మునుపు రాసిన 'గదాయుద్ధం'లో మహాభారత కథను రాశాడు. అజితపురాణంలో జైన తీర్థంకరుడు 'అజితనాథుని' చరిత్రను ప్రధాన విషయంగా గ్రహించాడు. ప్రధాన కథతో బాటు తనకు ఆశ్రయ దాతయైన 'అత్తిమబ్బె' వ్యక్తిత్వ నిరపణాన్ని అత్యంత శ్రద్ధతో

## గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాలను సందర్శించిన వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ.



**వికారాబాద్ జిల్లా, జూన్ 9 జనం సాక్షి :**

జిల్లాలో విశ్వ భారతి డిగ్రీ కళాశాల, గౌతమి జూనియర్ కళాశాల, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సీయల్ స్కూల్ కొత్త గడి ల నందు ఏర్పాటు చేసిన గ్రూప్ -1 ప్రిలిమినరి పరీక్ష కేంద్రాలను వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ ఆదివారం సందర్శించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్ - 1 పరీక్షల నిర్వహణ కోసం ఉదయం అధికారుల ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూం ఓపెన్ చేసి పరీక్ష పేపర్లను పరీక్ష కేంద్రాలకు తరలించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలలో లో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, పరీక్షలను ప్రశాంత వాతావరణము లో సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ తో పాటు ఆర్ డి ఓ వాసు చంద్ర, ఎ ఓ అమరేందర్ సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## ఆస్పత్రిలో చేరిన బ్రిటన్ రాజు చార్లెస్..

**లండన్, జూన్ 09(జనం సాక్షి):**

బ్రిటన్ రాజు చార్లెస్-3 (75) అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో ఆయన మరోమారు లండన్‌లోని ఓ ఆస్పత్రిలో చేరారు. క్యాన్సర్ వ్యాధికి సంబంధించి చికిత్స తీసుకుంటున్నారు. అంతకుముందు కింగ్ చార్లెస్ ఓ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఆ సందర్భంగా చార్లెస్ భార్య క్వీన్ కెమిల్లా కంట నీరు పెట్టుకున్నారు. వైద్యబృందం నుంచి సలహా తీసుకున్న తర్వాతనే చార్లెస్ ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. వైద్యుల సలహా మేరకు ఆయన తన ప్రసంగం నిడివిని 45 నిమిషాలకు తగ్గించుకున్నారు. బ్రిటన్ కింగ్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారని బకింగ్‌హామ్ ప్యాలెస్ గత ఫిబ్రవరిలో వెల్లడించింది. ఆయన ప్రోస్టేట్ క్యాన్సర్‌కు చికిత్స పొందుతున్నారు.

# ప్రశాంతంగా గ్రూప్-1 పరీక్షలు

**మొయినాబాద్,జూన్ 09(జనం సాక్షి):**

మండల పరిధిలోని ఆయా ఉన్నత విద్య కేంద్రాలలో గ్రూప్-1 పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది ఎవరికి ఇబ్బందులు కాకుండా వాహనాలను ఎప్పటికప్పుడు పార్కింగ్కు పంపడంతో జాతీయ రహదారి హైదరాబాద్-బీజాపూర్ అజీజ్నగర్ చౌరస్తా, అమ్డాపూర్ చౌరస్తా, జేబీఐటీల వద్ద ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు నెలకొనలేదు. మొయినాబాద్ మండలంలో తొమ్మిది గ్రూప్-1 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. చేవెళ్ల ఏసీపీ కిషన్, మొయినాబాద్ సిఐ పవన్కుమార్రెడ్డిలు తమ సిబ్బందితో కలిసి ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రతలను నిర్వహించారు. మండల పరిధిలోని ఆయా తొమ్మిది కేంద్రాలలో 5921 మంది అభ్యర్థులకు గాను 3888 మంది అభ్యర్థులు హాజరైయ్యారు. మొత్తం 65.58 శాతం పరీక్షకు అభ్యర్థులు హాజరైనట్లు మండల తహసీల్దార్ గౌతమ్కుమార్ తెలిపారు. ఈ గ్రూప్-1 పరీక్షలు మొయినాబాద్ మండలంలో తొమ్మిది విద్యా సంస్థల్లో జరుగుతుండగా అమ్డాపూర్ చౌరస్తాలోని జేబీ ఐఈటీ ఇంజనీరింగ్ కళాశాలలో గల రెండు కేంద్రాలను రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతీమసింగ్ , మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్కుమార్తో కలిసి సందర్శించి పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఉన్న వివరాలను



ఆమె అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాలలో ఈసారి ప్రతి అభ్యర్థి యొక్కబయోమెట్రిక్ వివరాలు నమోదు చేసినట్లు వివరించారు. అదనపు కలెక్టర్ రావడంతో రిజనల్ కోఆర్డినేటర్ రాంమోహ్మన్తో పాటు చేవెళ్ల ఏసీపీ కిషన్, మొయినాబాద్ సిఐ పవన్కుమార్లు సందర్శించారు. ఈ గ్రూప్-1 పరీక్షలు మండలంలో ప్రశాంతంగా జరిగాయి.

## గురుకుల డిగ్రీ కాలేజీల
# ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

**హైదరాబాద్, జూన్ 9 జనం సాక్షి :**



బీసీ వెల్ఫేర్ 30, సోషల్ వెల్ఫేర్ 26, ట్రైబల్ వెల్ఫేర్ లో 21 డిగ్రీ కాలేజీల్లో 20340 సీట్లు ఈనెల 5వ తేదీ నుంచి 13వ తేదీ వరకు రిపోర్ట్ చేయాలి టిజిఆర్డిసి సెట్ - 2024 కన్వీనర్ బడుగు సైదులు, ఐఎఫ్ఎస్ రాష్ట్రంలోని బీసీ వెల్ఫేర్ , సోషల్ వెల్ఫేర్ , ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల డిగ్రీ కాలేజీల్లో సీట్ల భర్తీ కోసం ఏప్రిల్ 28న నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాలు, సీట్ల కేటాయింపు వివరాలు https://tgrdccet.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని టిజిఆర్‌డిసిసెట్ - 2024 కన్వీనర్ బడుగు సైదులు, ఐఎఫ్ఎస్ తెలిపారు. ప్రవేశ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా సీట్లు కేటాయించబడిన విద్యార్థులు ఈనెల 5వ తేదీ నుంచి 13వ తేదీ వరకు సంబంధిత కాలేజీల్లో తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో రిపోర్ట్ చేయాలని ఆయన సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 బీసీ గురుకుల డిగ్రీ కాలేజీలు ఉండగా ఇందులో అమ్మాయిల కోసం 15, అబ్బాయిల కోసం 15 కాలేజీలు అందుబాటులో ఉన్నాయని , 9220 సీట్లను భర్తీ చేస్తామన్నారు. అదే విధంగా 26 ఉమెన్ సోషల్ వెల్ఫేర్ గురుకుల డిగ్రీ కాలేజీల్లో 7080 సీట్లు, 21 ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల డిగ్రీ కాలేజీల్లో (15 ఉమెన్, 6 మెన్ కాలేజీలు) 4040 సీట్లు భర్తీ చేస్తామన్నారు. బీసీ డిగ్రీ కాలేజీల్లో రెగ్యులర్ కోర్సులతో పాటు మెషిన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, క్లౌడ్ టెక్నాలజీ, న్యూట్రిషన్ ఫుడ్ టెక్నాలజీ, ఫ్యాషన్ టెక్నాలజీ, టెక్స్ టైల్ టెక్నాలజీ, బీబీఏ, బీకాం కంప్యూటర్స్, ఎంపీసీఎస్, ఎంఎస్సీ ఎస్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, మరిన్ని వివరాలకు https://tgrdccet.cgg.gov.in వెబ్ సైట్ సంప్రదించాలని సైదులు సూచించారు.

## రైల్లో రెండు ముక్కలుగా నరికిన మహిళ మృతదేహం

**భోపాల్, జూన్ 9(జనంసాక్షి) :** రైలులో వదిలేసిన రెండు బ్యాగుల్లో రెండు ముక్కలుగా నరికిన మహిళ మృతదేహాన్ని క్లీనింగ్ సిబ్బంది గుర్తించారు. దీని గురించి రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఈ సంఘటన జరిగింది. అంబేద్కర్ నగర్-ఇండోర్ ప్యాసింజర్ రైలు శనివారం రాత్రి ఇండోర్ రైల్వే స్టేషన్‌కు చేరుకుంది. ప్రయాణికులంతా దిగిన తర్వాత ఆ రైలును యార్డ్‌కు తరలించారు. అక్కడ క్లీనింగ్ సిబ్బంది రైలు బోగీలను శుభ్రం చేస్తుండగా వదిలేసిన ట్రాలీ బ్యాగ్, ఒక ప్లాస్టిక్ బ్యాగ్ కనిపించాయి. వాటిని తెరిచి చూడగా రెండు ముక్కలుగా నరికిన మహిళ మృతదేహం వాటిల్లో ఉన్నాయి. కాళ్లు, చేతులు మాయమయ్యాయి. కాగా, క్లీనింగ్ సిబ్బంది దీని గురించి రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో రెండు ముక్కలుగా నరికి రెండు బ్యాగుల్లో కుక్కిన మహిళ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. తల నుంచి నడుం వరకు ట్రాలీ బ్యాగులో, కింది భాగం ప్లాస్టిక్ బ్యాగులో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. రెండు చేతులు, రెండు కాళ్లు మిస్ అయ్యాయని చెప్పారు.

మరోవైపు 20-25 ఏళ్ల మధ్య వయసున్న మహిళను హత్య చేసి మృతదేహాన్ని ముక్కలుగా నరికి బ్యాగుల్లో కుక్కి రైలులో వదిలేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బీసీ కులాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

**హైదరాబాద్, జూన్ 9 జనం సాక్షి :** బీసీ కులాల ప్రయోజనాలకు కృషి చేస్తున్నానని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్ అన్నారు. అన్ని బీసీ కులాలు సంఘటితంగా వ్యవహరిస్తూ తమ హక్కులను కాపాడుకోవాలని సూచించారు. బీసీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని



చెప్పారు. బౌద్ధనగర్‌లో గంగపుత్ర స్థానిక సంఘం నూతన భవనాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని వెనుకబడిన కులాలకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ వారిని తమ వంతు ప్రోత్సహిస్తున్నామని వివరించారు. ప్రభుత్వపరంగా, వ్యక్తిగతంగా తాము బీసీల హక్కుల సాధనకు సహకరిస్తామని స్పష్టం చేశారు. స్థానిక కార్పొరేటర్ కంది శైలజ మాట్లాడుతూ సంఘం నూతన భవన నిర్మాణానికి పద్మారావు కూడా వ్యక్తిగతంగా తన వంతు విరాళం అందించారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, గంగపుత్ర సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వివిహెచ్ఎస్ పాఠశాల భూమి కబ్జాకు గురి

**కబ్జాకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలి.**

**జిల్లా జన సత్తా సంక్షేమ సంస్థ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ సూరజ్ సింగ్ ఠాకూర్.**



**తాండూరు జూన్ 9(జనంసాక్షి) :** పట్టణంలోని వివి హెచ్ ఎస్ హై స్కూల్ ఆటస్థలము భూమి కబ్జాకు గురి అయిందని కబ్జాకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా జన సత్తా సంక్షేమ సంస్థ అధ్యక్షుడు,మాజీ కౌన్సిలర్ సూరజ్ సింగ్ ఠాకూర్. పేర్కొన్నారు. ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని సర్వేనెంబర్ 111 లో నిర్మించిన వివిహెచ్ఎస్ హైస్కూల్ పాఠశాల ఆటస్థలంపై కొందరి వ్యక్తులు కాజే సేందుకు ప్రయత్నం చేస్తున్నారని, దానిని ఎలాగైనా స్వాహా చేసి నాయకుల సహకారంతో విక్రహించేందుకు సిద్ధమయ్యారని తెలిపారు. కోర్టులో కొనసాగుతున్న ఈ భూమి వ్యవహారంలో కొందరు నాయకులు జోక్యం చేసుకోవడం తగదన్నారు. విద్యార్థుల భవిష్యత్తును పాడు చేయరాదని పేర్కొన్నారు. ఈ భూమిని కబ్జాకు పాల్పడుతున్న వారిపై కోర్టుదిక్కర కింద కేసులు నమోదు చేసి అట్టి భూమిని ప్రభుత్వానికి అప్పజెప్పాలని రెవెన్యూ పోలీసు, అధికారులను సురజ్ సింగ్ ఠాకూర్ కోరారు.

## నుజ్జునుజ్జయిన కారులో బాలుడు

### రెండు గంటల పాటు నరకయాతన



**సంగారెడ్డి :** జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కంది దగ్గర జాతీయ రహదారిపై వెళ్తున్న ఓ కారును రెండు లారీలు ఢీకొట్టడంతో నుజ్జునుజ్జయ్యింది. ఈ ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మరణించగా.. ఒక బాలుడు మాత్రం కారులోనే ఇరుక్కుపోయి దాదాపు రెండు గంటల పాటు నరకయాతన అనుభవించాడు. కారు ముందు భాగంలో కాళ్లు ఇరుక్కుపోయి విలవిల్లాడుతున్న బాలుడిని చూసిన స్థానికులు అతన్ని రక్షించేందుకు చాలాసేపు శ్రమించారు. ఒకవైపు ధైర్యం చెబుతూనే.. జేసీబీ, గునపాల సాయంతో అతి కష్టం మీద బాలుడిని సురక్షితంగా బయటకు తీశారు. అనంతరం చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు.

# పనులలో రాజీ పడొద్దు

- రింగ్ రోడ్డు పనులకు త్వరలో పరిష్కరిస్తాం
- ఎక్కడ కూడా లోఓల్టేజి సమస్య ఉండొద్దు
- త్వరలో రేషన్ కార్డుల జారీ..రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ
- రోడ్లు, భవనాలు, పంచాయతీ రాజ్, విద్యుత్ శాఖ అధికారులతో పనులపై సమీక్ష నిర్వహణ
- రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి





**హుజూర్ నగర్, జూన్ 9 (జనంసాక్షి):**
కోదాడ, హుజూర్ నగర్ నియోజక వర్గాల్లో చేపట్టబోయే పనుల్లో ఎక్కడకూడా రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం హుజూర్ నగర్ మంత్రి క్యాంప్ కార్యాలయంలో కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతిరెడ్డి తో కలసి రోడ్లు, భవనాలు, పంచాయతీ రాజ్, విద్యుత్ శాఖ అధికారులతో రెండు నియోజక వర్గాల్లో చేపట్టే పనులు, జరుగుతున్న పనులు అలాగే కొత్త పనుల ప్రతిపాదనపై శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్ శాఖ ద్వారా 85 పనులకు రెండు నియోజకవర్గాలలో కొత్త పనులు, రెన్యూవల్ పనులకు రూ. 124.65 కోట్లు నిధులు చేయడం జరిగిందని అన్నారు. నియోజక వర్గాల్లో త్వరలో చేపట్టే పి.ఆర్. పనుల్లో ఎక్కడకూడా రాజీ నాణ్యత ప్రమాణాలతో ఉండాలని నిర్దేశించిన సమయానికి పనులు అందించాలని సూచించారు. అదేవిదంగా ఆర్ అండ్ బి శాఖ ద్వారా హుజూర్ నగర్ నియోజక వర్గంలో 35 రహదారుల నిర్మాణం కొరకు రూ. 267 కోట్లు అలాగే కోదాడ నియోజక వర్గంలో 7 పనులకు రూ. 156 కోట్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. విద్యుత్ శాఖ ద్వారా రెండు నియోజక వర్గాల్లో రెండు పవర్ ట్రాన్సఫరాల ఏర్పాటుకు రూ.15 కోట్లు అలాగే రెండు సబ్ స్టేషనల్ ఏర్పాటుకు 5 కోట్లు మంజూరు చేశామని అన్నారు. అదేవిదంగా ఆదనవు ట్రాన్సఫరాల ఏర్పాటుకు రూ. 1.8 కోట్లు అలాగే విద్యుత్ కెపాసిటీ పెంచుటకు రూ. 1.7 కోట్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. ఈ ప్రాంతంలో ఎక్కడ కూడా లోఓల్టేజి సమస్య ఉత్పన్నం కాకుండా చూడాలని సూచించారు. అలాగే 133 కె.వి ఇంటర్ లింకింగ్ లైన్ కొరకు రూ. 1.92 కోట్లు మంజూరు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. రైతులకు, గృహాలకు నాణ్యమైన విద్యుత్ నిరంతరం అందించాలని , ప్రజలకు. అందుబాటులో ఉండాలని సూచించారు. మెల్లచేరువు రామాపురం,కోదాడ లో షాదీఖాన స్థల పరిశీలన చేయనున్నట్లు అలాగే స్థానికంగా రింగ్ రోడ్డు పనుల కేసు పతిష్కరించే విదంగా చర్యలు తీసుకుంటామని , టౌన్ హాల్ ను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతామని మంత్రి పేర్కొన్నారు. కోదాడ నియోజక వర్గంలో గల మునగాల కొక్కిరేని బిడ్జిని త్వరలో శాసన సభ్యురాలుతో కలసి పతిశీలిస్తామని మంత్రి పేర్కొన్నారు. నియోజక వర్గాల్లో చేపట్టిన రెండు పథకాల గదుల ఇండ్ల వివరాలు అందచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విదంగా కోదాడ, హుజూర్ నగర్ లో వసతి గృహాలకు నిధులు మంజూరు చేయడం త్వరలో పనులు చేపట్టనున్నట్లు అలాగే సన్న ధాన్యానికి రూ. 500 బోనస్ అందించ నున్నట్లు మంత్రి తెలిపారు. తదుపరి రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన హౌసింగ్ పనుల పురోగతిని పరిశీలన చేసి అధికారులకు దిశానిర్దేశం చేశారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని అలాగే రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ చేపట్టనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్.సి రాజేశ్వర రెడ్డి, ఈ ఈ భాస్కర్ రావు, డి.ఈ రమేష్, విద్యుత్ శాఖ ఎస్.ఈ పాల్ రాజ్, డి. ఈ వెంకట కృష్ణ, పి.ఆర్. ఎస్.సి రామకృష్ణ, ఈ.ఈ వెంకటయ్య ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## శివారెడ్డి గూడెంలో మసీదును ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, జూన్ 09 (జనంసాక్షి):**
భూదాన్ పోచంపల్లి మండలం, శివారెడ్డి గూడెం గ్రామంలో నూతనంగా మస్జిద్ -ఎ- ఖాజా-బేగం మసీదును నిర్మించారు. మసీదు నిర్మాణానికి మహమ్మద్ ఆరిఫ్, ఆసిఫ్, మహమ్మద్ అష్రాఫ్, మహమ్మద్ జావిద్ లు 45 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. నూతన మసీదును భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదివారం రోజున ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుందని, అల్లా దయతో దేవుని పట్ల ప్రతి ఒక్కరూ భక్తి భావంతో ప్రతిరోజు నమాజ్ చేయడం వల్ల మనలోని చెడు ఆలోచనలు తొలిగిపోతాయన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఉండి ఐక్యతతో గ్రామాభివృద్ధిలో కూడా పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, డీసీసీ ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మర్రి నరసింహారెడ్డి, జిల్లా నాయకులు ఉప్పునూతల వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు కాసుల అంజయ్య, మసీద్ కమిటీ సభ్యులు సయ్యద్ జమాల్, సయ్యద్ మాదర్, సయ్యద్ కరీం, షేక్ రసూల్, సయ్యద్ మిరాన్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మేకల రామకృష్ణారెడ్డి, చిలకల సంతోష్ యాదవ్, ఉపాధ్యక్షులు ఏనుగు లింగారెడ్డి, మహిళా నాయకురాలు సరసాని కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాలలో రేస్ ప్రభంజనం..





**కోదాడ,జూన్ 9, (జనం సాక్షి):**
జాతీయస్థాయిలో ఇంజనీరింగ్ కోర్సుల ప్రవేశాల కొరకై జరిగిన జేఈఈ అడ్వాన్స్డ ఎంట్రన్స్ ఫలితాలు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆదివారం ప్రకటించింది. ఈ ఫలితాలలో కోదాడ రేస్ ఐఐటీ మెడికల్ అకాడమీ విద్యార్థులు ర్యాంకుల పరంగా ప్రభంజనం సృష్టించారు. కళాశాలకు చెందిన సిహెచ్. రోహాన్1160, ఎం. వెంకటేష్ 1172, కె. జాషువా స్టాలిన్ 2016, బి. వీరేందర్1340, సిహెచ్ .రమ్య 2595, డి. ఈశ్వర్ 2997,జి. హర్షిని 4145, ఆర్. శ్రీ నిత్య 8975, ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా అకాడమీ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి మాట్లాడుతూ మూడు జిల్లాల స్థాయిలో కార్పొరేట్ విద్యను అందిస్తూ ఎందరో విద్యార్థులను గత ఎనిమిది సంవత్సరాల నుండి రేస్ అకాడమీ నుండి ఐఐటి, ఎన్ఐటి, కళాశాలలో ఎందరో విద్యార్థులు సీట్లు పొందే విధంగా విద్యనందిస్తూ మొన్న ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ఈఎ పి సెట్ ఫలితాలలో కూడా రేస్ అకాడమీ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను, అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించారు.



## పశాంతంగా గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష

### కలెక్టర్ వి.పి. గౌతమ్

**ఖమ్మం, జూన్ 9, (జనం సాక్షి):**
తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్రంలో గ్రూప్ -1 పరీక్ష నిర్వహిస్తున్న పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఆర్జెసి కళాశాల, క్రియేటివ్ హైస్కూల్, మౌంట్ ఫోర్ట్ హైస్కూల్, సెయింట్ జోసఫ్ హై స్కూల్, కృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్, హార్వేస్ట్ హై స్కూల్, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల కళాశాలలను కలెక్టర్ సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరీక్షా సెంటర్ లో హాజరైన అభ్యర్థుల బయో మెట్రిక్ హాజరు వివరాలను అడిగి తెలుసుకొని, అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్షా రాసే విధంగా, సమయం తెలిసే విధంగా ప్రతి అరగంట సమయానికి బెల్, చివరి 30 నిమిషాలు ఉన్నప్పుడు అలారం బెల్ మోగే విధంగా చూడాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 52 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన గ్రూప్ -1 పరీక్షకు మొత్తం 18,403 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, 13,855 మంది విద్యార్థులు హాజరు కాగా, 75.28 శాతం హాజరు నమోదు అయినట్లు, మిగిలిన 4,548 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు. పరీక్ష ముగిసిన పరీక్ష అనంతరం జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ పర్యవేక్షణలో హైదరాబాదు నుండి వచ్చిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జెఎన్టి ప్రొఫెసర్ డాక్టర్ ఆర్ దుర్గా రావు, ప్రవీణ్ కుమార్, విజయ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్ బాబు, ఎస్బిఐటి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జి. రాజ్ కుమార్ అధికారులకు సంబంధిత పరీక్షా మెటీరియల్ ను అందించారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-1 ప్రిలిమినరీ ఎగ్జామ్

- అన్ని కేంద్రాల్లో పటిష్ట భద్రత
- పరీక్షకు హాజరైన 7734 మంది అభ్యర్థులు
- జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.ఆదివారం గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షా నిర్వహణ నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని ప్రతిభ జూనియర్ కళాశాల, శ్రీనిధి జూనియర్ కళాశాలను సందర్శించారు.పరీక్ష కేంద్రాల్లో బయోమెట్రిక్,అభ్యర్థుల హాజరు శాతం, పరీక్షల నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్ - 1 ప్రిలిమినరీ పరీక్షా నేపథ్యంలో సూర్యాపేట పట్టణంలో 32 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.పరీక్షా కేంద్రాల్లో ఎక్కడ కూడా అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టామని అన్నారు. జిల్లాలో 9725 మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోగా పరీక్షలకు 7734 మంది హాజరు కాగా, 1991 మంది గైర్హాజయ్యారని అన్నారు. 79.53 శాతం హాజరు శాతం నమోదైనట్లు తెలిపారు.అంధులకు ప్రత్యేక గదులు, దివ్యాంగులకు కింద ఫ్లోర్ లలో సదుపాయం కల్పించడం జరిగిందన్నారు.సూర్యాపేట నందు పరీక్షల నేపథ్యంలో ఉదయం పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా హుజూర్ నగర్, కోదాడ, తుంగతుర్తి, తిరుమల గిరి నుండి ఆర్టీసీ బస్సుల సదుపాయం కల్పించామని, ఖమ్మం, నల్గొండ, మిర్యాలగూడెం, జనగాం నుండి కూడా సూర్యాపేటకు అభ్యర్థులు చేరుకునేలా బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.అంతకు ముందు కలెక్టరేట్ లో స్ట్రాంగ్ రూమ్ నుండి రూట్ల వారీగా ప్రశ్నాపత్రాల పంపిణీ ప్రక్రియను అదనపు కలెక్టర్ సిహెచ్. ప్రియాంక, ఏఎస్పీ నాగేశ్వర రావుతో కలసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత, జడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష, రీజినల్ కో ఆర్డినేటర్ డాక్టర్ వెంకటేశులు, జిల్లా అధికారులు, సెక్టార్ అధికారులు,చీఫ్ సూపరింటెం డెంట్లు,అబ్జర్వర్లు, పోలీస్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రితో ముఖాముఖికి మర్లపాడు విద్యార్థిని జయశ్రీ..



**మధిర ఆర్.సి జూన్ 09 (జనంసాక్షి) :**
ఈ సంవత్సరం జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులను వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతిభా పురస్కారాలతో సన్మానించడానికి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన డానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్లపాడు విద్యార్థిని కుమారి వడ్డేరపు జయశ్రీ కి ఆహ్వానం అందింది. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో ఈ నెల 8వ తారీఖు న పరిచయ కార్యక్రమం, కెరీర్, వ్యక్తిత్వ వికాసంలపై తరగతులు9వ తేదీన న హైదరాబాదులోని ప్రముఖ పరిపాలన పర్యాటక ప్రాంతాలు, జాతీయ పోలీస్ అకాడమీ, అసెంబ్లీ సచివాలయం, ట్యాంక్ బండ్, హైటెక్ సిటీ వంటివి సందర్శించడం 10వతారీఖు న హరిహర కళాభవన్లో విద్యా దాతలు, ప్రభుత్వ పాఠశాలల్లో బలోపేతానికి కృషి చేసిన వారిని అభినందించడం మరియు మధ్యాహ్నం రవీంద్రభారతిలో గౌరవ ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిచే విద్యార్థులకు, ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేక సన్మాన కార్యక్రమం, ముఖాముఖి మరియు వివిధ రంగాలలో నిష్ణాతులైన వారిచే ఏర్పాటు చేశారు. దీనిలో హాజరయ్యేందుకు వందేమాతరం ఫౌండేషన్ మరియు జిల్లా విద్యాశాఖ నుంచి ప్రత్యేక ఆహ్వానం అందిన మీదట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల - మర్లపాడు (సిద్ధినేనిగూడెం) నుంచి వడ్డేరపు జయశ్రీ, నాన్న నాగార్జున ప్రధానో పాధ్యాయులు శ్రీ భీమరాజు హాజరయ్యారు. ప్రభుత్వ పాఠశాలల బలుపేతానికి ప్రతిభగల విద్యార్థులను అభినందించడానికి వారికి భవిష్యత్తుపై అవగాహన పెంచడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ విధంగా ప్రోత్సహిస్తున్న వందేమాతరం ఫౌండేషన్ ను పలువురు అభినందిస్తున్నారు.

## యథావిధిగా ప్రజావాణి కార్యక్రమం

### అధికారులు తప్పక హాజరు కావాలి

### జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
నేటి నుండి జిల్లాలో ప్రజావాణి కార్యక్రమంను యథావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.పార్లమెంట్, శాసనమండలి ఎన్నికలు ముగియడంతో ఎన్నికల సంఘం ఎన్నికల కోడ్ ఎత్తివేయడం జరిగిందని అన్నారు.జిల్లాతో పాటు అన్ని మండలాల్లోని తహశీల్దార్ల కార్యాలయాల్లో సోమవారం నుండి ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా చేపట్టాలని, ఈ సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పక హాజరు కావాలని అన్నారు.

## జెఈఈ అడ్వాన్స్డ్ ఫలితాల్లో జయ విద్యార్థుల ప్రతిభ



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ఆదివారం వెలువడిన ప్రతిష్టాత్మక ఐఐటి జెఈఈ అడ్వాన్స్డ్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులను సాధించినట్లు జిల్లా కేంద్రంలోని జయ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆలిండియా స్థాయిలో కె.వెంకటేష్ 293వ ర్యాంక్, బి.హర్షిత 1070, బి.గోపి 1143, జి.చందన 1864, జి.సింధు 2717, ఎం. అక్షయ 2840, కె.సిద్ధార్థన్ 3067, పి.గౌతమ్ 3271, ఎం.హర్షిని 4047, వి.మహేష్ 5153, జి.అక్షయ 5421, జి.శశికుమార్ 5648, పి.కౌశిక్ 7092 ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు 14 మంది ఐఐటీ సీట్లు సాధించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను, ఈ ఫలితాల సాధన కృషిచేసిన అధ్యాపకులను అభినందించారు.విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ, అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.

# జూనియర్ కాలేజ్ ఏర్పాటు కలేనా

- తిరుమలగిరిలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ కోసం ఎదురుచూపులు..
- ఇంటర్ విద్యకు దూరమవుతున్న పేద విద్యార్థులు..
- డిమాండ్ ఉన్న.. అమలుకు నోచుకోని వైనం..




**తుంగతుర్తి జూన్ 9 (జనంసాక్షి) :**
తిరుమలగిరిలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రజల నుండి డిమాండ్ వస్తున్న ఎన్నికైన ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో పేద విద్యార్థులు ఇంటర్ విద్యకు దూరమవుతున్నారు. తిరుమలగిరిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రతిపాదనలు పంపిన ఇంతవరకు అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇదిగో వస్తుంది అదిగో వస్తుంది అంటూ కాలం వెళ్ళదీస్తున్నారే తప్ప ఈ ప్రాంత విద్యార్థులను పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంగా ఉండడంతో ఇక్కడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రైవేట్ ఐటిఐ కళాశాల. రెండు ప్రైవేటు డిగ్రీ కళాశాలలతో పాటు రెండు ప్రైవేటు జూనియర్ కళాశాలలు ఉన్నాయి. తిరుమలగిరి మండలాన్ని మున్సిపాలిటీగా ప్రకటించడంతో సమీప గ్రామాలన్నీ మున్సిపాలిటీ పరిధిలోకి చేరాయి అంతేగాక మండల ప్రజలు తమ అవసరాల నిమిత్తం నిత్యం తిరుమలగిరికి వస్తుండడంతో నిత్యం ప్రజలతో రద్దీగా ఉంటుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే తిరుమలగిరిలో వ్యవసాయ మార్కెట్ ఏర్పాటయింది అంతేకాక మండలం జనగాం సూర్యాపేట మెయిన్ రోడ్డు పై ఉండడంతో అర్వపల్లి నుండి నాగారం తిరుమలగిరి వరకు అటు తిరుమలగిరి నుండి జనగాం జిల్లా మొండ్రాయి. తో పాటు అడ్డగోడూరు మండలం వరకు దాదాపుగా 35 పైగా జిల్లా పరిషత్ పాఠశాలలు ఉన్నాయి. ఇందులో చదివే పేద విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడంతో ప్రైవేట్ వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు వాళ్లు చదవాలంటే మోత్కూర్ కు గాని జనగాం కు గాని లేక సూర్యాపేటకు వెళ్లి చదవాల్సి వస్తుంది. ఇన్ని వసతులు ఉన్న తిరుమలగిరి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఎన్నికల ముందు తిరుమలగిరిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీలు ఇస్తున్న అవి అమలుకు నోచుకోకపోవడంతో పదవ తరగతి చదివి పాసైన పేద విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలో చదవలేక ఇంటర్ విద్యకు దూరమయ్యే పరిస్థితి తిరుమలగిరి మండలంలో నెలకొంది. వ్యాపారపరంగా. జనాభాపరంగా విద్యాపరంగా ఏ విధంగా చూసినా నిత్యం రద్దీగా ఉండే తిరుమలగిరి ప్రాంతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని పలువురు విద్యావేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలను ప్రారంభించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వివరణ.. కృష్ణయ్య**



ఈ విషయంపై వివరణ కోరగా ఇప్పటికే తాము పలుమార్లు తిరుమలగిరిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఇంటర్మీడియట్ బోర్డ్ కు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. అధికారుల నుండి కళాశాల మంజూరు కాగానే నిర్వహణ కోసం ఏర్పాటు చేస్తామన్నారు.

# విపణి

## నలుగురు బందీలను రక్షించిన ఇజ్రాయెల్

### ఈ ప్రయత్నంలో భారీ పోరు

### 94 మంది మృతి!



జెరూసలెం:
గాజాలో పోరు రోజురోజుకూ తీవ్రస్థాయికి చేరుకుంటోంది. హమాస్ చెరలో చిక్కుకున్న బందీలను రక్షించడమే లక్ష్యంగా సెంట్రల్ గాజాలో ఇజ్రాయెల్ చేపట్టిన ఆపరేషన్‌లో భారీగా పాలస్తీనా పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారు.
అయితే శనివారం హమాస్ చెరలో ఉన్న నలుగురు బందీలను ఇజ్రాయెల్ సైన్యం రక్షించింది. రెండు వేర్వేరు ప్రదేశాల నుంచి వీరిని ప్రత్యేక దళాలు కాపాడాయని తెలిపింది. గతేడాది అక్టోబరు 7న ఇజ్రాయెల్ సరిహద్దు గ్రామాలపై దాడి చేసి 250 మందిని హమాస్ బందీలుగా పట్టుకున్న సంగతి తెలిసిందే. వీరిలో కొంతమందిని నవంబరులో జరిగిన కాల్పుల విరమణ సమయంలో విడిచిపెట్టింది. ఇంకా 120 మంది హమాస్ చెరలో ఉన్నారని ఇజ్రాయెల్ తెలిపింది. బందీలను రక్షించే ప్రయత్నంలో భాగంగా ఇజ్రాయెల్ దళాలు జరిపిన దాడుల్లో భారీగా పాలస్తీనియన్లు మృతి చెందారని ఏపీ వార్తా సంస్థ తెలిపింది. దేర్ అల్ బలాహ్‌లోని అల్-అక్సా ఆసుపత్రికి దాదాపు 94 మృత దేహాలు వచ్చాయని తెలిపింది. వంద మందికి గాయాలయ్యాయని పేర్కొంది.

## ప్రతిభావంతులకు పెద్ద పీట వేస్తున్న కంపెనీలు

దిల్లీ: దేశంలోని కార్పొరేట్ సంస్థలు, ప్రతిభావంతులైన ఉద్యోగులను అట్టేపెట్టుకునేందుకు పలు విధాలా ప్రయత్నిస్తున్నాయి. తమ ఉద్యోగులకు కొత్త తరహా ప్రయోజనాలు అందించేందుకు సిద్ధమవుతున్నారు.ప్రతిభావంతులకు మంచి వేతనంతో పాటు, వారు స్వయంగా అభివృద్ధి సాధించేందుకు మద్దతు ఇస్తున్నారు. సౌకర్యవంతమైన పని విధానాలు, ఉద్యోగుల తోబుట్టువులకూ ఆరోగ్య బీమా అందించడం, పెంపుడు జంతువుల సంరక్షణ వంటి ప్రయోజనాలను అందించడానికి కంపెనీలు ముందుకొస్తున్నాయి. రిస్క్ అడ్వైజరీ-బ్రోకింగ్ సంస్థ డబ్ల్యూటీడబ్ల్యూ నిర్వహించిన 2024 గ్లోబల్ బెనిఫిట్స్ యాటిట్యూడ్ సర్వేలో 76% మంది ఉద్యోగులు స్పందిస్తూ.. తాము పని చేస్తున్న సంస్థలో కొనసాగేందుకు మంచి ప్యాకేజీ కారణమని పేర్కొన్నారు. 2/3 వంతు ఉద్యోగులు తమ వేతన ప్యాకేజీ మారకపోయినా, ఉత్తమ ప్రయోజనాలను ఆశించి, ప్రస్తుత ఉద్యోగాన్ని వదిలేస్తున్నామని వివరించారు.

## ఎన్‌విడియా మార్కెట్ విలువ 3 లక్షల కోట్ల డాలర్లకు



ఈ ఘనత సాధించిన తొలి చిప్ తయారీ కంపెనీ ఇదే ప్రపంచ కుబేరుల్లో 13వ స్థానానికి సంస్థ అధిపతి కంప్యూటర్ చిప్ తయారీ కంపెనీ ఎన్‌విడియా మార్కెట్ విలువ 3 లక్షల కోట్ల డాలర్ల (సుమారు రూ.250 లక్షల కోట్ల)కు చేరింది. ఈ స్థాయికి చేరిన తొలి చిప్ తయారీ కంపెనీ ఇదే. దీంతో ఆ సంస్థ అధిపతి జెన్సెన్ హువాంగ్ ప్రపంచ కుబేరుల జాబితాలో పైపైకి వెళుతున్నారు. వ్యక్తిగత కంప్యూటర్ల తయారీ సంస్థ డెల్ కంప్యూటర్స్ సీఈఓ మైఖేల్ డెల్‌ను సంపద పరంగా హువాంగ్ అధిగమించి ప్రపంచ సంపన్నుల జాబితాలో 13వ ర్యాంకును సొంతం చేసుకున్నట్లు బ్లూమ్‌బర్గ్ బిలియ నీర్స్ ఇండెక్స్ వెల్లడించింది. హువాంగ్ సంపద ఏడాది కాలంలో 62 బిలియన్ డాలర్లకు పైగా పెరిగి 106.1 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.8.8 లక్షల కోట్ల)కు చేరింది. కృత్రిమ మేధకు అవసరమయ్యే చిప్‌లను ఎన్‌విడియా తయారు చేయడం ఇందుకు కారణం. మైఖేల్ డెల్ నికర సంపద 105.9 బిలియన్ డాలర్లుగా ఉంది.

## పాండియన్ నా వారసుడు కాదు: నవీన్

భువనేశ్వర్: ఇటీవలి ఎన్నికల్లో ఒడిశాలో బిజద ఓటమికి తన సహాయకుడైన వి.కె.పాండియన్‌ను విమర్శించడం దురదృష్టకరమని నవీన్ పట్నాయక్ పేర్కొన్నారు. ఎన్నికల్లో దిగ్భ్రాంతికరమైన ఫలితాలు వెలువడిన తర్వాత తొలిసారిగా ఆయన స్పందించారు.
'పాండియన్‌పై కొన్ని విమర్శలున్నాయి. అది దురదృష్టకరం. ఆయన నిజాయతీపరుడు. వేర్వేరు రంగాల్లో అద్భుతంగా పనిచేశారు. ఆయన నా వారసుడు కాదు. నా ఓటమిని సవినయంగా అంగీకరించాను. ఏ మార్గంలో వీలైతే ఆ మార్గంలో ఒడిశా ప్రజలకు సేవలందిస్తా' అని నవీన్ తెలిపారు.

## భారత సంతతి వ్యక్తిపై మస్క్ ప్రశంసలు



విద్యుత్ కార్ల తయారీ సంస్థ టెస్లా ఆటోపైలట్ బృందంలో భారత సంతతికి చెందిన అశోక్? ఎల్లుస్వామి ముఖ్య పాత్ర పోషించిన విషయం తెలిసిందే.ఆ టీమ్‌లో చేరిన మొదటి వ్యక్తి ఆయనే. కృత్రిమ మేధ, ఆటోపైలట్ సాఫ్ట్‌వేర్‌లో టెస్లా సాధించిన విజయంపై అశోక్, అతని బృందానికి మస్క్ కృతజ్ఞతలు తెలిపారు.టెస్లా సంస్థ అధినేత ఎలాన్ మస్క్‌ను కొనియాడుతూ అశోక్ ఎల్లుస్వామి "ఎక్స్" వేదికగా సుదీర్ఘ ట్వీట్ చేశారు. " టెస్లాలో ఏఐ, ఆటోపైలట్ విభాగంలో ఎలాన్ మస్క్ కీలక పాత్ర పోషించారు. ఈ ప్రయోగం మొదలుపెట్టే సమయంలో మస్క్ ఆలోచనలు ఆసాధ్యమని చాలా మంది అనుమానం వ్యక్తం చేశారు. అయినప్పటికీ ఆయన నమ్మకం ఉంచి బృందాన్ని ముందుకు నడిపించారు. 2014లో ఆటోపైలట్‌ను ఓ చిన్న కంప్యూటర్‌తో ప్రారంభించాం. అది కేవలం 384కేబీ మెమోరీ సామర్థ్యం ఉన్న చిన్న డెస్క్‌టాప్. లేన్ కీపింగ్, లేన్ ఛార్జింగ్.. వంటివి అమలు చేయాలని ఇంజినీరింగ్ బృందానికి మస్క్ సూచించినా ఎవరూ ఆయన మాటల్ని విశ్వసించలేదు. అయినా.. ఏమాత్రం విశ్వాసం కోల్పోకుండా తన లక్ష్యం దిశగా జట్టును నడిపించారు. అలా 2015లో మొట్టమొదటి ఆటోపైలట్ సిస్టమ్‌ను తీసుకొచ్చారు" అని ఆనాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. "ఎన్నో సవాళ్లను ఎదుర్కొని టెస్లాను అగ్రగామిగా నిలిపారు. మస్క్ దూరదృష్టి సాటిలేనిది. భవిష్యత్తులో పూర్తిగా ఆటోమేటిక్ కార్లు, హోమ్ రోబోట్స్ భాగమవుతాయి " అని అశోక్ ట్వీట్ చేశారు. దీనిపై టెస్లా అధినేత స్పందించారు. "టెస్లా ఏఐ, ఆటోపైలట్ బృందంలో మొదటి వ్యక్తిగా వచ్చారు. ప్రస్తుతం అన్ని ఏఐ, ఆటోపైలట్ సాఫ్ట్‌వేర్‌లకు నాయకత్వం వహించే స్థాయికి ఎదిగారు. ఈ బృంద సభ్యులు లేకుంటే టెస్లా కూడా సాధారణ కార్ల కంపెనీగా ఉండేదేమో" అని మస్క్ ప్రశంసించారు.

## విమానం టేకాఫ్ కాకముందే..

# మరో విమానం ల్యాండింగ్..!



వందల మంది ప్రయాణికులకు శనివారం ముంబయి విమానాశ్రయంలో పెనుప్రమాదం తప్పింది. ఓ ఇండిగో ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండ్ అవుతుండగా..
అదే రన్‌వేపై ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అవుతోంది. రెండింటికి మధ్య కొన్ని వందల మీటర్ల దూరమే ఉంది. ఈ ఘటనపై తక్షణమే స్పందించిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సిబ్బందిని విధుల నుంచి తప్పించింది.
ఈ వీడియో ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది. రెండు విమానాలు ఒకే రన్‌వేపై ప్రయాణిస్తున్నాయి. ఇండోర్ నుంచి వచ్చిన ఇండిగో విమానం ల్యాండ్ అవుతుండగా.. అదే సమయంలో ఎయిర్ ఇండియా విమానం తిరువనంతపురం వెళ్లేందుకు గాల్లోకి ఎగిరింది.
ఈ ఘటనపై ఇండిగో స్పందించింది. తమ పైలట్ ముంబయి ఎయిర్ పోర్టు ఏటీసీ సూచనలను తూచా తప్పకుండా పాటించాడని పేర్కొంది. "జూన్ 8వ తేదీన ఇండిగో 6ఈ6053 విమానానికి ఏటీసీ నుంచి ల్యాండింగ్ క్లియరెన్స్ లభించింది. మాకు ప్రయాణికుల భద్రతే ముఖ్యం. ప్రొసిజర్ ప్రకారం ఈ ఘటనపై మేం రిపోర్టు చేశాం" అని ఒక ప్రకటనలో వెల్లడించింది. మరో వైపు ఎయిర్ ఇండియా కూడా ఈ ఘటనపై ప్రకటన విడుదల చేసింది. "ఏఐ657 తిరువనంతపురం వెళ్లే విమానానికి ఏటీసీ నుంచి క్లియరెన్స్ వచ్చిన తర్వాతే బయల్దేరాం. ఈ క్రమంలో సూచనల ప్రకారం మా విమానం టేకాఫ్ అయింది. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు. అసలు అధికారులు ఎలా క్లియరెన్స్ ఇచ్చారనేది తెలియాల్సి ఉంది" అని తన ప్రకటనలో పేర్కొంది.


## శ్వేత సౌధాన్ని చుట్టుముట్టిన పాలస్తీనా మద్దతుదార్లు..!



అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం పరిసరాలు నిరసనలతో దద్దరిల్లాయి. గాజా-ఇజ్రాయెల్ యుద్ధం ముగించాలని, టెల్‌అవీవ్‌కు అగ్రరాజ్యం మద్దతు ఆపేయాలని ఈ ఆందోళన జరిగింది. దాదాపు 35,000 మంది నిరసనకారులు దీనిలో పాల్గొన్నారు. వీటిని ముందే ఊహించిన అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. నిరసనలకు సంబంధించిన వీడియోలు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. ఈ ఆందోళనల్లో పాల్గొన్న వారు చాలా మంది ఎర్రని వస్త్రాలు ధరించి.. ఫ్రీ పాలస్తీనా, ఇజ్రాయెల్‌కు అమెరికా సైనిక సాయం ఆపేయాలని నినాదాలు చేశారు.కొందరు ఆందోళనకారులు దాదాపు 2 మైళ్ల పొడవైన బ్యానర్‌ను శ్వేత సౌధం వద్ద ప్రదర్శించారు. ఆపరేషన్ రఫాలో ఇజ్రాయెల్ రెడ్‌లైన్ దాటడంపై నిరసనగా దీనిని ప్రదర్శించారు. యుద్ధం మొదలైన నాటి నుంచి రఫాలోనే పాలస్తీనా వాసులు తలదాచుకుంటున్న విషయం తెలిసిందే. పొగ వెదజల్లే వస్తువులను శ్వేత సౌధ ప్రాంగణంలోకి నిరసనకారులు విసిరేశారు. ఈ సమయంలో అధ్యక్షుడు జోబైడెన్, ఆయన సతీమణి జిల్ ఇంట్లో లేరు. ఫ్రాన్స్‌లో జరుగుతున్న డీడే స్మారక కార్యక్రమల్లో పాల్గొననున్నారు. మరోవైపు వాషింగ్టన్ డీసీ మెట్రో పోలీసులు, సీక్రెట్ సర్వీస్ విభాగం దీనిపై స్పందిస్తూ.. తాము ఒక్కరిని కూడా అరెస్టు చేయలేదని వెల్లడించారు. నేరుగా శ్వేత సౌధానికి వెళ్లే రహదారి సహా పలు మార్గాలను మూసివేశారు. అమెరికాలో గత నెలలో పాలస్తీనా అనుకూల ఆందోళనలు మొదలయ్యాయి. విద్యాసంస్థల్లో తీవ్ర స్థాయిలో ఇవి జరుగుతున్నాయి. ఈ ఆందోళనల దెబ్బకు వంతెనలు, వైట్‌హౌస్‌కు దారి తీసే రోడ్లను మూసేసి పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు.

## ఒడిశా సీఎం అభ్యర్థిపై ఉత్కంఠ..

# తెరపైకి సురేశ్ పుజారి!



ఒడిశాలో తొలిసారి ప్రభుత్వ ఏర్పాటుకు భాజపా సిద్ధమవుతోంది. తొలుత జూన్ 10న ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని భావించినప్పటికీ..
దానిని 12కు వాయిదా వేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బిజీ షెడ్యూల్ కారణంగా తాజా మార్పు చోటు చేసుకుందని భాజపా నేతలు జతిన్ మొహంతి, విజయ్‌పాల్ సింగ్ వెల్లడించారు. ప్రధానిగా మూడోసారి ప్రమాణ స్వీకారం చేయడం, మరుసటి రోజు నూతన ఎంపీలతో మోదీ భేటీ కానుండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. వీటితోపాటు భాజపా శాసనసభా పక్ష సమావేశం కూడా జూన్ 11న జరగనుంది. ఈ క్రమంలోనే ఒడిశా కొత్త సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమం వాయిదా పడింది.

**తెరపైకి పుజారి..**
ఒడిశా కొత్త ముఖ్యమంత్రి ఎవరనే విషయంపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. సీనియర్ భాజపా నేత, కొత్తగా ఎమ్మెల్యేగా ఎన్నికైన సురేశ్ పుజారీ పేరు తెరపైకి వచ్చింది. తాజాగా ఆయన దిల్లీ బయలుదేరి వెళ్లారు. దీంతో ముఖ్యమంత్రి ఆశావహుల జాబితాలో పుజారి పేరు కూడా ఉందనే ఊహాగానాలు మొదలయ్యాయి. 2019 ఎన్నికల్లో బార్‌గఢ్ లోక్‌సభ స్థానం నుంచి గెలుపొందారు. తాజాగా అసెంబ్లీ ఎన్నికల్లో బ్రజారాజ్‌నగర్ అసెంబ్లీ స్థానం నుంచి విజయం సాధించారు. అయితే, సీఎం ఎవరనే అంశంపై భాజపా అధిష్ఠానం మాత్రం ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. దీనిపై ఉత్కంఠ వీడాలంటే మరో రెండు రోజులు ఆగాల్సిందేనని ఆ రాష్ట్ర భాజపా అధ్యక్షుడు మన్మోహన్ సమాల్ శనివారం పేర్కొన్నారు. దీనిపై భాజపా పార్లమెంటరీ బోర్డు తుది నిర్ణయం తీసుకుంటుందన్నారు.

ఇదిలా ఉంటే, రెండున్నర దశాబ్దాలపాటు రాష్ట్రాన్ని పాలించిన బిజూ జనతాదళ్.. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలయ్యింది. మొత్తం 147 అసెంబ్లీ స్థానాలకు గాను భాజపా 78 చోట్ల గెలిచింది. ముఖ్యమంత్రి అభ్యర్థి పేరును చెప్పకుండానే ఎన్నికల్లో ముమ్మర ప్రచారం చేసిన కాషాయ పార్టీ.. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సీట్లను కైవసం చేసుకుంది.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 4.45 | ₹ 4.47 |

## బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹65,700 (22 క్యారెట్లు) | ₹71,670 (24 క్యారెట్లు) |
|---|---|

చెన్నై

| ₹66,500 (22 క్యారెట్లు) | ₹72,550 (24 క్యారెట్లు) |
|---|---|

## వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్
₹ 96,000

## అన్నా యూనివర్సిటీ అటల్ ఇంక్యుబేషన్ సెంటర్‌తో ఆంధ్రా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఒప్పందం

చెన్నై: అన్నా యూనివర్సిటీ ఇంక్యుబేషన్ ఫౌండేషన్‌లోని అటల్ ఇంక్యుబేషన్ సెంటర్‌తో ఆంధ్రా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. అంకుర పర్యావరణ వ్యవస్థను, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ ఒప్పందం చేసుకున్నట్లు సంస్థ తెలిపింది. ఈ వ్యూహాత్మక ఒప్పందం.. ఇద్దరు భాగస్వాములు తమ బలాన్ని పెంచుకోవడానికి సహాయపడుతుంది. ఆంధ్రా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ వీఎల్ ఇందిరా దత్, అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ డైరెక్టర్, సీఈఓ పి.ఉమామహేశ్వరి ఈ విషయమై ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. ఆంధ్రా ఛాంబర్ ఆఫ్ కామర్స్‌తో కలిసి అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ అంకురాలను ప్రోత్సహించనుంది. ఇందుకు అవసరమైన కార్యక్రమాలను నిర్వహించనుంది. తొలుత సామాజిక రంగాలపై దృష్టి కేంద్రీకరించి, తర్వాత అంకురాల ఆసక్తుల మేరకు ఇతర రంగాలకు విస్తరించనుంది.

జనంసాక్షి

# జాతీయం అంతర్జాతీయం

## బంగ్లా ఎంపీ హత్య కేసులో

# కీలక పురోగతి..


### శరీర భాగాలు గుర్తింపు!

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో హత్యకు గురైన బంగ్లాదేశ్ ఎంపీ అన్వరుల్ అజీమ్ అనర్ కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఆయన శరీర భాగాల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసిన అధికారులు..

ఓ కాలువలో మానవ ఎముకలను గుర్తించారు. ఈ కేసుకు సంబంధించి కీలక అనుమానితుడిని నేపాల్‌లో అరెస్టు చేసిన పోలీసులు.. భారత్‌కు తీసుకువచ్చారు. అతడు ఇచ్చిన సమాచారం మేరకు గాలింపు చేపట్టిగా.. బాధితుడిగా భావిస్తోన్న శరీర భాగాల ఎముకలు లభ్యమయ్యాయి.

"వైద్యులు, ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో గాలింపు జరపగా.. ఆ కాలువలో మనిషికి సంబంధించిన ఎముకలు లభ్యమయ్యాయి. వాటిని ఫోరెన్సిక్ పరీక్ష కోసం పంపిస్తాం. ఇతర శరీర భాగాల కోసం గాలింపు కొనసాగుతుంది" అని పోలీసులు వెల్లడించారు. అంతకుముందు ఎంపీ శరీరానికి సంబంధించినగా భావిస్తోన్న దాదాపు మూడున్నర కిలోల మాంసపు ముద్దను హత్య జరిగిన అపార్టుమెంటు సెప్టిక్ ట్యాంకులోనే గుర్తించారు.

బంగ్లా ఎంపీని హత్య చేసిన అనంతరం అతడి శరీర భాగాలను ముక్కలుగా చేసి పడేసినట్లు పోలీసులు అనుమానిస్తున్న విషయం తెలిసిందే. అయితే, వీటిలో కొన్ని ఇప్పటికే లభ్యం చేసుకున్నప్పటికీ.. అవి నిర్ధరించుకోవడం కష్టంగా మారింది. దీంతో డీఎన్ఏ పరీక్ష నిర్వహించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఇందుకోసం బాధిత ఎంపీ కుమార్తె బంగ్లాదేశ్ నుంచి కోల్‌కతాకు రానున్నారు. మరోవైపు, ఈ హత్య కోసం ఎంపీ సన్నిహితుడే నిందితులకు దాదాపు రూ.5 కోట్లు చెల్లించినట్లు ప్రాథమిక విచారణలో తేలింది.





## అ'పూర్వ' సమ్మేళనం

**రామడుగు(జనంసాక్షి):**రామడుగు మండలం గోపాల్ రావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2014-15 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. దీనిలో భాగంగా ఆనాటి ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శశికళ, మూర్తి, దామోదర్, ఐలయ్య, ఎల్లయ్య, సత్యనారాయణ రెడ్డి, రాజిరెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థులకు మెడల్స్ అందతజేత



**రామడుగు(జనంసాక్షి):**కరీంనగర్‌లోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగిన తెలంగాణ కరాటే, కునుపు లీగ్ పోటీల్లో నేషనల్ హ్యూమన్ రైట్స్ సామాజిక సేవా, రైసింగ్ సను యూత్ క్లబ్,ఈఏఎఫ్ ఫౌండేషన్, తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో బీఆర్ అంబేడ్కర్ 133 వ జయంతి సందర్భంగా రామడుగు లో నిర్వహించిన ఉచిత కరాటే శిక్షణ తీసుకుంటున్న 30 మంది పిల్లలు 12 మెడల్స్ సాధించినట్లు నిర్వాహకులు నేషనల్ హ్యూమన్ రైట్స్ సామాజిక సేవా చొప్పదండి నియోజకవర్గము అధ్యక్షుడు జెట్టిపల్లి అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మెడల్స్ సాధించిన పిల్లలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల జిల్లా అవార్డు గ్రహీత గజ్జెల అశోక్ కరాటే కోచ్ క్యాస రాజా శేఖర్ తల్లిదండ్రులు రామడుగు జగన్, జెట్టిపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న 'ఆది'

### కుట్టుమిషన్లు అందజేసిన ఎమ్మెల్యే



**కోనరావుపేట(జనంసాక్షి):**శ్రీనివాస్ కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన ఓదెల శివ, ఓదెల భూమలింగం, ఓదెల ప్రకాష్ లకు కుట్టు మిషన్లు ఇస్తానని ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారు ఇచ్చిన హామీ మేరకు వారికి కుట్టు మిషన్లు పంపించారు ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా గ్రామ శాఖ అధ్యక్షుడు వంగపల్లి దేవరాజు వారికి కుట్టుమిషన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులి ప్రకాష్, మార్వాక శంకర్, బత్తుల ముత్తయ్య,, వంగపల్లి శోభన్, అనిల్, పద్మాకర్ తదితరులు ఉన్నారు

## ఉమ్మడి రాష్ట్రస్థాయి నాటక పోటీల్లో ప్రదర్శన

**హుజురాబాద్, జూన్ 9 (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, వరంగల్ జిల్లా రంగస్థల కళాకారుల ఐక్యవేదికల ఆధ్వర్యంలో ఈనెల తొమ్మిది నుండి జరిగే 15వ ఉమ్మడి రాష్ట్రస్థాయి నాటక పోటీల్లో హుజురాబాద్ కు చెందిన కాకతీయ కళా సమితి నాటక ప్రదర్శనకు అవకాశం లభించినట్లు సమితి అధ్యక్షులు కుడికాల ప్రభాకర్ తెలిపారు. మూడు రోజుల్లో జరిగే నాటక పోటీల్లో తమ సంస్థ రావుల పుల్లాచారి రచించిన వీలునామా నాటకాన్ని ప్రదర్శిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నాటకానికి డాక్టర్ మల్లేష్ బలాష్ట్ దర్శకత్వం వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులతో గణిత బోధన సరికాదు

జగిత్యాల్ బ్యూరో (జనంసాక్షి):ఫిజికల్ సైన్స్ ఉప్పాధ్యాయులను 6,7 తరగతులకు గణితం బోధించాలని విద్యాశాఖ తీసుకున్న ఉత్తర్వులు మెమో సంఖ్య 11143 ని రద్దు చేయించేలా చూడాలని,6 నుండి 10 వ తరగతుల వారికి ఫిజికల్ సైన్స్ టీచర్ ఫిజికల్ సైన్స్, గణితం సబ్జెక్టు టీచర్ గణితం చెప్పేలా ఉత్తర్వులు ఇప్పించాలని కోరుతూ ఫిజికల్ సైన్స్ ఫోరం జగిత్యాల బాధ్యులు కూర రఘోత్తం రెడ్డికి విన్నవించారు. 10 వ తరగతి విద్యార్థులకు ప్రతిభాపురస్కరల పురస్కారం సందర్భంగా జగిత్యాల కు విచ్చేసిన రాఘోత్తం రెడ్డి, శ్రీపాలరెడ్డి ప్రధాన కార్యదర్శి కమలాకర్ రావులకు మేమో సంఖ్య 11143 ద్వారా 6,7 తరగతుల గణిత బోధన,గణిత టీచర్లచే కాకుండా ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులచే బోధించాలని చూడడం అసమంజసం అని ఆ ఉత్తర్వులను వెంటనే నిలిపివేయించాలని జగిత్యాల జిల్లా ఎఫ్. పి. ఎస్. టి ఉపాధ్యాయులు కోరారు.మచ్చ రాజశేఖర్ బి శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఎ రాజు శ్రీనివాస్,వేణుగోపాల్, నాగరాజు, వసంత, శ్రీదేవి, విద్య పాల్గొన్నారు.

# రూ.700 కోట్లతో పెద్దపల్లిలో కోకాకోలా పెట్టుబడులు

- జిల్లాలో కంపెనీ నూతన యూనిట్ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్
- మంత్రి శ్రీధర్ బాబు చొరవతో జిల్లాకు అంతర్జాతీయ పరిశ్రమ
- నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన కోసం పరిశ్రమల ఏర్పాటు



**మంథని,(జనంసాక్షి):**రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో పెద్దపల్లి జిల్లాకు "పెద్ద" పరిశ్రమ రానుంది. హైదరాబాద్ సిటీ పరిసర ప్రాంతాల్లోనే కాక గ్రామీణ తెలంగాణలో సైతం పరిశ్రమల ఏర్పాటు, పారిశ్రామిక అభివృద్ధి తీసుకువచ్చి.. తద్వారా స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన కోసం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ముందడుగు వేశారు. అమెరికా పర్యటనలో ఉన్న మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, కొమిటి రెడ్డి వెంకట్ రెడ్డి సదరు కంపెనీ ప్రతినిధులతో సమావేశమై రూ.700 కోట్ల పెట్టుబడితో పెద్దపల్లి జిల్లాలో అమెరికా శీతల పానీయాల తయారీ సంస్థ కోకాకోలా నూతన యూనిట్ ఏర్పాటుకు ఒప్పించారు. భారీ పెట్టుబడులే లక్ష్యంగా అమెరికా పర్యటన తెలంగాణ రాష్ట్రంలో భారీ పెట్టుబడులే లక్ష్యంగా మంత్రుల బృందం అమెరికాలో గత నాలుగు రోజులుగా పర్యటన కొనసాగిస్తోంది. ఇందులో భాగంగా అమెరికా శీతల పానీయాల తయారీ సంస్థ 'కోకాకోలా' తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. 'శోకాకోలా' అనుబంధ సంస్థ హిందుస్థాన్ కోకాకోలా బేవరేజెస్ (హెచ్సీసీబీ) ద్వారా రూ.700 కోట్లతో పెద్దపల్లిలో నూతన తయారీ సంస్థను ఏర్పాటు చేయనుంది. ఈ విషయాన్ని తెలంగాణ ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ప్రస్తుతం ఆమెరికా పర్యటనలో ఉన్న మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి శనివారం అట్లాంటాలోని 'కోకాకోలా' ప్రధాన కార్యా లయంలో కంపెనీ ప్రతినిధులతో సమావేశ మయ్యారు, 'కోకాకోలా' ప్లాంట్ ఏర్పాటుపై చర్చించారు. రాష్ట్రంలో యూనిట్ ఏర్పాటుతో పాటు, ఇప్పటికే ఉన్న ప్లాంట్ల విస్తరణపై చర్చించారు. తెలంగాణలో వ్యాపార విస్తరణకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందిస్తామని సీఎం, మంత్రి నాడు హామీ ఇచ్చారు. దీంతో తాజాగా రాష్ట్రంలో నూతన ప్లాంట్ ఏర్పాటుకు కంపెనీ సుముఖతను వ్యక్తం చేసింది.

**కంపెనీ విస్తరణ..!**

తెలంగాణలో యూనిట్ను పెట్టేందుకు కోకాకోలా కంపెనీ సైట్లను షార్ట్ లిస్ట్ చేసిందని, పెద్దపల్లిలో ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ఒప్పుకున్నట్లు శ్రీధర్ బాబు ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. హైదరాబాద్ కు దూరంగా ఉన్న ప్రాంతాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు, ఎంఎస్ఎంఈల ఏర్పాటుకు ఈ పరిణామం దోహదపడుతుందని ఆయన అభిప్రాయప డ్డారు. రాష్ట్రంలో కోకాకోలా కంపెనీ తన వ్యాపారం మరింత బలోపేతం చేసుకునేం దుకు, వృద్ధిని సాధించేందుకు తెలంగాణ ప్రభుత్వం అవకాశాలను కల్పిస్తోందని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇదిలా ఉంటే.. హైదరాబాద్ సమీపంలో హెచ్సీసీబీ ఆధ్వ ర్యంలో కొత్తగా రూ.1,600 కోట్లతో ఏర్పాటు చేసిన ప్లాంట్లో తర్వలో ఉత్పత్తి ప్రారంభం కానుంది. అలాగే అమీనుపూ ర్ లో ఏర్పాటు చేసిన ప్లాంట్ను ఇటీవల కంపెనీ విస్తరించింది. సిద్దిపేటలోనూ కోకా కోలా ఒక ప్లాంట్ను రూ.1000 కోట్లతో ఏర్పాటు చేయనుంది. దీనికి సంబంధించి ఇప్పటికే రాష్ట్ర సర్కారుతో ఎంఓయూ పూర్తయ్యింది. కార్యక్రమంలో ఐటీ, పరిశ్ర మల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, ప్రత్యేక కార్యదర్శి, ఎస్ఎస్ఐఐసీ వైఎస్ చైర్మన్, ఎండీ విష్ణు వర్ధని పాల్గొన్నారు.

**డెల్టా ఎయిర్లైన్స్ పెట్టుబడులు..**

అట్లాంటాలోని డెల్టా ఎయిర్ లైన్స్ సంస్థ వీసీ, సీటీఓ కృష్ణకుమార్ మంత్రుల బృందం సమావేశమైంది. తెలంగాణలో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, ప్రభుత్వం అన్ని రకాలుగా సహ కరిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. మంత్రి వివ రణపై సానుకూలంగా స్పందించిన డెల్టా టీం పెట్టుబడులు పెట్టేందుకు సముఖంగా ఉన్నట్లు తెలిపారు. అంతేకా కుండా అట్లాంటా నుంచి హైదరాబాద్‌కు నేరుగా విమాన సర్వీసులు నడుపుతామని చెప్పారు.

# బీసీ నాయకులపై వ్యక్తిగత విమర్శలు సరికాదు

**కరీంనగర్ బ్యూరో, (చిగురు మామిడి) (జనంసాక్షి) :**



చిగురుమామిడి మండల కేంద్రములో బీసీ సంక్షేమ సంఘం నాయకులు పత్రికా సమావేశం ఏర్పాటు చేసి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ పై మండల బీజేపీ నాయకులు చేసిన అనుచిత వాఖ్యలని తీవ్రంగా ఖండిచారు. బీసీ సంక్షేమ సంఘం ఏ రాజకీయ పార్టీకి తొత్తుగానో, వ్యతిరేకంగానో పని చేయదనే విషయాన్ని గమనించాలన్నారు. ఈ నెల శుక్రవారం ప్రెస్ మీట్లో బీసీ సంక్షేమ సంఘం నాయకులు బీజేపీ ప్రభుత్వానికో, మోడీ కో వ్యతిరేకంగా మాట్లాడలేదనే విషయాన్ని గమనించాలని, లేదంటే అది వారి సంకుచితత్వం అన్నారు. బీజేపీ పార్టీ అయోధ్య మీద పెట్టిన శ్రద్ధ దేశములో అత్యధిక జనాభా ఉన్న దళిత బహుజన సమాజ అభివృద్ధి మీద, శ్రేయస్సు మీద పెడితే మనుగడ సాగిస్తుందని, బీసీ కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశామన్నారు. కొందరు బీజేపీ నాయకులు జడ్పీ ఫ్లోర్ లీడర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ ను వ్యక్తిగతంగా టార్గెట్ చేసి మాట్లాడడం వారి కుచ్చితత్వమన్నారు. రెండు సార్లు సర్పంచ్ గా, జడ్పీటీసీగా ప్రజా మన్ననలు పొందిన బల హీన వర్గాల నాయకుని ఉనికిని విమర్శించే వారు కనీస వార్డు సభ్యులకు గోరగాని వారనే విషయం గమనించాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రాధాన్యత లేకుంటేనే జడ్పీ ఫ్లోర్ లీడర్ పదవి ఇచ్చారా అని ప్రశ్నించారు. బీసీ సంఘ నాయకుల ఎదుగుదలను చూసి ఓర్వలేక వ్యక్తి గత విమర్శలు చేస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. దేశంలో బడుగు బలహీన రాజ్యాధికారం కోసం బీసీ సంక్షేమ సంఘం నిరంతరం శ్రమిస్తుందన్నారు. నిజాయితీగా బీసీ సాధికారత కోసం పాటుపడే నాయకులను వ్యక్తి గతంగా విమర్శిస్తే వారికి రాబోయే కాలములో బహుజనులు తగిన బుద్ది చెపుతారన్నారు. ఈ సమావేశములో మండల అధ్యక్షులు రామోజు రాజ్ కుమార్, రాష్ట్ర యువత కార్యదర్శి గందె రమేష్ , వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్, జిల్లా నాయకులు తాళ్లపెల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**జగిత్యాల్ బ్యూరో (జనంసాక్షి)**



విశ్వబ్రాహ్మణ పిల్లలకు పదవ తరగతి ఇంటర్మీడియట్ ఫస్టియర్ సెకండియర్ , పీజీ మెడికల్ సీట్లు సాధించిన జగిత్యాల జిల్లాకు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను వి కే బి ఫంక్షన్ హాల్ లో కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమము విశ్వకర్మ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు తొగిట్టి గంగాధర్ ఆధ్వర్యంలో 40 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు జ్ఞాపిక సర్టిఫికెటు మరియు అర్హులైన ప్రతిభ వారికి నగదు శాలువాతో సన్మానము, చేయడం అయినది మరియు విశ్వకర్మ పెద్దలకు మంచి సేవ అందించిన నాయకులను కూడా సన్మానించడం జరిగినది టీవీ సత్యం అక్కినపల్లి వెంకటరమణ డాక్టర్ లక్ష్మీనారాయణ డెంటల్, కదర్ల వేణుగోపాల్ డాక్టర్, గౌరవ అధ్యక్షుడు కొండోజి మహేష్, శ్రీరాముల సుదర్శన్, సంకోజ్ వెంకటరమణ,బుచ్చన్న, పురుషోత్తం, సూర్యనా రాయణ తదితరులు పాల్గొన్నారు ప్రతిభ అనేది మనం ఇష్టపడే దానికి పొందిన స్థానము ఇష్టపడి చేస్తే ఏ పనైనా సాధించగలుగుతాము సమాజానికి ఉపయోగపడే పని సమాజాన్ని దృష్టిలో పెట్టుకుని సేవ ఏ పని చేసినా దైవ సమానమే అలాగే ఇష్టపడి సమాజం కీర్తించే విధంగా ఉండాలని విద్యార్థులను కోరినాము చదువుతోపాటు ప్రజలను ప్రేమించడం సహాయం చేయడము వీలైతే దానధర్మాలు చేయడము మన భారతీయ సంస్కారం అని అందరూ అలాగే ఉండాలని కోరినారు సమాజంలో మనల్ని కీర్తించే విధంగా మెలగాలని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేసినారు. కార్యక్రమంలో 400 విద్యార్థిని విద్యార్థులు , బంధువులు హాజరైయ్యారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలం ఇవ్వాలి

**టీవీకెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాడ నారాయణరెడ్డి..**

**గోదావరిఖని, జూన్ 9, (జనంసాక్షి):**

తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల భూమి ఇవ్వాలని..తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాడా నారాయణరెడ్డి అన్నారు.ఆదివారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు, తెలంగాణ పాత్రికేయులకు 250 గజాల భూమి ఇస్తామని చెప్పిందన్నారు.ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమకారులకు, పాత్రికేయులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని చెప్పారన్నారు.అసెంబ్లీ,పార్లమెంటు ఎన్నికలు జరిగాయన్నారు.తెలంగాణ ఉద్యమకారులు 33 జిల్లాలు, మండలాల్లో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారన్నారు.కాంగ్రెస్ ఎన్నికలకు ముందు మ్యానిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని పెట్టిందన్నారు.అది నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో గుండ్రాతి మల్లయ్య, అనుముల కళావతి, కె.సీత, గంగరాజు శాంతికుమారి పాల్గొన్నారు.




# 6 నెలల్లో అర్హులందరికీ ఇళ్లు అందజేస్తాం

అందచేస్తామని అన్నారు. ఇళ్ల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. మొదటి దపాలో హుజుర్?నగర్ పట్టణ నిరుపేదలకు ఇస్తామని తెలిపారు.సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో ఆర్ అండ్ బీ, పంచాయితీ రాజ్, ఎలక్ట్రిసిటీ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఉత్తమ్ అభివృద్ది పనులు పూర్తి నాణ్యతతో పూర్తిచేయాలని అధికారులని ఆదేశించారు. కోదాడ హుజూర్‌నగర్‌లలో చాలా వరకు లిఫ్టలు గతంలో తనే మంజూరు చేశానని తెలిపారు. పూర్తి సామర్థ్యంతో లిఫ్టులు నడిచే విధంగా మరమ్మత్తులు చేపడుతున్నామన్నారు. రాష్ట్రంలో కొత్త లిఫ్టలు మంజూరయ్యి పనులు కూడా ప్రారంభమయ్యాయని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసిన లిఫ్టలు పనిచేసే విధంగా ప్రణాలికలు రూపొందిస్తున్నామని సూచించారు. ప్రతి మూడు నాలుగు లిఫ్టలకు కలిపి ఫిట్టర్ ఆపొరేటర్‌తో పాటు ఎలక్ట్రీషియన్ కూడా ఏర్పాటు చేసేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. మన రాష్ట్రంలో పూర్తి స్థాయిలో నూతన ఆయకట్టు సామర్థ్యాన్ని పెంచే ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. త్వరలో రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. రైతుల నుంచి సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తామని పేర్కొన్నారు. రేషన్ బియ్యం పూర్తి స్థాయిలో సన్న బియ్యం ఇచ్చేలా ప్రణాలికలు రూపొందిస్తున్నామని చెప్పారు. భారత దేశంలోనే కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఎలక్షన్?లో మన ప్రాంతం నుంచి మెజారిటీ సాధించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోదాడ, హుజూర్?నగర్ ఓటర్లకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజహితం కోసం ప్రజల కోసం పూర్తి స్థాయిలో పనిచేస్తామని సూచించారు. పేద ప్రజల కోసం నిరంతరం మేలు జరిగేలా ప్రభుత్వం తోర్పడుతుందన్నారు. అధికారులకు ఏ ఇబ్బంది ఉన్నా తమకు తెలియజేయాలని చెప్పారు.




# పాడి కౌశిక్‌రెడ్డికి పాడె కడతాం

**పొన్నంపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే గోరి కడతాం: జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్**

**కరీంనగర్ బ్యూరో, జూన్ 09 (జనం సాక్షి) :**

గత బిఆర్ఎస్ పాలనలో మాజీ మంత్రి కేటీఆర్ ఇలాక సిరిసిల్ల జిల్లాలో ఇసుక ట్రక్కులతో సిరిసిల్ల టు హైదరాబాద్ రోజుకి రెండు మూడు వందల లారీలతో ఇసుకను డంపు చేస్తున్నప్పుడు ఒక్కో ఇసుక లారీలో అదనంగా 20 నుంచి 30 టన్నులు తీసుకెళ్తున్నప్పుడు నేరెళ్ల గ్రామంలో పెద్ద ఎత్తున యువత ఎదురు తిరిగి నిలదీస్తే వారిపై లారీలను ఎక్కించి చంపేసిన మాటను పక్కనపెట్టి వారిపై సాక్షాత్తు టిఆర్ఎస్ నాయకులు థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తే కళ్ళు కుల్లిపోయాయా మిస్టర్ పాడి కౌశిక్ రెడ్డి, అదేవిధంగా హుజురాబాద్ నియోజకవర్గంలో వివిధ పార్టీలు మార్చి దొంగబుద్ధితో బిఆర్ఎస్ లోకి పోయి ఉప ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయి కాళ్లు పట్టుకుని ఎమ్మెల్సీ పొంది హుజురాబాద్ నియోజకవర్గంలో నీకు ఎదురు తిరిగిన సర్పంచులు ప్రజాప్రతినిధులను థర్డ్ డిగ్రీ పెట్టి పోలీసులతో వేధించిన మాట నిజం కాదా? దొంగే దొంగ అని భుజాలు తుడుముకున్నట్లు గత బిఆర్ఎస్ పాలనలో జరిగిన ఇసుక మాఫియా అవినీతి పాడి కౌశిక్ రెడ్డిని కలలో కూడా నిద్రపోనియ్యకుండా ప్రజాపాలనలో అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళుతున్న తెలంగాణ రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ మీద నిరాదరమైనటువంటి ఆరోపణలు చేస్తున్నాడు. ఏవో రెండు లారీలను మీడియా ముందుకు తీసుకొచ్చిఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నాడు, గత ప్రభుత్వ పాలనలోగ్రానైట్ లారీలతో పాటు ఇసుక లారీలను విచ్చలవిడిగా హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలో నుండి పోతున్నప్పుడు పాడి కౌశిక్‌రెడ్డి ఎక్కడ నిద్రపోతున్నాడు, జిల్లాకు చెందిన బిజెపి నేత ఒకరికి పాడి కౌశిక్ రెడ్డి సరెండరై అతడు ఏ విధమైన స్క్రిప్ట్ ఇస్తే ఆ విధంగా మొరుగుతున్నాడు. టిఆర్ఎస్ పాలనలో ఎన్నో ఇసుక అక్రమ దందాలు జరిగినప్పుడు, అక్రమంగా ఉద్యోగాలు ఇప్పిస్తానని స్వతహాగా డబ్బులు వసూలు చేసినప్పుడు నీ నీతి నిజాయితీ ఎక్కడ పోయింది పాడి కౌశిక్ రెడ్డి, ఇలాగే ఇష్టం వచ్చినట్లు పొన్నం అన్న పై నిరాధారమైనటువంటి ఆరోపణలు చేస్తే నీకు సమాధి కట్టడం తథ్యం అని ఎవడో బూడిద బండి తీసుకొని వెళుంటేదాన్ని ఏదో దొంగతనం జరిగినట్టుగా అది రాష్ట్ర మంత్రి వలనే చేసినట్టుగా ఒక పిచ్చి భ్రమతో ఆరోపణలు చేస్తా ఉన్నాడని నీకు దమ్ముంటే గత ప్రభుత్వంలో జరిగిన ఇసుక దందా మీద విచారణకు సిద్ధమా అని డిమాండ్ చేశారు. కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి రామిడి రాజిరెడ్డి, కరీంనగర్ ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ లింగంపల్లి బాబు, జిల్లా కిషన్ సెల్ వైస్ ప్రెసిడెంట్ నూనె గోపాల్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి వరహాలు చారి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శివకుమార్, అంజన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో రాజకీయ చైతన్యం రావాలి




- ప్రజల్లో చైతన్యవంతం చేసే కార్యక్రమాన్ని విప్లవకర శక్తులు కొనసాగించాలి
- సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా రాష్ట నాయకులు ఎస్ఎల్ పద్మ

**గోదావరిఖని, జూన్ 9, (జనంసాక్షి):**

సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజపంథా కరీంనగర్ ఉమ్మడి రాజకీయ తరగతులు అంతర్గాం మండలం ఏక్లాస్పూర్ గ్రామంలో జరిగాయి. ముందుగా రాజకీయ తరగతుల సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ జండా ఆవిష్కరించగా మూడు అంశాలపై తరగతులను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో విప్లవోద్యమం విజయవంతం కావాలంటే ప్రజలంతా చైతన్యమై విప్లవోద్యమ నిర్మాణాన్ని కొనసాగించాలన్నారు.ప్రజల్లో చైతన్య వంతం చేసే బాధ్యత విప్లవకశక్తులు కొనసాగించాలన్నారు.ప్రజలకు పాలకులపై పార్లమెంటు వ్యవస్థపై ఉన్న నమ్మకాన్ని వారికి ఉన్న భ్రమలను పటాపంచలు చేయాలని పేర్కొన్నారు.ఆ బాధ్యతలో భాగంగానే రాజకీయ తరగతులు నిర్వహించాలన్నారు.భారతదేశంలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలపై ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతం చేయాలని, భారతదేశంలో విప్లవోద్యమ విజయవంతం అయినప్పుడే సమసమాజం ముందుకుపోతుందన్నారు. భారత రైతాంగం కార్మిక వర్గం ఐక్యంగా పోరాడితే అమరులు కలలుగన్న సమాజం సాధ్యమవుతుందన్నారు.ఆ దిశగా కార్యకర్తలంతా రాజకీయ చైతన్యాన్ని పెంపొందించుకోవాలని లుపునిచ్చారు .అమరుల స్ఫూర్తిని కొనసాగిస్తూ భారతదేశంలో బలమైన విప్లవోద్యమ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కదిలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజపందా రాష్ట్ర నాయకులు కే.సూర్యం, ఎస్ఎల్,పద్మ, నందిరామయ్య, జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణరెడ్డి, పెద్దపెల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, అంతర్గాం మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న, జిల్లా నాయకులు ఆడెపు శంకర్, మార్త రాములు, గూడూరు వైకుంఠం, గొల్లపల్లి చంద్రయ్య, కోడిపుంజుల లక్ష్మి, కట్ట తేజేశ్వర్, పెండ్యాల రమేష్, డివిజన్ నాయకులు తీగుట్ల రాములు, తూల్ల శంకర్, మార్త రాద, ఎం.దేవన్న, ఇనుగాల రాజేశ్వర్, గోర్క శ్రీనివాస్, తీగుట్ల శ్రీనివాస్ కొయ్యడ శంకర్ పాల్గొన్నారు.

# సామాజిక అణిచివేతను ప్రతిఘటించాలి

- సిఐటియు జిల్లా కార్యదర్శి ముత్యంరావు..

**గోదావరిఖని, జూన్ 9, (జనంసాక్షి):**




సామాజిక ఉద్యమ సంఘీభావ నిధిని సిఐటియు జిల్లా నాయకులు గోదావరిఖని ఆఫీసులో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కమిటీకి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ భారతదేశంలో వర్గ పోరాటాన్ని ఆటంకపరుస్తున్న సామాజిక సమస్యలపై సిఐటియు పోరాడుతుందని అన్నారు. సామాజిక అణిచివేత, కుల వివక్షకు వ్యతిరేకంగా కెవిపిఎస్ రాజీలేని సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని, అందుకే సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని కార్మికుల నుండి 26 వేల రూపాయలు, సామాజిక ఉద్యమ సంఘీభావ నిధిని సేకరించామన్నారు.దాన్ని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కమిటీకి అందజేయడం జరిగిందన్నారు. హితోదికంగా సామాజిక ఉద్యమ సంఘీభావ నిధి ఇచ్చిన జిల్లాలోని కార్మికులందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నామని, ఇలాంటి సంఘీభావ ఉద్యమాలకు కార్మిక వర్గం ఎల్లవేళలా అండగా ఉండాలన్నారు. తద్వారా వర్గ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఉపయోగపడుతుందని అన్నారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ సామాజిక ఉద్యమ నిధి అందించిన జిల్లాలోని కార్మికులకు, సిఐటియుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని, ఇది మాపై మరింత బాధ్యతను పెంచుతుందని, సిఐటియు ఆశించిన విధంగా సామాజిక ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెండే శ్రీనివాస్, ఎన్.బిక్షపతి, సహాయ కార్యదర్శి జి.జ్యోతి, నాయకులు సిపెల్లి రవీందర్,రాజమౌళి, సురేష్, శ్రీనివాస్, రవి, శివరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నంను విమర్శిస్తే ఊరుకునేది లేదు

### మండల కాంగ్రెస్ నాయకుడు ఎండీ సాహెబ్ హుస్సేన్ హెచ్చరిక



వీణవంక (జనంసాక్షి):ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గం లో రోజు రోజుకి అవగాహన లేక చిన్నపిల్లల చేష్టలు చేస్తున్నాడని అన్నారుబూడిద తరలిస్తున్న లారీలను అడ్డుపడి ఆపి ఏదో సాధించినట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ మిద తప్పుడు ఆరోపణలు చేస్తున్నావు.లారీలలో అసలు బూడిద ఎన్ని టన్నులు లారీ లో పడుతుందో వాటి పట్ల మీకు అవగాహన ఉందా లేక మాట్లాడుతున్నారా సుమారు32 టన్నులు వాహనం అని చెప్పిన మీరు అదే లారీలలో 32 టన్నులు మించి బూడిద లారీల్లో పడుతది అని మీరు నిరూపిస్తే నేను దేనికి అంటే దానికి సిద్ధం.32 టన్నులు పట్టదు వాటిలో 70 టన్నులు బూడిద ఎలా పోతుంది అని మీరు అంటున్నారు హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చిన్న పిల్లాడివి చేష్టలు చేస్తున్నారని అన్నారు. కౌశిక్ రెడ్డి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేయొద్దని హితువు పలికారు.గత ప్రభుత్వంలో ఎమ్మెల్సీ ఉన్నప్పుడు మీరు మా నేరు ఇసుక దందా చేసి మర్చిపోయారు ప్రజలు ఇంకా మర్చిపోలేదు. మంత్రిపొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్రం సాధించడంలో ఉద్యమకేరటం అన్నారు. వారి మిద తప్పుడు ఆరోపణలు చేస్తే సహించబోము కౌశిక్ రెడ్డి కి.కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ఎండి సాహెబ్ హుస్సేన్ హెచ్చరించారు.



## ‘ప్లీజ్.. దేశ గౌరవం కోసం ఆడండి’..

పొట్టి వరల్డ్‌కప్ టోర్నీని ఓటమితో ఆరంభించిన పాకిస్థాన్ కీలక మ్యాచ్‌లో టీమిండియాతో తలపడుతోంది. ఆతిథ్య యూఎస్‌ఏ చేతిలో దారుణ ఓటమితో రగిలిపోతున్న పాక్‌కు ఇది ఓ రకంగా చావోరేవో మ్యాచ్. వరల్డ్ కప్ చరిత్రలో భారత్‌దే ఆధిపత్యం అయినా.. బౌన్సీ పిచ్ అయిన నస్సౌ కౌంటీలో దాయాది పేసర్లు చెలరేగే చాన్స్ ఉంది. ఈ హై ఓల్టేజ్ మ్యాచ్‌కు ఇంకొన్ని నిమిషాలే ఉందనగా.. బాబర్ ఆజాం బృందంలో పాక్ దిగ్గజ బౌలర్ షోయబ్ అక్తర్ స్ఫూర్తినింపాడు. ‘ప్లీజ్ దేశం కోసం ఆడండి. పాకిస్థాన్ కోసం ఆడండి. వ్యక్తిగత రికార్డుల కోసం ఆడకండి. ఆటగాళ్ల వ్యక్తిగత మైలురాళ్లను అభిమానులు అస్సలు గుర్తుంచుకోరు. ప్రజలు ఎల్లప్పుడు జట్టును గెలిపించిన ఆటగాళ్లను యాది చేసుకుంటారు. దయచేసి పాకిస్థాన్ గౌరవం కోసం ఆడండి’ అని అక్తర్ ఓ వీడియో పోస్ట్‌లో బాబర్ సేనను అభ్యర్థించాడు.

## విరాట్ కోహ్లి ఆల్‌టైమ్ రికార్డు!

క్రికెట్ ప్రపంచమంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న భారత్-పాకిస్థాన్ పోరుకు రంగం సిద్ధమైంది. న్యూయార్క్ వేదికగా మరి కొన్ని గంటల్లో ఈ హై వోల్టేజ్ వార్ ప్రారంభం కానుంది. పొట్టి కప్‌లో చిరకాల ప్రత్యర్థిపై 6-1తో ఉన్న రికార్డును 7-1గా మార్చాలని టీమిండియా పట్టుదలతో బరిలోకి దిగుతోంది. ఈ మ్యాచ్‌లో రోహిత్ సేనే హాట్ ఫేవరేట్ అని పాకిస్థాన్ మాజీ క్రికెటర్లు సైతం పేర్కొనడం విశేషం. అయితే భారత్-పాక్ మ్యాచ్ సందర్భంగా విరాట్ కోహ్లి పేరు నెట్టింట ట్రెండింగ్‌లోకి వచ్చింది. ఐపీఎల్‌లోని ఫ్రాంచైజీలన్నీ కోహ్లి ఘనతలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నాయి. కాగా, టీ20ల్లో పాకిస్థాన్‌పై విరాట్ కోహ్లికి అసాధారణ రికార్డులు ఉన్నాయి. ప్రపంచకప్ చరిత్రలో ఇతర జట్లపై మరే ఆటగాడికి సాధ్యం కానీ రికార్డులు రన్ మెషిన్ పేరిట ఉన్నాయి.

టీ20 వరల్డ్ కప్‌లో భారత్-పాకిస్థాన్ ఏడు సార్లు తలపడ్డాయి. బౌల్ అవుట్‌తో కలిపి టీమిండియా ఆరుసార్లు నెగ్గగా, పాక్ 2021లో ఒక్కసారి గెలిచింది. అయితే ఈ మెగాటోర్నీలో పాకిస్థాన్‌తో కోహ్లి అయిదు మ్యాచ్‌లు ఆడగా ఏకంగా మూడు సార్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకోవడం విశేషం. పొట్టి కప్‌లో పాక్‌పై ఈ అవార్డు అత్యధిక సార్లు అందుకున్న ఆటగాడిగా కోహ్లి రికార్డు సాధించాడు. అంతే గాక ఈ అయిదు మ్యాచ్‌ల్లో భారత్ తరఫున టాప్ స్కోరర్ కోహ్లినే. 2007లో గ్రూప్ స్టేజ్‌లో మహ్మద్ అసిఫ్, ఫైనల్‌లో ఇర్ఫాన్ పఠాన్, 2014లో అమిత్ మిశ్రా, 2021లో షాహిన్ అఫ్రిది ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు అందుకున్నారు.

## మ్యాచుకు ముందు న్యూయార్క్ వీధుల్లో విరాట్ కోహ్లీ, అనుష్క శర్మ

మ్ ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ, తన భార్య అనుష్క శర్మ న్యూయార్క్ పర్యటనలో షికారు చేస్తున్నారు. ఆ క్రమంలో అమెరికాలోని అందమైన నగరాల్లో ఒకటైన న్యూయార్క్ వీధుల్లో అనుష్క, విరాట్ వాక్ చేస్తున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వీడియోలో భార్యాభర్తలు క్యాజువల్ లుక్‌లో నడుస్తూ కనిపించారు. ఈ సందర్భంగా విరాట్ తన భార్య పట్ల ప్రేమ చూపించినట్లుగా కనిపిస్తుంది.

# పూజా సరికొత్త చరిత్ర

- యూఎఫ్‌సీలో బ్రెజిల్ క్రీడాకారిణి రయానేపై విజయం
- తన విజయం ఇండియన్ ఫైటర్లు, ఫ్యాన్స్‌కు అంకితమన్న పూజ

అల్టిమేట్ ఫైటింగ్ చాంపియన్‌షిప్ (యూఎఫ్‌సీ)లో బ్రెజిల్‌కు చెందిన రయానే డోస్ శాంతోస్‌ను ఓడించిన భారత్‌కు చెందిన పూజా తోమర్ చరిత్ర సృష్టించింది. యూఎఫ్‌సీని గెలుచుకున్న తొలి భారత క్రీడాకారిణిగా రికార్డులకెక్కింది. ఉత్తరప్రదేశ్‌లోని ముజఫరాబాద్‌కు చెందిన పూజ.. యూఎఫ్‌సీ కాంట్రాక్ట్ సొంతం చేసుకున్న తొలి ఇండియన్‌గా గతేడాదే రికార్డు సొంతం చేసుకుంది. ఇప్పుడు చాంపియన్‌గా నిలిచి అత్యంత అరుదైన రికార్డును తన పేరుపై రాసుకుంది. స్ట్రావెయిట్ డివిజన్‌లో రయానేపై 30-27, 27-30, 29-28 తేడాతో విజయం సాధించింది.తొలి రౌండ్‌లో దూకుడు ప్రదర్శించిన పూజ, రెండో రౌండ్‌లో కొంత వెనుకబడినప్పటికీ మూడో రౌండ్‌లో పుంజుకుని ప్రత్యర్థిని చిత్తుచేసి విజయాన్ని అందుకుంది. పూజ తన విజయాన్ని ఇండియన్ ఫైటర్లు, అభిమానులకు అంకితమిచ్చింది. ఇండియన్ ఫైటర్స్ అంటే ఓటమి చెందేవాళ్లు కాదని నిరూపించాలనుకున్నానని పూజ పేర్కొంది. ఈ విజయం తన ఒక్కరిదే కాదని, భారత అభిమానులు, ఇండియన్ ఫైటర్స్‌ది అని పూజ వివరించింది. గేమ్ అనంతరం ఆమె మాట్లాడుతూ.. చాలా గర్వంగా ఉందని చెప్పింది. గెలుస్తాననే నమ్మకంతో తాను ఇక్కడి వచ్చానని తెలిపింది. చాలా కష్టపడినందువల్లే తాను ఈ స్థాయికి చేరానని వెల్లడించింది. ప్రేక్షకులు తనకు మద్దతుగా నిలిచారని 28 ఏండ్ల పూజా పేర్కొంది. ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్‌లోని బుధానా గ్రామంలో జన్మించిన పూజా.. చైనీస్ యుద్ధ కళ అయిన వుషుతో తన పోరాట క్రీడా ప్రయాణాన్ని ప్రారంభించింది. వుషు గేమ్‌లో పూజ జాతీయ టైటిళ్లను సొంతం చేసుకుంది. ఆ తర్వాత 2012 లో సూపర్ ఫైట్ లీగ్‌తో మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్‌లో ప్రవేశించింది.




‘ఈ సీజన్ మొత్తం నా టీమ్, నేను ఎన్నో ఎత్తుపల్లాలను చవిచూశాం. అందుకని ఈ విజయం చాలా ప్రత్యేకం. ఇదే విధంగా మేము పనిచేస్తే మరిన్ని టైటిళ్లు సాధిస్తాననే నమ్మకం ఉంది’ అని మ్యాచ్ అనంతరం స్వియాటెక్ పేర్కొంది. యూఎస్ ఓపెన్ సమయంలో స్వియాటెక్ నంబర్ 1 ర్యాంక్ కోల్పోయిన విషయం తెలిసిందే.



# స్వియాటెక్ హ్యాట్రిక్

## చరిత్ర సృష్టించిన లేడీ నాదల్!

ఫ్రెంచ్ ఓపెన్ 2024 టెన్నిస్ టోర్నీలో వరల్డ్ నెంబర్ వన్, టాప్ సీడ్ ఇగా స్వియా టెక్ ఛాంపియన్‌గా నిలిచింది. ఎర్రమట్టిపై తన జోరును కొనసాగిస్తూ ఈ లేడీ నాదల్ హ్యాట్రిక్ నమోదు చేసింది. శనివారం ఏక పక్షంగా సాగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో 23 ఏళ్ల స్వియాటెక్ 6-2, 6-1 తేడాతో 12వ సీడ్ జాస్మిన్ పాలినీ (ఇటలీ)ని ఓడించింది.



గంటా ఎనిమిది నిమిషాల పాటు సాగిన ఈ తుది పోరులో స్వియా టెక్ పూర్తి ఆధిపత్యం చెలాయించింది. తొలి సెట్‌లో కాస్త తడబడి ఓ దశలో 1-2తో వెనుకంజలో నిలిచిన స్వియాటెక్.. ఆపై వరుసగా 10 గేములు గెలిచి మొదటి సెట్‌ను సొంతం చేసుకుంది. ఇక రెండో సెట్‌లో స్వియాటెక్ ధాటికి పాలినీ పూర్తిగా చేతులెత్తేసింది. ఏకంగా 5-0తో ప్రత్యర్థిని బెంబేలెత్తించిన పోలెండ్ స్టార్.. ఆ సెట్‌ను మరింత సునాయసంగా ముగించడంతోపాటు మ్యాచ్‌ను చేజిక్కించుకుంది. ఈ మ్యాచ్‌లో స్వియాటెక్, జాస్మిన్ చెరో ఏస్ కొట్టగా..తొలి గ్రాండ్‌స్లామ్ ఫైనల్ ఆడిన 28 ఏళ్ల పాలినీ రెండు డబుల్ ఫాల్ట్‌లు చేసింది.

స్వియటెక్ 18 విన్నర్లు కొడితే.. పాలినీ ఏడింటికే పరిమితమైంది. స్వియటెక్‌కు రొలాండ్ గారోస్‌లో ఇది వరుసగా 21వ విజయం. 2022, 2023,2024ల్లో వరుసగా ఫ్రెంచ్ ఓపెన్ నెగ్గిన స్వియాటెక్.. అంతకుముందు 2020లో కూడా విజేతగా నిలిచింది. దాంతో జస్టిన్ హెనిన్ (2005, 06, 07)) తర్వాత హ్యాట్రిక్ ఫ్రెంచ్ ఓపెన్ టైటిళ్లు అందుకున్న తొలి క్రీడాకారిణిగా స్వియటెక్ రికార్డు సృష్టించింది. గత ఐదేళ్లలో ఇగాకు ఇది నాలుగో ఫ్రెంచ్ ఓపెన్ విజయం. ఓవరాల్‌గా స్వియాటెక్‌కు ఇది ఐదో గ్రాండ్‌స్లామ్ టైటిల్. 2022లో ఆమె యూఎస్ ఓపెన్ గెలిచింది. ఇక, గ్రాండ్‌స్లామ్స్‌లో ఫైనల్ చేరిన ప్రతిసారీ స్వియాటెక్ విజేతగా నిలవడం విశేషం.

ఈ టోర్నీలో విజేతగా నిలిచిన స్వియాటెక్‌కు 24 లక్షల యూరోలు(రూ. 22 కోట్లు) ప్రైజ్‌మనీగా లభించింది. రన్నరప్ పాలినీకి రూ. 10.82 కోట్ల క్యాష్ రివార్డ్ అందుకుంది. నేడు జరగనున్న ఫ్రెంచ్ ఓపెన్ పురుషుల ఫైనల్లో స్పెయిన్ స్టార్ అల్కరాజ్, జర్మనీ ప్లేయర్ జ్వెరెవ్ తలపడనున్నారు. ఈ మ్యాచ్ సాయంత్ర 6 గంటల నుంచి సోనీ స్పోర్ట్స్‌లో ప్రత్యక్ష ప్రసారం కానుంది.

# హజ్ యాత్రకు... సానియా మీర్జా

## ‘జీవితకాల మజిలీకి వెళ్తున్నా.. నా తప్పులను క్షమించండి’



భారత టెన్నిస్ దిగ్గజం సానియా మిర్జా ఈ మధ్య తరచూ వార్తల్లో నిలుస్తోంది. భర్తతో విడాకుల తర్వాత జీవితాన్ని కొత్తగా చూస్తున్న ఆమె ఇన్‌స్టాగ్రామ్ వీడియోలే అందుకు సాక్ష్యం. ఒంటరితనాన్ని జయించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్న సానియా.. ప్రస్తుతం దైవ చింతన మీద దృష్టి పెట్టింది. మతపరంగా ముస్లిం అయిన సానియా త్వరలోనే పవిత్రమైన హజ్ యాత్రకు వెళ్లనుంది. జీవితకాలంలో ఒక్కసారైనా మక్కాకు వెళ్లాలనుకున్న తన కల నిజమయ్యే రోజు కోసం ఆతృతగా ఉన్నట్టు సానియా తన తాజా పోస్ట్‌లో వెల్లడించింది.

‘ప్రియమైన దోస్తులు, సన్నిహితులు.. మీ అందరికీ ఓ న్యూస్. పవిత్రమైన హజ్ యాత్ర చేసే అవకాశం నాకు లభించింది. ఈ మహత్తర యాత్ర కోసం నేను సిద్ధమవుతున్నా. నేను ఏమైనా తప్పులు చేసి ఉంటే క్షమించండి. ఈ ఆధ్యాత్మిక జర్నీ పట్ల నేను కృతజ్ఞతా భావంతో ఉన్నాను.

# పెద్దపల్లిలో 700 కోట్లతో పెట్టుబడి

- కోకా కోలా కంపెనీ కొత్త ప్లాంట్..!
- గ్రూప్ డైరెక్టర్ తో అట్లాంటాలో మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి భేటీ

**హైదరాబాద్, జూన్ 9 (జనంసాక్షి) :**
ప్రముఖ ఇంటర్నేషనల్ కూల్ డ్రింక్ కంపెనీ కోకా కోలా.. తెలంగాణలో తన సంస్థను విస్తరించనున్నట్టు సమాచారం. ఇప్పటికే తెలంగాణలో కోకా కోలా కంపెనీ ప్లాంట్ ఉండగా.. కొత్త పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైంది. విస్తరణలో భాగంగా పెద్దపల్లిలో రూ.700 కోట్ల పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించింది. అమెరికా పర్యటనలో ఉన్న మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శనివారం కోకా కోలా గ్రూప్ డైరెక్టర్ జోనథన్ రీఫ్‌తో అట్లాంటాలోని సంస్థ ప్రధాన కార్యాలయంలో సమావేశమయ్యారు. పెట్టుబడులకు అత్యంత అనుకూలంగా ఉన్న తెలంగాణలో తమ పరిశ్రమను విస్తరించాలని కంపెనీని మంత్రులు ఆహ్వానించారు. మంత్రుల ఆహ్వానానికి సానుకూలంగా స్పందించిన జోనథన్.. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. అంతేకాకుండా కంపెనీ విస్తరణలో భాగంగా పెద్దపల్లి జిల్లాలో కొత్తగా గ్రీన్ ఫీల్డ్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని కంపెనీ తెలిపిందని సమావేశం అనంతరం మంత్రి శ్రీధర్ బాబు ట్విట్టర్ వేదికగా ప్రకటించారు. పెద్దపల్లి జిల్లాలో రూ.700 కోట్ల పెట్టుబడితో కొత్త గ్రీన్‌ఫీల్డ్ ప్లాంట్‌తో తయారీ సామర్థ్యాన్ని విస్తరించనుంది. ఈ ప్లాంట్‌ని సంస్థ పూర్తి యాజమాన్యంలోని బాట్లింగ్ ఆర్మ్ అయిన హిందుస్థాన్ కోకా కోలా బెవరేజెస్ (హెచ్ సిసిబి) స్థాపించనుంది. ఇది ఇప్పటికే ప్లాంట్ ఏర్పాటు కోసం అనువైన ప్రదేశాన్ని కూడా గుర్తించినట్టు సమాచారం. పెద్దపల్లిలో ఈ కంపెనీ ప్లాంట్ ఏర్పాటు చేస్తే.. ఆ ప్రాంతంలోని యువకులకు ఉపాధి అవకాశాలు వచ్చే అవకాశం ఉందని మంత్రి శ్రీధర్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు.




# కేంద్ర ప్రభుత్వం ఆమోదిత సాఫ్ట్‌వేర్ కోర్సులకు 80% రాయితీ

## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం

కేంద్ర ప్రభుత్వ ఆమోదిత నేషనల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో మెరుగైన ఉద్యోగాలకోసం, అత్యధిక ఉద్యోగావకాశాలుగల లేటెస్ట్ కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ కోర్సుల్లో అన్‌లైన్ శిక్షణకై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్‌లైన్‌లో దరఖాస్తులు కోరబడుచున్నవి. ఇంటర్ పాస్, డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ, పాలిటెక్నిక్ డిప్లొమా అభ్యర్థులు ఈ క్రింది కోర్సుల్లో చేరేందుకు అన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ రంగంలో రాణించేందుకు ప్రతి ఒక్క విద్యార్థి నేర్చుకోవాల్సిన 50కి పైగా లేటెస్ట్ ఇంటర్నేషనల్ సాఫ్ట్వేర్ కోర్సులు: ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, మిషన్ లార్కింగ్ , బిజినెస్ అనలిటిక్స్ , దేవోప్స్ , ఫుల్ స్టాక్ డెవలప్మెంట్, పైథాన్, డేటా సైన్స్, బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హాకింగ్, ప్రాజెక్ట్ మేనేజిమెంట్, బ్లాక్ చైన్, డీప్ లెర్నింగ్, సాస్, సెలీనియం, సేల్స్ ఫోర్స్, సాఫ్ట్‌వేర్ డెవలప్మెంట్, జావా, ఒరాకిల్ లాంటి 50కి పైగా కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ సర్టిఫికేషన్ కోర్సుల్లో ఆన్‌లైన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది,కోర్సు ఫీజులో 80%రాయితీ, శిక్షణ అనంతరం పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ ఆమోదిత సర్టిఫికెట్ ప్రదానం చేయడం జరుగుతుంది. ఈ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు దేశ విదేశాలలో అధిక వేతనాలతో ఉత్తమ ఉపాధి అవకాశాలు గలవు. కేంద్ర ప్రభుత్వ ఆమోదిత నేషనల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న దేశ విదేశాలలో అత్యధిక ఉద్యోగావకాశాలుగల లేటెస్ట్ కంప్యూటర్ సాఫ్ట్వేర్ కోర్సుల్లో ఆన్‌లైన్ శిక్షణకై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు కోరబడుచున్నవి.



ఇంటర్ పాస్, డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ, పాలిటెక్నిక్ డిప్లొమా అభ్యర్థులు ఈ క్రింది కోర్సుల్లో చేరేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు.కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ రంగంలో రాణించేందుకు ప్రతి ఒక్క విద్యార్థి నేర్చుకోవాల్సిన 50 కి పైగా లేటెస్ట్ ఇంటర్నేషనల్ సాఫ్ట్‌వేర్ కోర్సులు: ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, మిషన్ లార్కింగ్ , బిజినెస్అనలిటిక్స్ , దేవోప్స్, ఫుల్ స్టాక్ డెవలప్మెంట్, పైథాన్, డేటా సైన్స్, బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హాకింగ్, ప్రాజెక్ట్ మేనేజిమెంట్, బ్లాక్ చైన్, డీప్ లెర్నింగ్, సాస్, సెలీనియం, సేల్స్ ఫోర్స్, సాఫ్ట్‌వేర్ డెవలప్మెంట్, జావా, ఒరాకిల్ లాంటి 50 కి పైగా కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ సర్టిఫికేషన్ కోర్సుల్లో ఆన్‌లైన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు వెబ్ సైట్ : www. nationalskillacademy.in ఇతర వివరాలకు సుమప్రదించాల్సిన ఫోన్ నెంబర్: 9505800050

# నార్సింగిలో వ్యాపారి కిడ్నాప్ కలకలం

- వ్యాపార లావాదేవీలతో కిడ్నాప్
- కొన్ని గంటల్లోనే కిడ్నాప్ చెర నుంచి విడిపించిన నార్సింగి పోలీసులు
- నిందితులు అరెస్ట్

**రాజేంద్రనగర్, జూన్ 9(జనం సాక్షి) :**
నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యాపారవేత కిడ్నాప్ కలకలం రేపింది. నార్సింగ్ ఏసిపి రమణ గౌడ్ తెలిపిన విరాల ప్రకారం శనివారం రాత్రి 9.20 సమయంలో నార్సింగి ఎన్సిసి అర్బన్ వద్ద జరిగిన కిడ్నాప్ గురించి విచారిస్తుండగా భాదితుడి ఫోన్ కి అతని భార్య ఎం.అరుణ ఫోన్ చెయ్యగా ఆమెకు జరిగిన విషయం తెలియజేసింది.ఆమె ద్వారా తెలిసిన విషయం గోల్డ్ ఎలక్ట్రానిక్ వ్యాపారి స్వగ్రామం నందికొట్కూరు అయి హైదర్ షా కోట్ గ్రామంలో ఎం. శేషు వర్ధన్ రెడ్డి (38) ఉంటున్నాడు. ఈయనకు కర్నూల్ కు చెందిన క్రాంతి(36) అనే వ్యక్తికి మధ్య వ్యాపార నిమిత్తం గొడవలు జరిగాయి. శనివారం రాత్రి ఏం శేషు వర్ధన్ రెడ్డి మారుతి ఎస్ క్రాస్ కారు టీఎస్ 07 హెచ్ ఏ 1221ఎ కర్నూల్ కు చెందిన ఎ. క్రాంతి ని అడ్డుకొని అతడిని కొట్టి, చంపుతామని బెదిరించి డబ్బులు ఎలాగైనా అతడి నుండి వసూలు చేయాలనే ఉద్దేశ్యంతో శేషు వర్ధన్ రెడ్డిని క్రాంతి తో కె. సందీప్ (36) లు ఇద్దరు కలిసి శేషు వర్ధన్ రెడ్డిని కిడ్నాప్ చేసి ఏపీ 39 క్యూటి9900లో తీసుకొని కిడ్నాప్ కి యత్నించారు.




ఎం. అరుణ్ భాధితుడి భార్య యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి వెంటనే వివిధ టోల్ గేట్స్ ని చుట్టూ పక్కల పోలీస్ స్టేషన్ లను అప్రమత్తం చేసి వారి సహాయంతో అట్టి నెరస్థులను అడ్డాకుల పోలీస్ స్టేషన్, మహబూబ్ నగర్ పరిధిలో అడ్డాకుల టోల్ గేట్ వద్ద పట్టుకొని భాధితుడైన శేషు వర్ధన్ రెడ్డి ని రక్షించారు.విచారణలో బాధితుడికి నిందితులకి మధ్య ఎలక్ట్రానిక్స్ గోల్డ్ వ్యాపారం యొక్క లావాదేవిలలో రూ.2.5 కోట్ల రూపాయల విషయంలో నిందితులకు డబ్బులు ఇవ్వాలని, ఇట్టి విషయంలో బాధితుడిని కిడ్నాప్ చేసి, కొట్టి, బెదిరించి డబ్బులు వసూలు చేయాలని కర్నూల్ కి ఎత్తుకెళ్లడానికి కిడ్నాప్ చేసి, పారిపోతుండగా ఇద్దర్ని పట్టుకొని కోర్టుకు హాజరు పరిచారు. ఈ సమావేశంలో నార్సింగి ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పరుగులు తీయనున్న పాలన

- పాతుకుపోయిన అధికారుల బదిలీలు
- సంక్షేమం - అభివృద్ధి జోడెడ్లుగా సాగాలని సర్కారు నిర్ణయం
- అధికారుల పనితీరుపై ప్రతి నెలా నివేదికలు, సమీక్షలు

## ముగిసిన ఎన్నికల కోడ్..



**హైదరాబాద్, జూన్ 9 (జనంసాక్షి) :**
కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెను వెంటనే ఆరుగారంటీల అమలుపై దృష్టి పెట్టింది. ప్రమాణ స్వీకారం చేసిన గంటల వ్యవధిలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని పది లక్షల రూపాయలకు పెంచుతూ అక్కడికక్కడే నిర్ణయం తీసుకున్నారు. ఆ తర్వాత 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగించుకునే వారికి జీరో బిల్లు మంజూరును అమల్లోకి తెచ్చారు. హామీ ఇవ్వక పోయినప్పటికీ డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాల బకాయిలను మంజూరు చేశారు. 30 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలు అందజేశారు. ఈ క్రమంలోనే లోక్ సభ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఒకసారి గా పాలనకు బ్రేక్ పడింది. పాలనలో కొంత స్తబ్దత ఏర్పడింది. కోడ్ ముగిసిన వెంటనే ఈ నెల 9 నుంచి పాలనను పరుగులు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రణాళికలు రూపొందించారు. వరుస సమీక్షలు, క్షేత్రస్థాయి పర్యటనలకు రంగం సిద్ధం చేశారు. ఈ నెలాఖరులోగా రాష్ట్రంలో పాతుకుపోయిన అధికారులు, ఉద్యోగుల బదిలీలు చేపట్టాలని నిర్ణయించారు. మూడేళ్లకు పైగా ఒకే చోట పాతుకుపోయిన అధికారులందరినీ కదిలించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈనెల 9న ఉపాధ్యా యుల పదోన్నతులు బదిలీలకు కార్యా చరణ ప్రారంభమైంది, ఈనెల చివరకు ఈ ప్రక్రియ ముగియనుంది. సంక్షేమం- అభివృద్ధి జోడేడ్ల తరహాలో రాష్ట్రంలో పాలన ముందుకు సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు నిర్ణయించినట్లు తెలిసింది. ప్రజాపాలన అందించ డంలో అధికారుల భాధ్యత తీవ్రంగా ఉంటుంది. అధికారుల పని తీరుపై ప్రతి నెలా నివేదికలు తెప్పించుకొని సమీక్షలు నిర్వహించా లని, అశ్రద్ధ వహించే అధికారులను పక్కకు పెట్టాలని ఓ నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది.

### మధిరలో ప్రారంభమైన డిప్యూటీ సీఎం వరుస సమీక్షలు

గత ప్రభుత్వాల మాదిరిగా మాటలకే పరిమితం కాకుండా హామీ ఇచ్చిన అన్ని అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఆదివారం మధిరలో మున్సిపల్, విద్యుత్తు, నీటిపారుదల శాఖల అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సమీక్ష సమావేశం నిర్వహించారు.

### 12 ,13న ఖమ్మంలో డిప్యూటీ సీఎం అధ్యక్షతన మంత్రుల సమీక్షలు, క్షేత్ర పర్యటనలు

నీళ్లు, నియామకాల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన గత పాలకులు ఖమ్మం జిల్లాలో ఇందిరా, రాజు సాగర్ ప్రాజెక్టు పనులను నిర్లక్ష్యం చేశారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ఒక్క అడుగు ముందుకు పడలేదు. ఈ నేపథ్యంలో ఈనెల 12న సీతారామ సాగునీటి ప్రాజెక్టు, వైరా రిజర్వాయర్‌కు సాగర్ కాల్వ అనుసంధానం, నాగార్జునసాగర్ ప్రాజెక్టు సాగునీటి సరఫరా అంశాలను సమీక్షించనున్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా వైరా రిజర్వాయర్ కు సాగునీటిని మళ్లించేందుకు డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కమల్లు ఎన్నికల కోడ్ కు ముందే 75 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పనుల పైన సమీక్ష నిర్వహించనున్నారు. ఖమ్మంలో సమీక్ష చేపట్టిన మరుసటిరోజే ఈనెల 13న సాగునీటి ప్రాజెక్టుల పనులు, వాటి ప్రగతిని తెలుసుకునేందుకు డిప్యూటీ సీఎం ఆధ్వర్యంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు సంయుక్తంగా క్షేత్ర పర్యటన చేపట్టనున్నట్టు తెలిసింది.

సీతారామ ప్రాజెక్టు పరిధిలో దుమ్ముగూడెం నుంచి జూలూరుపాడు వరకు జరుగుతున్న పనులు, ఏనుకూరు నుంచి వైరా రిజర్వాయర్ కు నాగార్జునసాగర్ ఎడమ కాలువను లింక్ చేయడం వంటి పనులను క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులతో సమీక్షించనున్నట్లు తెలిసింది. ఇదే సందర్భంలో విద్యాశాఖ పరిధిలోని మన ఊరు- మనబడి, సంక్షేమ శాఖలోని వివిధ పథకాల అమలు తీరును సైతం పరిశీలించనున్నట్టు సమాచారం.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
10 జూన్ 2024

# 14, 15వ తేదీల్లో వెడ్డింగ్ ప్లానర్ల సమ్మేళనం

- పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి



హైదరాబాద్, జూన్ 9 (జనంసాక్షి) : హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లోజాతీయ, అంతర్జాతీయ వెడ్డింగ్ ప్లానర్ల సమ్మేళనం జూన్ 14, 15వ తేదీలలో నిర్వహించనున్నట్లు పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. తెలంగాణ టూరిజం, తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ (టీసీఈఐ) ఆధ్వర్యంలో సౌత్ ఇండియన్ వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ 3వ ఎడిషన్, 3వ టీసీఈఐ ఎస్ఐడబ్ల్యూపీసీ గ్లోబల్ 2024 బియాండ్ ఇమాజినేషన్, 7వ టీసీఈఐ ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2024 వేడుకలు జరగనున్నాయి. ఈ మేరకు అమీర్‌పేటలోని గ్రీన్ ల్యాండ్స్‌లోని ది ప్లాజా, పర్యాటక్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. డెస్టినేషన్ వెడ్డింగ్‌కు తెలంగాణ కేంద్రంగా ఉందని, ఎక్కువగా హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాలకే పరిమితం అయిందని అన్నారు. దేశం నలుమూలల నుంచి ప్రజలు హైదరాబాద్‌లో తమ కుటుంబం జీవితకాల మన్ననలు పొందగలిగే వివాహ వేడుకను జరుపుకుంటున్నారని చెప్పారు. హైదరాబాద్‌కు 160 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొల్లాపూర్‌లో 150 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న కృష్ణా నది వెనుక జలాలు.. ఇరువైపులా సుందరమైన పచ్చదనం, కొండ ప్రాంతాలతో పడవలపై విజువల్ ట్రీట్ చేసే అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. తెలంగాణలో పదేళ్లుగా టూరిజం నిర్లక్ష్యానికి గురైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను గ్లోబల్ టూరిజం హబ్‌గా, వివాహాలకు అంతిమ గమ్యస్థానంగా మార్చడానికి చురుకుగా పని చేస్తున్నామన్నారు. మెడికల్ టూరిజం, ఎకో టూరిజం, ఆధ్యాత్మిక టూరిజం, మైస్ టూరిజం వంటి రంగాలకు తెలంగాణ కేంద్రంగా అపారమైన అవకాశాలను కలిగి ఉందన్నారు. ఈ దిశలో తెలంగాణ యువతకు మరిన్ని ఉపాధి మార్గాలను సృష్టించే అవకాశం ఉన్న పర్యాటక ప్రదేశాలను పీపీపీ ప్రాతిపదికన అభివృద్ధి చేసేందుకు పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా టీసీఈఐ ఆళ్ల బలరాం బాబు మాట్లాడుతూ అసంఘటిత రంగంగా భావించే ఈవెంట్స్ పరిశ్రమను సంఘటిత రంగంగా మార్చేందుకు తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ ముందంజలో ఉందన్నారు. ఈవెంట్ నిర్వాహకులను, మద్దతు ఇస్తున్న వారినీ ఒకే గొడుగు కిందకు తీసుకువస్తున్నామన్నారు. ఈ అసోసియేషన్‌లో 450 ఈవెంట్ నిర్వాహకులను కలిగి ఉన్నామన్నారు. పరిశ్రమలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించడమే కాకుండా ఈవెంట్ పరిశ్రమలో పాల్గొన్న వారందరి అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. సోమశిల బ్యాక్ వాటర్స్, అద్భుతమైన నీటి భూభాగంతో కూడిన కొండ, మెరుగైన మౌలిక సదుపాయాల గమ్యస్థానంగా ఉంటుందన్నారు. తెలంగాణలోని ఇంటీరియర్‌లు, మారుమూల ప్రాంతాల నుంచి ఈవెంట్ మేనేజ్‌మెంట్ ప్రతిభను ప్రోత్సహించడానికి, సాధికారత కల్పించడానికి, స్కాలర్‌షిప్‌ను అందిస్తున్నామన్నారు. ఎస్ఐడబ్ల్యూపీసీ ఈవెంట్ కోసం రిజిస్ట్రేషన్ రుసుం తీసుకోవడం లేదన్నారు. పంచాయితీ రాజ్‌తో జతకట్టామన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు చేరుకుంటామని తెలిపారు. ప్రత్యేక అధికారాలతో పాటు ప్రత్యేక ఆర్థిక మండలి తరహాలో నగర శివార్లలో మాకు ప్రత్యేక ఈవెంట్ జోన్ ఇవ్వాలని కోరారు. ఈవెంట్ అనుభవాన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్లడానికి, నగరానికి అంతర్జాతీయ ఈవెంట్‌లను ఆకర్షించడానికి ఇది ఈవెంట్ పరిశ్రమకు ప్రేరణనిస్తుందన్నారు. ఈ సందర్భంగా హైటెక్స్ హెడ్ టీజీ శ్రీకాంత్ మాట్లాడుతూ వివాహ పరిశ్రమ 130 బిలియన్ డాలర్లుగా అంచనా వేయబడిందని తెలిపారు. వెడ్డింగ్ డెస్టినేషన్ గమ్యస్థానంగా జైపూర్, గోవా, కేరళ ఉన్నాయన్నారు. భారతీయ వివాహ వ్యవస్థలోని వివిధ అంశాలపై జ్ఞానయుక్తమైన సెషన్లు ఉంటాయన్నారు. జాతీయ, అంతర్జాతీయ వక్తలు ఈ సమావేశానికి హాజరుకానున్నారని తెలిపారు. డెలిగేట్‌లు జ్ఞాన మార్పిడి చేసుకోవడానికి ఇదొక వేదుకున్నారు. ఈ కన్వెన్షన్ కోసం దేశ, విదేశాలలో ఉన్న ఇరవై పైగా వెడ్డింగ్ ప్లానర్‌లు, వెడ్డింగ్ డిజైనర్లు, వెడ్డింగ్ స్టైలిస్ట్‌లు, డెకరేటర్‌లు, ఈవెంట్ మేనేజర్‌లు, ఈవెంట్ ఇండస్ట్రీలోని ఇతర క్రాఫ్ట్‌లు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయన్నారు. ఈ ఈవెంట్‌కు సిడ్నీ నుంచి వెండీ ఈఎల్ ఖౌరీ సహా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన నిపుణులు హాజరవుతారన్నారు. టెడ్డీ ఇమ్మాన్యుయేల్ (ఫిలిప్పీన్స్), మైఖేల్ రూయిజ్ (ఫిలిప్పీన్స్), బ్రయాన్ టాచీ - మెన్సన్ (ఘనా) తదితరులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఇతర ప్రముఖులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం దేశ, విదేశాల నుంచి ఏడు వందల మందికి పైగా ప్రతినిధులకు స్వాగతం పలుకుతుందన్నారు. 'ఈవెంట్ బజార్'గా పిలువబడే ఎక్స్‌పోలో 60 పైగా స్టాల్స్‌తో గ్రాండ్ డిస్‌ప్లే ఉంటుందన్నారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ డైరెక్టర్ కే రమేష్ నాయుడు, హైటెక్స్ హెడ్ టీజీ శ్రీకాంత్, టీసీఈఐ అధ్యక్షుడు ఆళ్ల బలరాం బాబు, ప్రధాన కార్యదర్శి రవి బురా, కోశాధికారి ఎండీ తౌఫిక్ ఖాన్, ఎస్ఐడబ్ల్యూపీసీ గ్లోబల్ 2024 కన్వీనర్ సాయి శ్రవణ్ మాదిరాజు, టీసీఈఐ ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2024 కన్వీనర్ రామ్ కే ముప్పన, కో-కన్వీనర్లు హిరీష్ రెడ్డి, కుమార్ రాజా, సుధాకర్, యారబడి, డాక్టర్ సౌరభ్ సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల డేటా చోరీకి పాల్పడిన హ్యాకర్ అరెస్ట్

- తెలంగాణ డిజిపి రవి గుప్త



హైదరాబాద్, జూన్ 9 (జనంసాక్షి) : తెలంగాణ పోలీసు కు సంబంధించిన వెబ్సైట్ల హ్యాక్ కేసులో ఒక ముఖ్యమైన పురోగతి సాధించామని తెలంగాణ రాష్ట్ర డిజిపి శ్రీ రవి గుప్త వెల్లడించారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసు డిపార్ట్‌మెంట్ హాక్ ఐ అప్లికేషన్ డేటాను చోరీ చేసిన హ్యాకర్‌ను అరెస్టు చేసిందని రవి గుప్త ప్రకటించారు. టీఎస్‌కాప్, ఎస్ఎంఎస్ సేవలకు సంబంధించిన తదుపరి లీక్‌లతో హాక్ ఐ అప్లికేషన్‌కు సంబంధించిన డేటా చోరీను గుర్తించిన తర్వాత కేసు నమోదు చేయబడిందని డిజిపి అన్నారు. త్వరితగతిన టీజీసీఎస్‌బీ అధికారులు ఢిల్లీకి వెళ్లి, అక్కడ వారు చోరీ చేయబడ్డ డేటాను డబ్బు కోసం పబ్లిక్ ప్లాట్‌ఫారమ్‌లో పోస్ట్ చేసినట్లు పేర్కొన్న హ్యాకర్‌ను గుర్తించి అరెస్టు చేశారని తెలిపారు. సంఘటనను తెలుసుకున్న తర్వాత టీజీసీఎస్‌బీ వెంటనే కేసు నమోదు చేసిందని, అధునాతన సాధనాలను ఉపయోగించి, హ్యాకర్ గుర్తింపును విజయవంతంగా అరెస్టు చేశామని డిజిపి ప్రకటించారు. హ్యాకర్ చోరి వివరాలను **data-breachforum.st**లో పోస్ట్ చేశాడని, చోరీ చేయబడ్డ డేటాను 150 డాలర్లకు అమ్మకానికి పెట్టాడని డిజిపి తెలిపారు. ఆసక్తిగల కొనుగోలుదారులు వరుసగా హాక్ ఐ, టీఎస్‌కాప్ డేటాకు సంబంధించి తనను సంప్రదించడానికి టెలిగ్రామ్ ఐడీలు అందించాడని డిజిపి చెప్పారు. హ్యాకర్‌ను జూన్ 8, 2024న అరెస్టు చేశామని, ట్రాన్సిట్ రిమాండ్‌పై హైదరాబాద్‌కు తీసుకురానున్నట్లు డిజిపి రవి గుప్త తెలిపారు. అరెస్టయిన వ్యక్తికి సైబర్ క్రైమ్‌ల చరిత్ర ఉందని, గతంలో ఇలాంటి హ్యాకింగ్ కేసులో ప్రమేయం ఉందని, న్యూ ఢిల్లీలోని స్పెషల్ సెల్ ద్వారక పోలీస్ స్టేషన్ ద్వారా క్రైం నెం.291/2023 కింద ఇంతకముందు అరెస్టు చేశారని ఆయన అన్నారు. గత సంవత్సరం, నిందితులు ఆధార్ కార్డులకు సంబంధించిన డేటా మరియు ఇతర ఏజెన్సీలకు సంబంధించిన క్లిష్టమైన సమాచారాన్ని కూడా లీక్ చేశారని చెప్పారు. ఈ కేసులో ప్రమేయం ఉన్న అదనపు సహచరులను గుర్తించే ప్రయత్నాలతో విచారణ కొనసాగుతోందని డిజిపి రవి గుప్త తెలియజేశారు. ఏ వినియోగదారు సంబంధించిన సున్నితమైన/ఆర్థిక డేటా లీక్ కాలేదని మీడియా ద్వారా ప్రజలకు తెలియజేస్తునామన్నారు. హ్యాక్ఐ మొబైల్ అప్లికేషన్ డేటా రిపోజిటరీలో భాగంగా మొబైల్ నంబర్‌లు, చిరునామాలు, ఇమెయిల్ ఐడీల వంటి వినియోగదారు సమాచారాన్ని మాత్రమే కలిగి ఉంటుందని డిజిపి శ్రీరవి గుప్త తెలిపారు. ప్రాథమికంగా, బలహీనమైన పాస్‌వర్డ్ కారణంగా, చొరబాటుదారుడు నివేదికను రూపొందించడం ద్వారా హాక్ ఐ డేటాలోని నిర్దిష్ట విభాగాలకు యాక్సెస్‌ని పొంది ఉండవచ్చని అనుమానిస్తునామన్నారు. డేటా ఉల్లంఘన సంఘటనను పరిశోధించడంతో పాటు, మేము అన్ని పోలీసు అంతర్గత మరియు బాహ్య నెట్‌వర్క్‌లు, వెబ్ మరియు మొబైల్ అప్లికేషన్‌లు, అలాగే క్లౌడ్ మరియు ఎండ్ పాయింట్‌లలో ఏవైనా భద్రతా బలహీనతలను గుర్తించి పరిష్కరించేందుకు సమగ్ర పర్యవేక్షణ, దుర్బలత్వ అంచనాలు, చొచ్చుకుపోయే పరీక్షలను ప్రారంభించామని డిజిపి తెలిపారు. భవిష్యత్తులో ఏదైనా ఉల్లంఘన జరగకుండా నిరోధించడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. అటువంటి తప్పుడు సమాచారం ద్వారా కొనసాగుతున్న దర్యాప్తు ప్రక్రియకు ఆటంకం కలిగించే ప్రయత్నం చేయడంతో పాటు, ప్రజల్లో తప్పుడు మరియు తప్పుదారి పట్టించే సమాచారాన్ని వ్యాప్తి చేయడంలో ప్రమేయం ఉన్న ఎవరైనా వ్యక్తులపై శాఖ తగిన చట్టపరమైన చర్యలను ప్రారంభిస్తుందని డిజిపి శ్రీ రవి గుప్త తెలిపారు. శిఖా గోయెల్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్, హైదరాబాద్ పర్యవేక్షణలో రికార్డు సమయంలో ఈ కేసును గుర్తించామని ఎస్పీలు భాస్కరన్, విశ్వజిత్ కంపాటి, కెవిఎం ప్రసాద్, డి.ఎస్.పి , ఎ.సంపత్, డిఎస్‌పి, ఆశిష్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్, హెడ్ కానిస్టేబుల్ సురేష్‌లను అభినందించారు.

# ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగాలను కల్పించాలి

- 1998 డీఎస్సీ అభ్యర్థుల వినతి



హైదరాబాద్, జూన్ 9 (జనంసాక్షి) : మానవతా దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ 1998 అభ్యర్థులకు ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించాలని 98 డీఎస్సీ అభ్యర్థులు రాష్ట్ర ముఖ్యమంత్రికి విన్నవించారు. హైదరాబాద్ దోమలగూడలోని యుటీఎఫ్ కార్యాలయంలో 1998 డీఎస్సీ అభ్యర్థులు సమావేశమయ్యారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తాము విశ్వ ప్రయత్నాలు చేశామని 1998 డీఎస్సీ అభ్యర్థుల సంఘం అధ్యక్షుడు నర్సింహారెడ్డి తెలిపారు. రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రెండు పర్యాయాలు కలిసి తమ సమస్యను విన్నవించామని ఈ విషయంలో సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఆయన వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్లోని గత ప్రభుత్వము 1998 డీఎస్సీ అభ్యర్థులకు ఉద్యోగం కల్పించిందని అదేవిధంగా తెలంగాణలో కూడా తమకు ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని ఆయన విన్నవించారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన తాను డీఎస్సీ 98లో బాధితుడుగా తీవ్ర అన్యాయానికి గురైనట్లు లక్ష్మణరావు పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం వల్ల తాము తీవ్రంగా నష్టపోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.


# పారాసైక్లింగ్‌లో సత్తా చాటిన భారత్ బృందం



హైదరాబాద్, జూన్ 9 (జనంసాక్షి) : భారత్ పారాసైక్లింగ్ బృందం కజకిస్తాన్లోని అల్మాటీలో జరిగిన 12వ ఆసియా పారా సైక్లింగ్ రోడ్ ఛాంపియన్షిప్స్ 2024లో సత్తా చాటింది. సీ2 విభాగంలో మహారాష్ట్రకు చెందిన జ్యోతి గదేరియా బంగారు పతకం, పురుషుల సీ2లో విభాగంలో ఆంధ్రప్రదేశ్కు చెందిన షేక్ అర్షద్ రజత పతకం కైవశం చేసుకున్నారు. హ్యాండ్ సైక్లిస్ట్ విభాగంలో మహారాష్ట్రకు చెందిన ప్రశాంత్ అర్కల్ రజత పతకం, యోగేష్ అహిరే కాంస్య పతకం సాధించారు. అర్షద్, జ్యోతి ఇప్పటికే పారిస్లో జరుగనున్న పారాలింపిక్స్ 2024కి అర్హత సాధించారు. ఆసియా పారా సైక్లింగ్ రోడ్ ఛాంపియన్షిప్లో కజకిస్తాన్, ఉజ్బెకిస్థాన్, తజికిస్థాన్, యూఏఈ, సౌదీ అరేబియా, ఇరాన్, పాలస్తీనా, థాయిలాండ్, ఒమన్ జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఆదిత్య మెహతా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఆదిత్య మెహతా మాట్లాడుతూ పారాసైక్లింగ్లో పతకాలు సాధించిన వీరంతా మా ఫౌండేషన్లో శిక్షణ పొందిన వారేనని తెలిపారు. ఆదిత్య మెహతా ఫౌండేషన్ అందించిన శిక్షణ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అందించిన సహకారంతో ఈ అద్భుతమైన విజయం సాధ్యమైందన్నారు. ఆల్కాన్, జీఎంఎంసీవో, ఎన్ఎండీసీ, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్, యూఎస్టీ, క్వాల్కామ్, ముద్ర, నిర్మాణ్‌తో సహా మా శ్రేయోభిలాషులు, స్పాన్సర్లకు కృతజ్ఞతలు తెలిపారు. మా పారాసైక్లిస్టుల ప్రతిభను చూస్తే గర్వంగా ఉందన్నారు.

# ముగిసిన ఐఏఎఫ్ ఆర్ట్ ఫెయిన్





హైదరాబాద్, జూన్ 9 (జనంసాక్షి) : ఇండియా ఆర్ట్ ఫెస్టివల్( ఐఏఎఫ్) ప్రీమియర్ కాంటెంపరరీ ఆర్ట్ ఫెయిర్ విజయవంతంగా ముగిసింది. కింగ్స్ కోహినూర్ (క్రౌన్) కన్వెన్షన్‌లో మూడు రోజుల పాటు నిర్వహించిన ఆర్ట్ ఫెస్టివల్ హైదరాబాద్ నగరం ప్రజలను ఆకట్టుకుంది. వేలాది మంది కళాభిమానులు ఈ ప్రదర్శనను సందర్శించి తమకు నచ్చిన కళాఖండాలను కొనుగోలు చేశారు. మొదటిసారిగా హైదరాబాద్ ఎడిషన్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందని ఇండియా ఆర్ట్ ఫెస్టివల్ డైరెక్టర్ రాజేంద్ర అన్నారు. హైదరాబాద్ ఎడిషన్‌లో 30 ఆర్ట్ గ్యాలరీలు, 50 మంది మాస్టర్ ఆర్టిస్టులు, 200 మందికి పైగా మిడ్-కెరీర్, ఎమర్జింగ్ ఆర్టిస్టుల దాదాపు 3500 కళాఖండాలు కళా ప్రేమికులను ఆకట్టుకున్నాయి.

# హైదరాబాద్‌ను ఏఐ రాజధానిగా మారుస్తాం

- మంత్రి శ్రీధర్‌బాబు



అట్లాంటా, జూన్ 9 (జనంసాక్షి) : రాష్ట్రంలో ఐటీ, పరిశ్రమల అభివృద్ధి కోసం ఆవిష్కరణలను ప్రోత్సహించి, శ్రామిక శక్తి నైపుణ్యాలను పెంపొందించే విధానం ద్వారా ఉపాధి అవకాశాలను సృష్టించవచ్చని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. అమెరికాలోని అట్లాంటాలో జరిగిన ఆటా బిజినెస్ సెమినార్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. పెద్ద పరిశ్రమలకే పరిమితం కాకుండా మధ్య, చిన్న తరహా పరిశ్రమలను ఆహ్వానించటం ద్వారా వృద్ధిని సాధించవచ్చని ఆయన తెలిపారు. రాష్ట్రంలో సమ్మిళిత అభివృద్ధిని సాధించడానికి విద్య, ఆరోగ్య మౌలిక సదుపాయాలకు సంబంధించిన మెరుగైన ప్రభుత్వ విధానాలు రూపొందిస్తున్నామని వెల్లడించారు. హైదరాబాద్ను ఏఐ రాజధానిగా మార్చాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా పారిశ్రామికాభివృద్ధిని సాధించేందుకు వ్యాపార వేత్తలను ఆహ్వానిస్తున్నామన్నారు. సెప్టెంబర్ 2024లో జరిగే గ్లోబల్ ఏఐ సమ్మిట్‌కు అమెరికన్ ఇండియన్ డయాస్పోర్‌ను ఆహ్వానిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

# ఐఐటి అడ్వాన్స్‌డ్ 2024 ఫలితాల్లో 'అల్ఫోర్స్' అద్భుత విజయం




- ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో, జూన్ 09 (జనంసాక్షి) : ఆదివారం రోజు ప్రకటించబడిన ఐ.ఐ.టి అడ్వాన్స్2024 ఫలితాలలో మా అల్ఫోర్స్ విద్యార్థులు వివిద క్యాటగిరీలలో జాతీయస్థాయిలో అద్భుత ర్యాంకులు సాదించారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కళాశాల విద్యార్థులు యం. హర్షిత్ 64వ ర్యాంకు సాదించగా, జి. శ్రీహాస్ 290, బి. భరద్వాజ్ 396, ఆర్. పునీత్ మనోహర్ 477, సుబోద్ చౌదరి 545, ఎ.శివవరుణ్ 557, పి.రాహుల్ 571, దేవదత్త 751, విశాల్ రెడ్డి 838, డి. రిశ్వంత్ కుమార్ 1029, పి. మనోహర్ 1229, నిహాల్ 1379, ఆదిత్యవర్ధన్ రావు 1523, లహరి 1609, అరుణ్ కుమార్ 1658, బి. అభినవ్ సిదార్థ రెడ్డి 1851, సత్య అమూల్య 1933 ర్యాంకులు సాదించి అల్ఫోర్స్ ఖ్యాతిని మరింత పెంచారని ఈ సందర్భంగా తెలిపారు. 1,000 లోపు 9 మంది విద్యార్థులు, 2,000 లోపు 17 మంది విద్యార్థులు, 5,000 లోపు 32 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించడము విశేషం అన్నారు. పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల ఆహర్నిష కృషి ఇంతటి ఘనవిజయానికి తోడ్పడ్డాయని ప్రతి సంవత్సరం అల్ఫోర్స్ అందించిన ఐఐటి కోచింగ్ ద్వారా ప్రతిష్టాత్మక ఐఐటిలలో సీట్లు సాదించే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేయుచూ నీట్, ఎప్పట్లలో కూడా మా అల్ఫోర్స్ చిన్నారులు అద్భుతంగా రాణించారన్నారు. ఐఐటి 2024 ఫలితాలలో అద్భుత ర్యాంకులు సాధించిన అల్ఫోర్స్ అణిముత్యాలను, వారి తల్లిదండ్రులను మన:స్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఇంతటి ఘన విజయానికి తోడ్పడిన మా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# వాతావరణ మార్పులకు అనుగుణంగా రైతులను చైతన్యం చేయాలి

- అరిబండి లక్ష్మీనారాయణ స్మారకోపన్యాసంలో నార్మ్ డైరెక్టర్ సి.హెచ్. శ్రీనివాసరావు
- రాష్ట్ర వ్యవసాయ ప్రణాళికను వెంటనే ప్రకటించాలి
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్ డిమాండ్



హైదరాబాద్, జూన్ 9 (జనంసాక్షి) : వాతావరణ మార్పులకు అనుగుణంగా రైతాంగాన్ని ప్రభుత్వాలు చైతన్యం చేయాలని అరిబండి లక్ష్మీనారాయణ స్మారకోపన్యాసంలో నార్మ్ డైరెక్టర్ సి. హెచ్. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వాటర్ టెక్నాలజీ అడిటోరియంలో అరిబండి ప్రసాద్‌రావు అధ్యక్షతన జరిగిన సెమినార్‌లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వారు మాట్లాడుతూ భారత వ్యవసాయం దాదాపు 70% గ్రామీణ జనాభాకు ఆలంబనగా ఉందన్నారు. జాతీయ స్థూల ఉత్పత్తిలో ఈ రంగ భాగం 17 శాతమని, 2023-24లో జాతీయ స్థూల ఉత్పత్తిలో వ్యవసాయ రంగం నుండి దాదాపు 20%గా ఉంది. భారత వ్యవసాయం నిర్మాణ మార్పులకు లోనవుతోందన్నారు. ఈ నిర్మాణ మార్పులు వ్యవసాయ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతను తగ్గించడం వల్ల కాక భారత ఆర్థిక వ్యవస్థలో సేవ, ఉత్పత్తి రంగాలు వేగంగా విస్తరించడం వల్ల నిర్మాణపర మార్పులు వస్తున్నాయన్నారు. వాతావరణ మార్పులు తాగేనీరు నాణ్యతపై ప్రభావం కలిగి ఉన్నాయని, ఇది పోషకాల అందుబాటుపై ప్రభావం కలిగి ఉందని, ఆహార భద్రత మీద కూడా ప్రభావం కలిగి ఉందని, ఆహార ఆధారిత జబ్బుల తాకిడిపై ప్రభావం కలిగి ఉందని తెలిబీపారు.తరుచుగా దీర్ఘకాలంగా వస్తున్న వర్షాభావ పరిస్థితులు, వరదలు ఈ దుష్ప్రభావాన్ని కలుగజేస్తున్నాయని, సంయుక్తగా ఈ మార్పులు భూమిని క్షీణింపజేస్తున్నాయని తెలిపారు. ప్రకృతి వనరులైన నీరు, శక్తి(ఇంధనం), ఆహారం, జీవవైవిధ్యం - అన్నీ తగ్గిపోతున్నాయి. వివిధ భద్రతా అంశాలు, వలసలు, కొనసాగుతున్న గ్రామీణ పేదరికం ఈ మార్పులకు అనుగుణంగా ప్రజలు చేపడుతున్న మార్పులు లింగ సామాజిక వ్యత్యాసాలను పెంచుతున్నాయని, పర్యావరణం మీద, దాని జీవవైవిధ్యం మీద ఆహారం, పోషకాల కోసం ఆధారపడే వారంతా వాతావరణ మార్పుల దుష్ప్రభావాలకు గురవుతున్నాయని తెలిపారు. భారత వ్యవసాయ మంత్రిత్వ శాఖ అంచనా ప్రకారం 2050 నాటికి 377 మిలియన్ టన్నుల ఆహారం అవసరం అవుతుందని, ఇప్పుడు కొనసాగుతున్న ఆహార సవాళ్లను ఎదుర్కొనడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్లుహెచ్ఓ) "ఐక్యరాజ్యసమితి 17 సుస్థిరాభివృద్ధి లక్ష్యాల"ను 2015లో సాధించడానికి అంగీకరించాయని, దీనిలో, 2030 నాటికి ఆహార లోపాన్ని పూర్తిగా అంతం చేయడం, పోషక లోపాన్ని అధిగమించే, లక్ష్యాలున్నాయని తెలిపారు.

రాష్ట్ర వ్యవసాయ ప్రణాళికను వెంటనే విడుదల చేయాలని, వానాకాలం సాగు సెమినార్‌లో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్ డిమాండ్ చేశారు. పి. జంగారెడ్డి అధ్యక్షతన జరిగిన సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోకి రుతు పవనాలు ప్రవేశించాయని, వ్యవసాయ పనులు ముమ్మరంగా ప్రారంభమయ్యాయని, విత్తనాల కోసం రైతులు అనేక జిల్లాల్లో ఆందోళనలు నిర్వహిస్తున్నారని, నకిలీ విత్తనాలు పట్టుబడుతున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, రుణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఏడు పంటలకు బోనస్ ఇవ్వాలని, రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి రూ.7,500లు రైతు భరోసా ఇవ్వాలని, పంటల బీమా పథకాన్ని రైతాంగానికి ఉపయోగపడే విధంగా మార్చాలని కోరారు. రాష్ట్రానికి అవసరమైన పంటలకు నిర్దిష్ట ప్రణాళిక రూపొందించి కేరళ తరహాలో పండ్లు, కూరగాయలకు మద్దతు ధరలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ డి. రాజిరెడ్డి మాట్లాడుతూ... వాతావరణంలో వస్తున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని పంటల విధానంలో మార్పులు చేయాలని కోరారు. భూముల సారాన్ని బట్టి పంటల విధానాన్ని రూపొందించాలని కోరారు. మాజీ శాసన సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ... అరిబండి లక్ష్మీనారాయణ స్ఫూర్తితో రైతాంగ సమస్యలపై పోరాటాలకు సన్నద్ధమౌతామని, ప్రభుత్వాలు రైతుల అనుకూల విధానాలను అనుసరించకపోతే తగిన మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తుందని అన్నారు. రైతు సంఘం సీనియర్ నాయకులు సారంపల్లి మాల్లారెడ్డి మాట్లాడుతూ... రైతు సంఘం కార్యకర్తలు గ్రామాలలో రైతులను చైతన్యవంతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. డాక్టర్ కిరణ్‌బాబు అధునిక టెక్నాలజీని రైతులు ఏ విధంగా ఉపయోగించుకోవాలో వివరించారు. ప్రొఫెసర్ ఉమాదేవి రైతులు ఖర్చులను ఏ విధంగా తగ్గించుకోవచ్చో వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత కార్యదర్శి బి.వెంకట్, పట్నం రాష్ట్ర కార్యదర్శి డి.జి. నర్సింహ్మారావు, అరిబండి ఫౌండేషన్ కార్యదర్శి డాక్టర్ మనోహర్, కోశాధికారి డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ లావణ్య, ఐఏఎస్ అధికారి ఎ. వేణుప్రసాద్, పి.వి. అమరనాథ్ ప్రసాద్, డాక్టర్ ఎ. రమేష్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్. వెంకట్రాములు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి, మాదినేని రమేష్, మాటూరి బాల్‌రాజ్‌గౌడ్, బి. మధుసుదన్‌రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శులు మూడ్ శోభన్, బొంతు రాంబాబు, బుర్రి శ్రీరాములు, సత్యనారాయణ, నున్న నాగేశ్వర్‌రావు, బాల్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు సారంపల్లి భాగ్యలక్ష్మి, తిరుపతిరెడ్డి, అశోక్, రాంచందర్, పుల్లయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370